## విషయ సూచిక

సంపాదకీయం 1
పవిత్ర ఖుర్‌ఆన్ 3
హదీస్ 4
ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 5
ప్రవచనములు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్
అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 6
అహ్మదీయ జమాఅత్ మానవ సేవా కార్యక్రమాలు,
ఇతరుల అభిప్రాయాలు. 7
(ఉపన్యాసము: హె.చ్ శంషోద్దీన్, ఖాదియాన్)
మానవ సేవా మరియు మానవ జాతిని గూర్చి హజ్రత్ మసీహ్
మౌవూద్ అలైహిస్సలాం గారి అమూల్యమైన ఉపదేశములు. 12
(ఉపన్యాసము : నసీర్ అహ్మద్ ఆరిఫ్, ఖాదియాన్.)
హోమియోపతి ద్వారా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌ర్రాబి (ర)
గారి గొప్ప సేవలు. 18
(ఉపన్యాసం: ఫలహ్ అహ్మద్ ఖమర్, మురబ్బి సిల్‌సిలా.)
మూడవ ప్రపంచ యుద్ధం నుండి మానవాళిని రక్షించుటకు
అహ్మదీయ జమాఅత్ ప్రయత్నాలు. 25
(ఉపన్యాసం : హిదాయతుల్లాహ్ మండాషి, ఖాదియాన్.)
ప్రపంచ శాంతి కోసం హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి
అంతర్జాతీయ స్థాయి కృషి. 35

*సంపాదకీయం:*

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం
## "మానవ జాతి సేవకుడిగా"

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమకు తాముగా " మానవ జాతి సేవకుడిగా" ప్రకటించుకొనెను. కాని ఇక్కడ తెలుసుకోవలసిన విషయమేమనగా, వారు ఆధ్యాత్మిక పరమైన మానవ జాతి సేవకులు మాత్రమే. అయినా కూడ మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను బాహ్యముగా కూడ మానవ జాతికి సేవ జేయడంను చూసాము. అంతేగాకా వారు (అ) ఏర్పాటు చేసిన సమాజం గత 125 సంవత్సాలుగా మానవ జాతికి ఆధ్యాత్మికము గానే కాకుండా బాహ్య సేవలో నిమగ్నమవడంను కూడ మనము చూస్తున్నాము. కాని వాస్తవానికి వారి స్థాయి, గౌరవం ప్రకారం వారి(అ)ని ఆధ్యాత్మిక సేవకులనే చెప్పుకోవచ్చును. హదీస్‌లలో కూడ ఈ విషయమును గూర్చి తెల్పుచూ ఇలా గలదు. **యుఫిజుల్ మాల హత్తా లా యఖ్బలుహు అహదున్** ( బుఖారి, కితాబుల్ అన్బియా, బాబ్ నుజూలె ఈసా ఇబ్నే మరియం) అనగా రావలసిన మసీహ్ సంపదను పంచిపెట్టును, కాని దానిని స్వీకరించు వారెవ్వరు ఉండరు. ఒకవేళ ఆధ్యాత్మిక సంపదను ఇక్కడ భావించుకున్నప్పుడే ఈ భవిష్యవాణి ఎంతో వైభవముగా పూర్తి అవుతుంది. ఎందుకనగా సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనంత ఆధ్యాత్మిక సంపదను పంచిపెట్టెను, కాని ప్రాపంచీకులు ఆ సంపదను స్వీకరించుటకు తిరస్కరించిరి. ఒకవేళ ప్రాపంచిక సంపదను భావించుకున్నచో ఈ భవిష్యవాణి సంపూర్ణముగా పూర్తిగాదని తెలుస్తుంది. ఎందుకనగా మౌల్వీలు సంపదను పొందుటకు ఆకాశ మార్గాల కోసం ఎదురు చూస్తున్నారు. పైగా మసీహ్ ఎప్పుడు ఆకాశం నుండి వచ్చును, ఎప్పుడు సంపదను పంచిపెట్టును అని వేచి ఉన్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపిరి:

"మన మౌల్వీలలో అధికులకు తీరని ద్రోహం చేకూరింది. మహ్దీ చేయు యుద్ధాల వలన లభించే సంపద నుండి తాము నిల్వ చేయ లేనంతగా చాలా ధనము వారి చే జిక్కుననే ఆలోచనలలో ఉండిరి. వాస్తవానికి ఈ దేశ మౌల్వీల ఆర్థిక పరిస్థితులను చూసినచో వారు క్షీణ దశలో ఉన్నారు. ఈ కారణం చేతనే మౌల్వీలు కూడ తమ కోరికలనును నెరవేర్చు వారికి భోగభాగ్యాలను కల్పించు నటువంటి మహ్దీ కోసం పడిగాపులు కాస్తున్నారు. కావున అలాంటి మహ్దీని ఎవ్వరు వ్యతిరేకించిన ఈ మౌల్వీలు వారికి శత్రువులవు తున్నారు. వెంటనే అట్టి వారిని కాఫిర్లు (వ్యతిరేకులు) అని నిర్ధారిస్తున్నారు. వారిని ఇస్లాం నుండి బహిష్కరిస్తున్నారు. ఈ కారణం చేతనే వారి దృష్టిలో నేను కాఫిర్ గా నిలిచాను. ఎందుకనగా ఇలాంటి రక్తపు మహ్దీ మరియు రక్తపు మసీహ్ అవతరించుననే అభిమతాన్ని నేను తిరస్కరిస్తున్నాను. పైగా ఇలాంటి నిరాధార మైనటు వంటి అభిమతాలను ద్వేషిస్తాను, వ్యతిరేకిస్తాను. "

**(మసీహ్ హిందుస్తాన్ మే, రూహాని ఖజాయిన్, సంపుటి 15, పుట 12)**

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా తెల్పిరి:

" మీ అభిమతం ప్రకారం, మీ కల్పిత మసీహ్ మౌవూద్ బహిర్గతమై వ్యతిరేకులందరిని హత మార్చును, వారి సంపదను మీలో పంచిపెట్టును. మీ కోరికలన్నింటిని నెరవేర్చును. కాని నేను మాత్రం ఈ ప్రాపంచిక దుష్ట ధనములో మిమ్ములను తూల లాడించుటకు, మరియు మీ కోరికలన్నింటిని తీర్చుటకు మార్గాలను తెరచుటకు రాలేదు. నేటి ప్రాపంచిక జీవితం నుండి కూడ కొంత వరకు మిమ్ములను దూరంగా ఉంచుతూ దైవం వైపు మీ ఆసక్తిని పెంచుటకు మాత్రమే నేను వచ్చాను. వాస్తవానికి నేను రావడం వలన మీకు చాలా పెద్ద నష్టం జరిగింది. ఒక రకముగా చెప్పదలచినచో 1300ల సంవత్సరాల నుండి ఎదురు చూసిన ధన సంపద, కోరికలు అన్ని నెలమట్ట మయెను. లేదా కోట్లాది రూపాయల నష్టము వాటిల్లిందని సూటిగా చెప్పుకోవచ్చును. "

(తర్యాఖుల్ ఖులూబ్, రూహాని ఖజాయిన్, సంపుటి 15, పుట 159).

ఇస్లాం ఆధ్యాత్మిక జీవన ప్రగతి కొరకు ధన, మాన, ప్రాణ త్యాగాన్ని కూడ కోరుకుంటుంది. ఈ విషయమును అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. **ఇన్నల్లాహ అష్‌తర మినల్ మోమినీన అన్ఫుసహుం వ అమ్ వాలుహుం బి అన్నలహుముల్ జన్నతి.** (తోబా:112).

అల్లాహ్ తాలా విశ్వాసుల నుండి వారి ధనమును, వారి ప్రాణాలను స్వర్గంనకు బదులుగా కొనుగోలు చేసినాడు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఇస్లాం కోసం, లేదా ఆధ్యాత్మిక జీవన ప్రగతికోసం లెక్క లేనన్ని ప్రాణాలను, లెక్క లేనంత సంపదను త్యాగం చేసిరి. వాస్తవానికి నిజమైన, శాశ్వతమైన జీవితము కేవలం పరలోక జీవితమే. ఆ జీవితం ముందు ఈ ప్రాపంచిక ధనము, సంపద నిరార్ధకమే అవుతుంది. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలిపెను. **వ ఇన్న ద్దారల్ ఆఖిరత లహియల్ హయవను లౌ కాను యఅలమూన్** అనగా పరలోక జీవితమే నిజమైన జీవితము. ఈ సత్యాన్ని వారు గ్రహించినచో ఎంత బాగుండును. మరల ఇట్లు తెలిపెను. **బల్ తుఅసిరూనల్ హయాత ద్దునియా వల్ ఆఖిరతు ఖైరుల్ వ అబ్‌ఖా.** మీరు ప్రాపంచిక జీవితమునకు ప్రాముఖ్యతను ఇచ్చెదరు, వాస్తవానికి

పరలోక జీవితమే ఉత్తమమైనది, శాశ్వతమైనది. దేవుని సందేశహరులు, అవతారులు అన్యారాధనను, అవిశ్వాసపు ఆలోచనలను, తప్పుడు సిద్ధాంతాలను, దుష్ట ఆలోచనలను అంత మొందించి, మానవ జాతి అనుబంధాన్ని అల్లాహ్ తాలాతో జోడించి, పరలోక ప్రయాణమును సులభముగా, సౌకర్యవంతముగా చేయుట కొరకే వస్తుంటారు. ఈ కారణం చేతనే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తమకు తాము మానవ జాతి సేవకునిగా ప్రకటించుకొనిరి.

వారు (అ) ఆధ్యాత్మిక పరంగా మానవ జాతికి ఎలాంటి సేవ చేశారు అనే అంశం ముగిసిపోలేనిది. ఈ క్రింద నేను వారి (అ) సేవలలోని ముఖ్యమైన కొన్ని అంశంలను గూర్చి వివరించెదను. వారు (అ) తమ ప్రియతమ నాయకుడు సయ్యద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ ప్రతి రూపములో ప్రపంచమంతటికి మరియు మానవ జాతి అంతటికి అవతరించారు. వారు (అ) ఇస్లాం ధర్మములో చోటు చేసుకున్నటు వంటి తప్పుడు సిద్ధాంతాలు, తప్పుడు ఆచారములు, అలవాట్లు, పద్ధతులను సంస్కరించుటకు వచ్చినట్లే ఇతర ధర్మాల యొక్క తప్పుడు సిద్ధాంతాలను వారిపై బహిర్గతము చేసెను. ఆపై ఎంతో ప్రేమగా, స్వచ్ఛమైన సానుభూతితో వారిని సన్మార్గము వైపు ఆహ్వానించిరి.

+ మసీహ్ సజీవముగా ఉన్నాడనే అభిప్రాయాన్ని కల్గి ఉన్న ముసల్మానుల ఆలోచనలను సంస్కరించెను. ఖచ్చితమైన ఆధారాలతో వారు మరణించినారని నిరూపించారు. ఈ సిద్ధాంతము వలన అన్ని చోట్ల ముసల్మానులకు అపజయాలు ఎదురవ్వు చుండెను. ఫలితముగా అనేక మంది ముసల్మానులు క్రైస్తవులుగా మారిపోయారు. ఎందుకనగా ఈ సిద్ధాంతము వలన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై మసీహ్ అలైహిస్సలాం కు అధిక ప్రాధాన్యత ఏర్పడుచున్నది. కావున ఈ భయంకర సిద్ధాంతమును వారు (అ) సరిదిద్దిరి. + యుద్ధ మహ్దీ ఆలోచనలను రూపుమాపిరి. అంతేగాకా ఇస్లాం ఖడ్గపు బలం వలన వ్యాపించింది అనే ఆరోపణలను కూడ వారు ఖండించారు. ఇస్లాం పై క్రైస్తవులు చేయుచున్న అతి పెద్ద ఆరోపణ ఇది, నేటికి కూడ ఈ విధమైన ఆరోపణలే చేయుచున్నారు. కాని దురదృష్టవశాత్తు ముసల్మానులలో కూడ ఈ అభిమతమే నాటుకుపోయినది. + ప్రవక్తలు దైవ రూపమును ప్రజలకు చూపుటకు అవతరిస్తారు. “ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించిన సమయంలో దేవుడు ప్రపంచీకుల దృష్టి నుండి కనుమరుగు అయ్యెను. ప్రజలకు దేవునితో స్వచ్ఛమైన అనుబంధము ఏమి లేనట్లుగా కను మరుగయ్యెను. హజ్రత్ మిర్జా గారు సంకేతాలు చూపిస్తూ దేవుని సంపూర్ణ లక్షణాలను ప్రపంచముపై ప్రదర్శింప జేసెను. ”

**(ఉపన్యాసం: హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) , డిసెంబర్ 28, 1927 జల్సా సాలాన ఖాదియాన్)**

+ప్రవక్తల విషయంలో కేవలం దైవజనులు, సూఫీలు వారి అనుయాయులు కాకుండా మిగితా ముస్లిం వర్గీయులందరు ప్రవక్తలు పావనులు అనే విషయాన్ని వ్యతిరేకించేవారు. కొందరు కేవలం అనుమానించేవారు, కాని కొందరు మాత్రం ప్రవక్తలు కూడ పాపములు చేయుదురని నమ్మేవారు. ఇలా నమ్మడంలో ఎలాంటి తప్పిదం లేదని భావించేవారు. ఈ క్రమంలో వారు హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం మూడు అబద్దాలు ఆడారని గౌర్వముగా చెప్పుకునే వారు, హజ్రత్ ఇల్యాస్ అలైహిస్సలాం దేవుని పట్ల కోపముగా ఉండేవారని విశ్వసించేవారు. హజ్రత్ యూసుఫ్ అలైహిస్సలాం దొంగతనం చేశాడని చెప్పుకునేవారు. హజ్రత్ దావూద్ అలైహిస్సలాం పరుల భార్యను మోహించెనని నమ్మేవారు. పైగా ఆమెను పొందుటకు ఆమె భర్తను యుద్ధనకు పంపి అతనిని హతమార్చింప జేసెనని కూడ చెప్పుకునే వారు. ఈ జబ్బు వారిలో ఎంతగా పెరిగినదనగా చివరికి వారు హజ్రత్ సయ్యద్ వలిదే ఆదామ్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్రతపై కూడ దాడి చేయు స్థాయి వరకు చేరుకుంది. ఈ ఆలోచనలన్నియు అర్థ రహితమైనవని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం త్రోసిపుచ్చిరి. ప్రచారంలో ఉన్న సంభాషణలన్నియు అసత్యమని, కల్పితాలని నిరూపించిరి. ప్రవక్తలు పాపము చేయడం అసాధ్యమని వారు చెప్పిరి.

**(ఉపన్యాసం: హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) , డిసెంబర్ 28, 1927 జల్సా సాలాన ఖాదియాన్)**

పవిత్ర ఖుర్ఆన్ విషయంలో కూడ ముసల్మానులు ఎన్నో తప్పుడు భావాలను కల్గి ఉండిరి. వారిలో రద్దు చేయబడిన సూక్తులు, సరిదిద్ద బడిన సూక్తులు అనే ఒక భయంకరమైన అభిమతం ఉండేది. దాని ఫలితముగా పూర్తి ఖుర్ఆన్‌పైనే ప్రజల విశ్వాసం కనుమరుగు అవుతున్నటు వంటి పరిస్థితి ఏర్పడింది. అంతేగాకా ఖుర్ఆన్ మజీద్ హదీస్‌లకు లోబడి ఉండును అనే మరోక దురాలోచన ఉండేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలాంటి అనేక చెడు అభిప్రాయాలను నివృత్తి చేసిరి. + దేవ దూతల పట్ల గల చెడు అభిప్రాయాలను కూడ దూరం చేసిరి. మరియు వాటి వాస్తవికతను గూర్చి విడమర్చి తెల్పిరి. + దుఆల వాస్తవికతను గూర్చి విపులీకరించి వ్రాసిరి. అంతేగాకా వారు దుఆలు ఆమోదించబడుతాయనే విషయానికి కూడ అనేక నిదర్శనములను చూపిరి. కాని ముసల్మానులు మాత్రం దుఆల అద్భుతాలను గూర్చి అవివేకమును ప్రదర్శించ సాగిరి. ఆ కాలంలో సయ్యద్ అనబడే విద్యావంతులు కూడ దుఆలను ప్రక్రియను తిరస్కరించేవారు. + ఇవియే గాకా దైవ వాణులు, సువార్త వాణులు మొ॥నవి పూర్తిగా మూసివేయ బడినవనే నమ్మకాన్ని కల్గి ఉండిరి. వారు (అ) ఈ ఇస్లామేతర అభిప్రాయాలను అన్నింటిని సంస్కరించి ఇస్లాం ఔనత్యమును చాటి చెప్పిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ కలియుగ సంస్కర్తగా అవతరించినందున ఇతర ధర్మాలలో గల పొరపాట్లను వారికి చూపుతు ఎంతో ప్రేమతో, అభిమానంతో, సానుభూతితో వారి అభిప్రాయాలను సంస్కరించి వాటి వాస్తవికతను వారికి తెలియజేసిరి. అంతేగాకా ఇస్లాం ధర్మమే నిజమైన మోక్షానికి దారి చూపుతుందని, ఆనందమయమైన జీవితంను ప్రసాదిస్తుందని తెల్చి చెప్పిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

అల్లాహ్‌తాలా వ్యతిరేకులందరిని నేరస్థులుగా, సమాధానం లేని వారిగా చేయుటకే నన్ను అవతరింప జేసెను. క్రైస్తవులలో, హైందవులలో, సిక్కులలో ఏ ఒక్కరు కూడ ఆకాశ సంకేతములలో మరియు స్వీకరించబడుటలో, అతని శుభములు పొందుటలో నాతో పోటిగా నిలువలేరని నేను నిశ్చయముగా తెల్పుచున్నాను. ఆకాశ నిదర్శనమును కల్గి ఉన్నటువంటి ధర్మమే సత్యమైన ధర్మము అనే విషయం తెలిసిపోయింది. ప్రత్యేకమైన తేజస్సు ఆ ధర్మము ను అనుసరించువారిలో కలుగవలెను. కావున ఆ ధర్మము కేవలం ఇస్లాం యే. క్రైస్తవులలో, హైందవులలో, సిక్కులలో ఈ విషయంలో నాతో పోటి పడుటకు ఎవరైన ఉన్నారా?. నాతో పోటిపడుటకు ఎవ్వరు లేరనే ఒక్క విషయమే నా సత్యత్యకు ఒక ఖచ్చితమైన సాక్ష్యం. ఇప్పుడు మీకు నచ్చినట్లుగా ఊహించుకొనుము. కాని నా అవతరణ వలన బరాహీనే అహ్మదియ్యాలో నేను పవిత్ర ఖుర్ఆన్ ఆధారముగా పేర్కొన్న భవిష్యవాణి పూర్తి అయినది. ఆ భవిష్యవాణి ఇలా గలదు. **హువల్లజి అర్సల రసూలహు బిల్ హుదా వ దీనిల్ హఖ్ఖి లి యుజ్‌హిరహు అల ద్దీని కుల్లిహి.**

(తర్యాకుల్ ఖులూబ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 249).

అల్లాహ్ తాలాతో చేయు దుఆ ఏమనగా, ప్రపంచములో ఏకేశ్వర ఆరాధనను స్థాపించుగాకా! ప్రజల హృదయాలలో ఆరాధనల అభిమానంను కల్పించుగాకా! మానవ జాతిని ఇస్లాం వైపు తీసుకవచ్చి వారికి మోక్షమును, నిజమైన సంతోషమును కల్గించు గాకా! (ఆమీన్).

**(మన్సూర్ అహ్మద్ మస్రూర్, సంపాదకీయులు, బదర్ వార పత్రిక ఉర్దూ, ఖాదియాన్)**

# మానవ జాతి సేవను గూర్చిన పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

## మానవజాతి హితము కొరకు ఉద్ధరింపబడిన ఉత్తమ వర్గము మీరు. మీరు ఉత్తమత్వమును బోధింతురు, దౌష్టమును ఆపుదురు. అల్లాహ్‌ను విశ్వసింతురు.

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ

ఆ సకల లోకాల సంరక్షకుడు అల్లాహ్‌కే సకల సంకీర్తనములు. (అల్ ఫాతిహ్ :2)

كُنْتُمْ خَيْرَ اُمَّةٍ اُخْرِجَتْ لِلنَّاسِ تَاْمُرُوْنَ بِالْمَعْرُوْفِ وَتَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ وَتُؤْمِنُوْنَ بِاللّٰهِ

మానవజాతి హితము కొరకు ఉద్ధరింపబడిన ఉత్తమ వర్గము మీరు. మీరు ఉత్తమత్వమును బోధింతురు, దౌష్టమును ఆపుదురు. అల్లాహ్‌ను విశ్వసింతురు. (ఆలే ఇమ్రాన్ :111)

وَاعْبُدُوا اللّٰهَ وَلَا تُشْرِكُوْا بِهٖ شَيْـًٔا وَّبِالْوَالِدَيْنِ اِحْسَانًا وَّبِذِى الْقُرْبٰى وَالْيَتٰمٰى وَالْمَسٰكِيْنِ وَالْجَارِ ذِى الْقُرْبٰى وَالْجَارِ الْجُنُبِ وَالصَّاحِبِ بِالْجَنْۢبِ وَابْنِ السَّبِيْلِ ۙ وَمَا مَلَكَتْ اَيْمَانُكُمْ ؕ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ مَنْ كَانَ مُخْتَالًا فَخُوْرَا

అల్లాహ్‌ను ఆరాధింపుడు. అతనితో ఏ దానిని చేర్చకుడు. తల్లిదండ్రుల పట్లను, బంధు మిత్రుల పట్లను, అనాధల పట్లను, పేదల పట్లను, బంధువులైన పొరుగు వారి పట్లను, బంధువులు కాని పొరుగు వారి పట్లను, మీ సహవాసము నందున్న వారి పట్లను, బాటసారుల పట్లను, మీ ఆధీనమున ఉన్న వారి పట్లను మిక్కిలి దయతో ప్రవర్తింపుడు. నిశ్చయముగా అల్లాహ్ గర్వితునిని, దాంభికునిని ప్రేమించడు. (అన్నిసా : 37)

**తమ ద్రవ్యమును, బంధువులకు, అనాథలకు. నిరుపేదల కొరకు, బాట సారులకు, భిక్షకుల కొరకు, మెడలను (బానిసలను) విడిపించుటకు వినియోగించుట సత్కార్యము.**

لَيْسَ الْبِرَّ اَنْ تُوَلُّوْا وُجُوْهَكُمْ قِبَلَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ وَلٰكِنَّ الْبِرَّ مَنْ اٰمَنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ وَالْمَلٰٓئِكَةِ وَالْكِتٰبِ وَالنَّبِيّٖنَ ۚ وَاٰتَى الْمَالَ عَلٰى حُبِّهٖ ذَوِى الْقُرْبٰى وَالْيَتٰمٰى وَالْمَسٰكِيْنَ وَابْنَ السَّبِيْلِ ۙ وَالسَّآئِلِيْنَ وَفِى الرِّقَابِ ۚ وَاَقَامَ الصَّلٰوةَ وَاٰتَى الزَّكٰوةَ ۚ وَالْمُوْفُوْنَ بِعَهْدِهِمْ اِذَا عٰهَدُوْا ۚ وَالصّٰبِرِيْنَ فِى الْبَاْسَآءِ وَالضَّرَّآءِ وَحِيْنَ الْبَاْسِ ؕ اُولٰٓئِكَ الَّذِيْنَ صَدَقُوْا ؕ وَاُولٰٓئِكَ هُمُ الْمُتَّقُوْنَ

మీరు మీ ముఖములను తూర్పునకో, పడమటికో త్రిప్పుకొనుట సత్కార్యము కాదు. నిజమునకు అల్లాహ్ పట్లను, దేవ దూతల పట్లను, పవిత్ర గ్రంథముల పట్లను, ప్రవక్తల పట్లను, పరలోకము పట్ల విశ్వాసమునుంచి, అతని (అల్లాహ్) పట్ల ప్రేమతో తమ ద్రవ్యమును, బంధువుల కొరకు, అనాథల కొరకు. నిరుపేదల కొరకు, బాట సారుల కొరకు, భిక్షకుల కొరకు, మెడలను (బానిసలను) విడిపించుట కొరకు వినియోగించుట సత్కార్యము. ప్రార్థన (నమాజ్) చేయువారు, దానములు (జకాత్) చేయువారు, తమ వాగ్దానములను నిర్వర్తించు వారు, అనారోగ్యము నందును, యుద్ధ కాలము నందు ధైర్య స్థైర్యములతో ప్రవర్తించు వారే సంపూర్ణ విశ్వాసులు, దైవభీతి గల వారు, తాము జేసిన ప్రతిజ్ఞలను నిలుపుకొనువారు. (అల్ బఖర: 178)

وَاِنْ طَآئِفَتٰنِ مِنَ الْمُؤْمِنِيْنَ اقْتَتَلُوْا فَاَصْلِحُوْا بَيْنَهُمَا ۚ فَاِنْۢ بَغَتْ اِحْدٰىهُمَا عَلَى الْاُخْرٰى فَقَاتِلُوا الَّتِىْ تَبْغِىْ حَتّٰى تَفِىْٓءَ اِلٰٓى اَمْرِ اللّٰهِ ۚ فَاِنْ فَآءَتْ فَاَصْلِحُوْا بَيْنَهُمَا بِالْعَدْلِ وَاَقْسِطُوْا ؕ اِنَّ اللّٰهَ يُحِبُّ الْمُقْسِطِيْنَ ○ اِنَّمَا الْمُؤْمِنُوْنَ اِخْوَةٌ فَاَصْلِحُوْا بَيْنَ اَخَوَيْكُمْ وَاتَّقُوا اللّٰهَ لَعَلَّكُمْ تُرْحَمُوْنَ

విశ్వాసులలో రెండు వర్గములు పోట్లాడినచో వారి మధ్య సంధి కుదుర్చుడు,వాటిలోని ఒకటి రెండవ దానికి విరుద్ధముగా ఎదురు తిరిగినచో అన్యాయము చేయుచున్న దానితో అది అల్లాహ్ తీర్పు వైపు తిరిగి వచ్చు వరకు కొట్లాడుము. కనుక అది తిరిగి వచ్చినచో ఈ రెండింటి మధ్య న్యాయముతో సంధి కుదుర్చుడు, న్యాయము చేయుడు. నిశ్చయముగా అల్లాహ్ న్యాయము చేయు వారిని ప్రేమించును. విశ్వాసులు సోదరులే, కనుక తమ ఇద్దరు సోదరుల మధ్య సంధి కుదుర్చు చుండుడు. మీరు అనుగ్రహింప బడుటకు అల్లాహ్‌కు బయపడుడు. (అల్ హుజ్‌రాత్: 10-11)

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا يَسْخَرْ قَوْمٌ مِّنْ قَوْمٍ عَسٰٓى اَنْ يَّكُوْنُوْا خَيْرًا مِّنْهُمْ وَلَا نِسَآءٌ مِّنْ نِّسَآءٍ عَسٰٓى اَنْ يَّكُنَّ خَيْرًا مِّنْهُنَّ ۚ وَلَا تَلْمِزُوْٓا اَنْفُسَكُمْ وَلَا تَنَابَزُوْا بِالْاَلْقَابِ ؕ بِئْسَ الِاسْمُ الْفُسُوْقُ بَعْدَ الْاِيْمَانِ ۚ وَمَنْ لَّمْ يَتُبْ فَاُولٰٓئِكَ هُمُ الظّٰلِمُوْنَ ○ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اجْتَنِبُوْا كَثِيْرًا مِّنَ الظَّنِّ ؗ اِنَّ بَعْضَ الظَّنِّ اِثْمٌ وَّلَا تَجَسَّسُوْا وَلَا يَغْتَبْ بَّعْضُكُمْ بَعْضًا ؕ اَيُحِبُّ اَحَدُكُمْ اَنْ يَّاْكُلَ لَحْمَ اَخِيْهِ مَيْتًا فَكَرِهْتُمُوْهُ ؕ وَاتَّقُوا اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ تَوَّابٌ رَّحِيْمٌ

**ఓ విశ్వాసులారా! అపోహము నుండి తరచుగా దూరముండుడు. నిశ్చయముగా కొన్ని అపోహలు పాపములు. (ఇతరుల లోపాలను) అన్వేషించకుడు. మీలో ఎవడూ మరొకనిపై పరోక్షముగా నిందించరాదు.**

ఓ విశ్వాసులారా! (మీలో ) ఒక జాతి మరోక జాతిని పరిహసించ రాదు, వారు వీరి కంటే ఉత్తములగుట సాధ్యము. స్త్రీలు, స్త్రీలను (పరిహసించరాదు). వారు వీరి కంటే ఉత్తము లగుదురేమో! తమ వారిపై దోషములు అంటగట్టకుడు. ఒకరు మరొకరి నామమును చెరచుచు పిలువరాదు. విశ్వాసము తరువాత అవిధేయత కళంకము తగలుట దుష్టత్వము. పశ్చత్తప్తులు కాని వారే అన్యాయులు. ఓ విశ్వాసులారా! అపోహము నుండి తరచుగా దూరముండుడు. నిశ్చయముగా కొన్ని అపోహలు పాపములు. (ఇతరుల లోపాలను) అన్వేషించకుడు. మీలో ఎవడూ మరొకనిపై పరోక్షముగా నిందించరాదు. మీలో ఎవడేని తమమరణించిన సోదరుని మాంసము తినుటకు ఇష్టపడునా? కనుక మీరు దీనిని కఠినముగా అసహ్యపడుదురు. అల్లాహ్‌కు భయపడుడు. నిశ్చయముగా అల్లాహ్ పశ్చత్తాపమును స్వీకరించు వాడు. పరమ కారుణ్య మూర్తి. (అల్ హుజ్‌రాత్ : 12-13)

وَلَا يَجْرِمَنَّكُمْ شَنَاٰنُ قَوْمٍ اَنْ صَدُّوْكُمْ عَنِ الْمَسْجِدِ الْحَرَامِ اَنْ تَعْتَدُوْا ۘ وَتَعَاوَنُوْا عَلَى الْبِرِّ وَالتَّقْوٰى ۖ وَلَا تَعَاوَنُوْا عَلَى الْاِثْمِ وَالْعُدْوَانِ ۪ وَاتَّقُوا اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ

మిమ్ములను పవిత్ర మస్జిద్ నుండి ఆపినందులకు మీరు ఏ జాతికి శత్రుత్వముతో అన్యాయము చేయకుడు. సన్మార్గము నందును, ధర్మా చరణము నందును పరస్పరము సహాయ పడుము. అత్యాచారము నందును, పాపా చరణము నందును పరస్పరము సహాయము చేసుకొనకుడు. అల్లాహ్‌కు భయపడుడు. నిశ్చయముగా అల్లాహ్ శిక్షించుటలో చాలా కఠినుడు. (అల్ మాఇయిదా: 3)

✡✡✡

## మానవ జాతి సేవను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర బోధనలు

**దయ చూపువారిపై దయామయుడైన అల్లాహ్ కూడ దయ చూపును. కావున నీవు భూమండలంపై ఉన్న వారిపై దయ చూపుము, ఫలితముగా ఆకాశము నందున్న అతడు నీపై దయ చూపును.**

عَنْ عَبْدِ اللّٰہِ رَضِیَ اللّٰہُ عَنْہُ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّمَ: اَلْخَلْقُ عِیَالُ اللّٰہِ فَاَحَبُّ الْخَلْقِ اِلَی اللّٰہِ مَنْ اَحْسَنَ اِلٰی عِیَالِہٖ۔

(بیہقی فی شعب الایمان مشکوٰۃ باب الشفقۃ والرحمۃ علی الخلق صفحہ ۴۲۵)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (ర) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ప్రాణులన్ని అల్లాహ్ సృష్టియే. కావున తన సృష్టి పట్ల ఉత్తమముగా వ్యవహరిస్తూ, వాటి అవసరాలను తీర్చు వ్యక్తిని అల్లాహ్ తాలా ప్రాణులన్నింటి కన్న అమితముగా ప్రేమించును.

عَنْ عَبْدِ اللّٰہِ بْنِ عَمْرٍو رَضِیَ اللّٰہُ عَنْہُ یَبْلُغُ بِہِ النَّبِیَّ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّمَ: اَلرَّاحِمُوْنَ یَرْحَمُھُمُ الرَّحْمٰنُ اِرْحَمُوْا اَھْلَ الْاَرْضِ یَرْحَمْکُمْ مَنْ فِی السَّمَآءِ۔

(ابوداؤد کتاب الادب باب فی الرّحمۃ)

హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: దయ చూపువారిపై దయామయుడైన అల్లాహ్ కూడ దయ చూపును. కావున నీవు భూమండలంపై ఉన్న వారిపై దయ చూపుము, ఫలితముగా ఆకాశము నందున్న అతడు నీపై దయ చూపును.

**అల్లాహ్ దాసులైన మీరందరు పరస్పరం సోదరుల వలే కలసి మెలసి ఉండుము.**

عَنِ ابْنِ عُمَرَ رَضِیَ اللّٰہُ عَنْہُ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّمَ: لَا تَحَاسَدُوْا وَلَا تَنَاجَشُوْا وَلَا تَبَاغَضُوْا وَلَا تَدَابَرُوْا وَلَا یَبِعْ بَعْضُکُمْ عَلٰی بَیْعِ بَعْضٍ، وَکُوْنُوْا عِبَادَ اللّٰہِ اِخْوَانًا۔ اَلْمُسْلِمُ اَخُو الْمُسْلِمِ: لَا یَظْلِمُہٗ وَلَا یَحْقِرُہٗ وَلَا یَخْذُلُہٗ اَلتَّقْوٰی ھٰھُنَا۔ وَیُشِیْرُ اِلٰی صَدْرِہٖ ثَلَاثَ مَرَّاتٍ بِحَسْبِ امْرِیءٍ مِّنَ الشَّرِّ اَنْ یَحْقِرَ اَخَاہُ الْمُسْلِمَ کُلُّ الْمُسْلِمِ عَلَی الْمُسْلِمِ حَرَامٌ دَمُہٗ وَمَالُہٗ وَعِرْضُہٗ۔

(مسلم کتاب البر والصلۃ باب تحریم ظلم المسلم وخذلہ)

హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ఒకరు మరొకరి పట్ల ఈర్ష్యమును చూపకుము. ఇతరులకు నష్టము కల్గించుటకు ధరలను పెంచకుము. ఒకరు మరొకరి పట్ల అసూయ చెందకుము. ఒకరు మరొకరికి తమ వీపును చూపకుము. అనగా వారితో సంబంధము లేని వారిగా వ్యవహరించకుము. ఇతరుల చేసిన కొనుగోలును (పోటితత్వంతో) కొనుగోలు చేయకుము. కాని అల్లాహ్ దాసులైన మీరందరు పరస్పరం సోదరుల వలే కలసి మెలసి ఉండుము. ఒక ముసల్మానుడు తన సోదరునిపై దౌర్జన్యం చేయుటకు సహసించడు. అతనిని అవమానంనకు గురి చేయడు. అతనికి తలవంపులు తెచ్చి పెట్టడు. అతని వినాశంను ఆశించడు. వారు (స) తమ చాతి వైపు సంజ్ఞ చేస్తూ మరల ఇలా తెల్పిరి: దైవభీతి ఇక్కడ గలదు. ఈ పదాన్ని వారు (స) మూడు సార్లు ఉచ్చరించిరి. ఆ తరువాత మరల ఇలా తెల్పిరి: మానవుడు దుర్మార్గుడు కావడానికి తన సోదరున్ని హేళనగా చూసినచో చాలును. ప్రతి ముసల్మానుడి రక్తం, ధనం, గౌరవం, ప్రాణం ఇతర ముసల్మానుడికి నిషేదించ డమైనది. వీటన్నింటిని తోటి ముసల్మానుడు గౌరవించవలెను.

عَنْ اَبِیْ ھُرَیْرَۃَ رَضِیَ اللّٰہُ عَنْہُ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّمَ: قَالَ اللّٰہُ تَعَالٰی ثَلَاثَۃٌ أَنَا خَصْمُھُمْ یَوْمَ الْقِیَامَۃِ، رَجُلٌ اَعْطٰی بِیْ ثُمَّ غَدَرَ وَرَجُلٌ بَاعَ حُرًّا فَأَکَلَ ثَمَنَہٗ وَرَجُلٌ اسْتَأْجَرَ اَجِیْرًا فَاسْتَوْفٰی مِنْہُ وَلَمْ یُعْطِہٖ اَجْرَہٗ۔

(بخاری کتاب البیوع باب اثم من باع حرًّا اوابن ماجہ)

హజ్రత్ అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి: ఈ క్రింది విషయమును అల్లాహ్ తాలా తెల్పినట్లు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ముగ్గురు వ్యక్తులను పట్ల నేను ప్రళయ దినమున కఠినముగా వ్యవహరించెదను. ఒకరు నా పేరుతో ఆశ్రయంను ఇచ్చి, తరువాత వారిని మోసం చేసి, వారికి ద్రోహం చేసినవాడు. రెండవాడు: ఒక స్వతంత్రుడిని బంధించి, అమ్మివేసి వచ్చిన ధనంతో జీవితం గడుపుకునేవాడు. మూడవ వాడు: ఒక వ్యక్తిని కూలివాడిగా నియమించుకొని, ఆ వ్యక్తితో పూర్తిగా కూలి పని చేయించుకొని, నిర్ణయిత ధనమును ఇవ్వనివాడు.

**స్వర్గంలోకి ప్రవేశించు ప్రత్యేకతలు ఏమనగా, బలహీనలపై దయ చూపడం, తల్లిదండ్రులను ప్రేమించడం, సేవకులతో, పనివారితో ఉత్తమముగా వ్యవహరించడం.**

عَنْ جَابِرٍ رضی اللہ عنہ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّمَ: ثَلَاثٌ مَنْ کُنَّ فِیْہِ نَشَرَ اللّٰہُ عَلَیْہِ کَنَفَہٗ وَاَدْخَلَہُ الْجَنَّۃَ رِفْقٌ بِالضَّعِیْفِ وَالشَّفْقَۃُ عَلَی الْوَالِدَیْنِ وَالْاِحْسَانُ اِلَی الْمَمْلُوْکِ۔ (ترمذی صفۃ القیامۃ)

హజ్రత్ జాబిర్ (ర) ఇలా ఉల్లేఖించిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ఈ మూడు ప్రత్యేకతలు ఉన్న వారిని అల్లాహ్ తాలా తన రక్షణలో చేర్చుకుంటు, తన కరుణను కురిపిస్తూ వారిని స్వర్గంలోకి ప్రవేశింపజేయును. ఆ ప్రత్యేకతలు ఏమనగా, బలహీనలపై దయ చూపడం, తల్లిదండ్రులను ప్రేమించడం, సేవకులతో, పనివారితో ఉత్తమముగా వ్యవహరించడం.

**ముసల్మాను వ్యక్తుల గృహాలలో అనాధల పట్ల సత్ప్రవర్తనతో వ్యవహరించు గృహమే శ్రేష్టమైన గృహము.**

عَنْ اَنَسِ بْنِ مَالِکٍ رَضِیَ اللّٰہُ عَنْہُ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّمَ یَقُوْلُ: مَنْ سَرَّہٗ أَنْ یُّبْسَطَ عَلَیْہِ رِزْقُہٗ اَوْ یُنْسَأَ فِیْ اَثَرِہٖ فَلْیَصِلْ رَحِمَہٗ۔

(مسلم کتاب البرّ والصلۃ باب صلۃ الرحمۃ)

హజ్రత్ అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ముసల్మాను వ్యక్తుల గృహాలలో అనాధల పట్ల సత్ప్రవర్తనతో వ్యవహరించు గృహమే శ్రేష్టమైన గృహము. ముసల్మాను వ్యక్తుల గృహాలలో అనాధల పట్ల దురుసుగా వ్యవహరించు గృహమే దుష్ట గృహము అనబడును.

✡✡✡

**బలహీన సోదరుల బాధ్యతలను నెరవేర్చుటలో పాలుపంచుకొనుము. ఆచరణ రహిత విశ్వాసులకు మరియు ఆర్థికముగా వెనుకబడిన వారికి చేయుత నివ్వుము. అనారోగ్యులకు వైద్యం చేయించుము. శక్తి వంతులు బలహీనులకు చేయుత నందించ నంత వరకు ఏ సమాజం కూడ పరిపూర్ణ సమాజం అనబడదు.**

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

గర్వితుడు ఇతరుల పట్ల స్వచ్ఛమైన సానుభూతిని చూపలేడు. తమ సానుభూతిని కేవలం ముసల్మానుల వరకే పరిమితం చేయకుండా ప్రతి ఒక్కరికి చెందునట్లు వ్యవహరించుడు. ఒకవేళ ఒక హైందవుడి పట్ల సానుభూతి చూపనిచో స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను వారి వరకు ఎలా చేర్చగలవు?. దేవుడు అందరి సంరక్షకుడు. హాఁ ముసల్మానుల పట్ల ప్రత్యేక సానుభూతిని కనబర్చుము. పావనులు మరియు నిష్టాపరత గల వారి పట్ల మిక్కిలి ప్రత్యేకతతో సానుభూతిని కనబర్చుము. ప్రపంచము, ధనముపై అమితాసక్తి పెంచుకోకుము. దీని అర్థం వ్యాపారములను వదిలి వేయుమని కాదు, కాని మనస్సు దేవుని ధ్యానంలో, చేతులు పనులలో నిమగ్నం కావలెను. వ్యాపారం చేయకూడదని అల్లాహ్ తాలా నిలవరించడం లేదు, కాని ప్రపంచమునకు ధార్మికంపై ప్రాధాన్యత నిచ్చుటను నిలువరిస్తున్నాడు. కావున నీవు ధర్మమునకే అధిక ప్రాధాన్యతనివ్వుము.

**(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 593, ముద్రణ 2003)**

నిస్సహాయ సోదరులకు సహాయం చేస్తూ, వారికి చేయుత నిచ్చుట ఆనవాయితి కావలెను. ఇది ఎంతటి విచారకర విషయం అనబడును. ఇద్దరు సోదరులు ఉన్నప్పుడు ఒకరి ఈత కొట్టడం వచ్చును, రెండవ వాడికి ఈత కొట్టడం రాదు, అలాంటప్పుడు మునిగిపోతున్న రెండవ వాడిని కాపాడడం మొదటి వాడి బాధ్యత కాదా? రెండవ వాడు మునిగిపోకుండా కాపాడడం మొదటి వాడి బాధ్యత. ఈ విషయాన్నే పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా పేర్కొనెను. **తఆవను అలల్ బిర్రి వ తఖ్వా** (మా ఇయిదా: 3) బలహీన సోదరుల బాధ్యతలను నెరవేర్చుటలో పాలుపంచుకొనుము. ఆచరణ రహిత విశ్వాసులకు మరియు ఆర్థికముగా వెనుకబడిన వారికి చేయుత నివ్వుము. అనారోగ్యులకు వైద్యం చేయించుము. శక్తి వంతులు బలహీనులకు చేయుత నందించ నంత వరకు ఏ సమాజం కూడ పరిపూర్ణ సమాజం అనబడదు. అందుకు సరైన మార్గం వారి బలహీనతలను కప్పి పుచ్చడం. నూతన ముసల్మానుల బలహీనతలను చూసి హేళన చేయకుము అని అనుచర వర్గమునకు బోధించడం జరిగింది. ఎందుకనగా పూర్వంలో మీరు కూడ బలహీనులుగానే ఉండేవారు. అదే విధముగా అనుభవజ్ఞులు అనుభవం లేని వారికి సేవలందించ వలెను. ప్రేమతో, సున్నితత్వంతో వ్యవహరించవలెను. ఒకరు ఇతరులను నాశనం చేయాలని చూచు వారు, నలుగురు కూర్చున్నప్పుడు బలహీన సోదరుని బలహీనతల గూర్చి చర్చించుకొను వారు, వారి లోపాలను ఎత్తి చూపేవారు, పేదవారిని హేళన చేయువారు, తక్కువ చేసి చూసేవారు, ద్వేషించుకునే వారు అందరు కలసి ఒక సమాజం వారిగా ఉండలేరు. కావున ఇలా వ్యవహరించకూడదు.

**(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 263, ముద్రణ :2003)**

వాస్తవమేమనగా నాతో నా మిత్రుల వ్యవహారము అవయవాలను పోలినట్లు ఉండును. ఈ విషయం నా రోజువారి కార్యక్రమముల వలన నిరూపించ బడుతుంది. ఉదా॥ ఒక చిన్నపాటి వ్రేలుకు నొప్పి పుట్టినప్పుడు శరీరమంతయు ఆందోళన కరముగా, అస్వస్థతగా ఉంటుంది. సరిగా ఇదే విధముగా నా మిత్రులందరు సౌకర్యవంతముగా, క్షేమముగా ఉండాలని అన్ని వేళల, అన్ని సమయాలలో ఆలోచిస్తూ, విచారిస్తూ ఉంటాను. ఈ సానుభూతి ఈ అవేధన ఏదేని బాధతో గాని, కల్పితముగా గాని చూపడం లేదు. కేవలం ఒక తల్లి, తనకు ఎంత మంది పిల్లలు ఉన్నను తన పిల్లలందరు సౌకర్యంగా, క్షేమముగా ఉండాలని కోరుకుంటుందో అదే విధముగా నేను కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు ఈ బాధను, ఆవేధనను నా మిత్రుల కొరకు నా హృదయంలో అనుభవిస్తున్నాను. వారి పట్ల గల ఈ సానుభూతి ఎంత ఆందోళన కరముగా ఉండుననగా, నా మిత్రులలో ఎవరైన ఒకరు తాను ఏదేని బాధలో చిక్కుకున్నానని లేదా అనారోగ్యమునకు గురి అయ్యానని నాకు ఉత్తరము వ్రాసినచో నా మనసంత ఆవేధన చెందుతూ, భయాన్ని కల్గిస్తుంది. అలా ఆవేధన తోడవుతుంది. క్రమేణా సభ్యుల సంఖ్య పెరిగిన కొలది, ఆవేధన కూడ పెరుగుతుపోతుంది. అప్పుడు ఏ సమయం కూడ నన్ను ఆవేధన, బాధ లేకుండా వదిలివేయదు. ఎందుకనగా ఇంత మంది సభ్యులలో ఎవరో ఒకరు, ఏదో ఒక రకమైన తీవ్ర ఇబ్బందికి గురి అయ్యి ఉంటారు. ఈ విషయం తెలిసినప్పుడు మనస్సు మనస్సులో ఉండకుండా, కలత చెందుతూ విచారణలోకి వెళ్ళిపోవును. ఎంత సమయం ఆవేధనలో గడుస్తుంది అనే విషయాన్ని నేను ఖచ్చితముగా చెప్పలేను. ఎందుకనగా కేవలం అల్లాహ్ తాలా ఉనికి కాకుండా మరే ఉనికి కూడ ఇలాంటి బాధ కరమైన , విచారణకరమైన అంశాల నుండి విముక్తి కల్గించలేదు. అందుకోసమే నేను ఎల్లప్పుడు దుఆలలో నిమగ్నమై ఉంటాను. దుఆలలో అన్నింటి కన్న ముందు నా మిత్రులను అన్ని రకాల బాధల నుండి, ఆపదల నుండి కాపాడమని దుఆ చేయుదును. ఎందుకనగా వారి సమస్యలే నన్ను బాధలలోకి, ఆవేధనలోకి నెట్టి వేస్తుంటాయి. ఏ వ్యక్తికైన, బాధ కల్గినప్పుడు, సమస్య వచ్చినప్పుడు సామూహిక దృకోణంతో అందరి కోసం దుఆ చేయడం జరుగుతుంది. ఫలితముగా అల్లాహ్ తాలా వారికి ఆయా సమస్యల నుండి విముక్తి చేకూర్చును. అల్లాహ్ తాలాతో దుఆ చేయాలనే ఉత్సాహము, తొందర పాటు తనం అధికముగా ఉంటుంది. దుఆలు ఆమోదించబడుతాయని ఎంతో సమ్మకం ఏర్పడుతుంది.

**(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 66, ముద్రణ 2003).**

ఒక హదీస్‌లో ఇలా ఒక ఉల్లేఖనం గలదు. ప్రళయ దినమున అల్లాహ్ తాలా తన కొందరు దాసులతో '' మీరు చాలా గౌరవప్రదనీయులు, మీ పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఎందుకనగా నేను చాలా ఆకలితో ఉండగా నీవు నాకు భోజనం వడ్డించావు, నేను నగ్నంగా ఉండగా, నాకు నీవు దుస్తువులు ఇచ్చావు. నేను దప్పికతో ఉండగా, నాకు నీవు దాహం తీర్చావు . నేను అనారోగ్యముతో ఉండగా నన్ను పరామర్శించావు" అని హర్షం వ్యక్తం చేయగా, ఆ దాసుడు ఓ అల్లాహ్ ! నీవు చాలా పవిత్రుడవు. నీవు ఆయా పరిస్థితులలో ఎప్పుడు ఉన్నావు?, మేము నీకు ఎలా సపరిచర్యలు చేశాము అని విన్నవించుకోగా, అప్పుడు అల్లాహ్ తాలా ఇట్లనును: నా ఫలాన దాసుడు ఆయా స్థితులలో ఉండగా నీవు వారి పట్ల ఈ విధముగా వ్యవహరించావు. కావున ఆ వ్యవహారము నాతో వ్యవహరించినట్లు అవుతుంది. ఆ తరవాత మరొక సమాజం వచ్చును. వారితో అల్లాహ్‌తాలా ఈ విధముగా అనును. మీరు నాపట్ల దురుసుగా వ్యవహరించారు. నేను ఆకలితో ఉండగా, మీరు నాకు భోజనం వడ్డించలేదు. నేను దాహంగా ఉండగా, మీరు నీళ్ళు త్రాగించలేదు. నేను నగ్నంగా ఉండగా మీరు నాకు దుస్తువులు ఇవ్వలేదు. నేను అనారోగ్యముగా ఉండగా మీరు నన్ను పరామర్శించుటకు రాలేదు. అప్పుడు ఆ వర్గము వారు ఓ అల్లాహ్! నీవు ఇలాంటి విషయాలకు అతీతుడవు. నీవు అలాంటి పరిస్థితులలో ఎప్పుడు ఉన్నావు? మేము ఎప్పుడు నీతో ఇలా దురుసుగా ప్రవర్తించాము. అందుకు అల్లాహ్ తాలా ఫలాన నా దాసుడు ఆయా స్థితులలో ఉండెను. కాని నీవు అతని పట్ల ఎలాంటి సానుభూతిని, సత్రువర్తనను చూపలేదు. కావున నీవు నా పట్ల కూడ దురుసుగా వ్యవహరించిన వాడవైనావు.

**(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 438, ముద్రణ 2003)**

# హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ప్రవచనములు

కూర్పు: హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్, ఇంచార్జ్ తెలుగు డెస్క్, నస్రో ఇషాత్, ఖాదియాన్ .

ఒక అంతర్జాతీయ సంస్థగా చూచినచో నిశ్చయముగా అహ్మదియ్య జమాఅత్ అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న జమాఅత్ అని నేనంటిని. ఇప్పుడీ విషయమును ఇతరులు కూడ నమ్ముచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఇదొక నిదర్శనము. ఒక కుగ్రామము నుండి వెలువడిన పిలుపు నేడు ప్రపంచములోని ప్రతి గ్రామము, పట్టణములో మారుమ్రోగుచున్నది. అహ్మదియ్య జమాఅత్ ప్రపంచములో గుర్తించబడునని ఒక సాధారణ వ్యక్తి ఆలోచించలేడనే విషయమును మనము తలచుకున్నప్పుడు దీని స్థాయి మరింత అధికమగును. అహ్మదియ్య జమాఅత్ ప్రపంచములో గుర్తింపు పొందు ఒక సమయము వచ్చునని, ఇది అల్లాహ్ తాలా సహాయముతో విస్తరించునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచనములలో, తమ ఉపదేశములలో అల్లాహ్ తాలాతో వార్తనందుకొని ఎంతో నమ్మకముగా తెలిపిరి. వారొకసారి ఇట్లనిరి. అల్లాహ్ తాలా ఈ సంస్థను వ్యాపింపజేయుచున్నాడు, ఈ సంస్థను ప్రపంచములో వ్యాపింపజేయాలని అల్లాహ్ తాలా తలచెను. మరొక కథనము ప్రకారము వారిట్లనిరి. క్రమ క్రమంగా అల్లాహ్ తాలా ఈ సంస్థను పెంచును. తుదకు ఇది అన్నిటిపై విజయము సాధించును. క్రమంగా చేయుట అల్లాహ్ తాలా సాంప్రదాయము. మన జమాఅత్ ప్రగతి చెందుచున్న విధముగా ఏ వృక్షము ఫలమునందించదు. ఇది అల్లాహ్ తాలా సంకేతము, మహిమ.

మేము ఈ విశ్వాసముపైనే యున్నాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు ప్రతి అహ్మదీ నిశ్చయముగా ఈ విశ్వాసముపైనే యుండును. ఒక చిన్న, మారుమూల గ్రామము నుండి వెలువడిన ఒక పిలుపును అల్లాహ్ తాలా కేవలము 125 సం॥లలోనే ప్రపంచములోని నలుమూలలకు వ్యాపింపజేయడమే కాక విధేయుల సంస్థలను స్థాపించు చున్నాడు. అవి వారి పట్ల విధేయత, విశ్వసనీయతలో పెరుగుచున్నవి. ఆ అల్లాహ్ తాలాయే తన అనుగ్రహముతో ఆపదలు దూరము చేయడంతో ఈ సంస్థ అన్నిటిపై విజయము సాధించునను విషయము కూడ పూర్తి అగును. ఇన్షాఅల్లాహ్. ఇప్పుడు ఈ సంస్థ వ్యాపించుచున్న కాలము నుండి మనము వెళ్లుచున్నాము. ఇప్పుడీ క్రమేణ ప్రగతి ప్రపంచానికి కూడ కనిపించుచున్నది. అందుకే ప్రపంచములో అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న సంస్థ అని ఈ పాత్రికేయుడు నన్ను ప్రశ్నించెను. వేరే ప్రాంతములలో ఈ ప్రశ్న అడుగుతారు. అహ్మదియ్య జమాఅత్ అతి వేగముగా ప్రగతి చెందుచున్నదని అంగీకరింతురు. నిస్సందేహముగా ఆపదలు కూడ ఎదురగుచున్నవి. కాని బైఅత్‌ల గురించి, బైఅత్ చేయు వ్యక్తుల సంఘటనలను తెలుపు ప్రపంచ నలుమూలల నుండి వచ్చుచున్న నివేదికలను చూసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యతిరేకత ఎంత వరకు చేరినదని, అల్లాహ్ తాలా వారి సహాయములో ఎటువంటి దృశ్యములను చూపుచున్నాడని ఆశ్చర్యము కలుగును. ఇదొక మానవ సృష్టి అయినచో ఎప్పుడో అంతము కావలసియుండెను, దీని అసత్య రహస్యము బహిర్గతము కావలసియుండెను, కాని ఇది అంతమయ్యే బదులు అల్లాహ్ తాలా ప్రగతిని చూపుచున్నాడు.

అల్లాహ్ తాలా ఏ విధముగా సంకేతము చూపుచున్నాడు, ప్రజలను ఎలా పట్టుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లోకి తీసుకొచ్చుచున్నాడో చూచి ఆశ్యర్యము కలుగును. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ కాలములో సత్య స్వప్నములు అధికమగుచున్నవి. స్వప్నము ద్వారా ప్రజలకు తెలుపాలని అల్లాహ్ తాలా ఆశించుచున్నట్లు తెలియుచున్నది. ఆకాశములో మిడుతల వలె దేవదూతలు సంహరించుచున్నారు. నమ్ముము, నమ్ముమని వారు హృదయములలో ఆలోచన కలిగించుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా సత్యమైన అవతారులని, ప్రవక్త అని తెలుపుటకు అల్లాహ్ తాలా మసీహ్, మహ్ది తరువాత ఖిలాఫత్ వ్యవస్థను జారీ చేసెను. అది కూడ అల్లాహ్ తాలా సహాయము పొందుచున్నది. అది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కార్యమును కొనసాగించును. ఖలీఫాలను కూడ స్వప్నములో చూపించి మార్గదర్శనము చేయును.

సత్యమును అర్థము చేసుకొంటున్న వీరు అదృష్టవంతులు. వారి హృదయ స్థితిని చూచి అల్లాహ్ తాలా వారికి మార్గదర్శనము చేయును. ఇప్పుడు తెలిపిన కొందరి వ్యక్తుల సంఘటనలతో ఇది స్పష్టమైనది. కాని తమను ధార్మిక విద్యావంతులని భావించు వారు దీని నుండి దూరముంటున్నారు. ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్రొత్తగా బైఅత్ చేసిన వ్యక్తుల మధ్య కూర్చొని యుండగా ప్రేమపూర్వకంగా వారితో ఇట్లనిరి. మీరు చాలా అదృష్టవంతులు. పెద్ద పెద్ద మౌల్వీలకు అల్లాహ్ తాలా తలుపులను మూసివేసి, మీ కొరకు తెరిసెను. ఇక్కడ కూర్చున మీపై, ప్రపంచములో వ్యాపించియున్న వారిపై కూడ అల్లాహ్ తాలా ఉపకారము గలదు. అహ్మదియ్యత్‌ను స్వీకరించు అనుగ్రహము అల్లాహ్ తాలా మీకందించెను. నేనింతకు ముందు అనేక సార్లు చెప్పినట్లు మనము అల్లాహ్ తాలా ఈ ఉపకారమును గుర్తుంచుకోవలెను, అందుకు కృతజ్ఞతలు తెలుపవలెను.

జమాఅత్‌లో చేరిన వారి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేవారు. మన జమాఅత్‌నే చూడుము. వీరంతా మన వ్యతిరేకుల నుండే వచ్చిరి. ప్రతి రోజు బైఅత్ చేయుచున్నవారు వారిలో నుండే వచ్చుచున్నారు. వీరిలో ప్రతిభ, అనుగ్రహము లేనిచో ఎలా వచ్చుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. బైఅత్ చేయువారి ఇటువంటి అనేక ఉత్తరములు వచ్చుచుండును. గతములో నేను దూషించేవాడిని, కాని నేనిప్పుడు పశ్చత్తాపము చెందెదను, నన్ను క్షమించగలరు.

నేడు కూడ అనేకుల వైఖరి వ్యతిరేకంగా యుండెను. కానిప్పుడు విధేయతలో ప్రగతి చెందుచున్నారు.

జమాఅత్ ఈ సంకేతములను చూస్తున్నది. నిస్సందేహముగా ఈ సంఘటనలు మన విశ్వాసమును మరింత దృఢపరచును. హృదయములను కాంతివంతము చేయుటకు నమ్మక శక్తిని పెంచుట, తమ విశ్వాసములను దృఢపరచవలసిన అవసరమున్నదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఉపదేశించిరి. మన నమ్మక శక్తి పెరుగుచున్నదా? మన హృదయములు కాంతివంతమగుచున్నాయా ? ధర్మము వైపు మనకు ఆకర్షణ గలదా ? మనము ఇస్లామీయ ఆజ్ఞలను పాటించుచున్నామా ? అని మనలోని ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది.

మన ధార్మిక స్థితులవైపు దృష్టి మళ్లించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదువుము. అల్లాహ్‌తో ఎన్నడు నిరాశ చెందకుము. విశ్వాసుడెన్నడు దేవునితో నిరాశపడడు. దేవునితో నిరాశ చెందుట అవిశ్వాసుల అలవాటు. మన దేవుడు علیٰ کل شیء قدیر అనగా సర్వశక్తిమంతుడు. పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదమును చదువుము. నమాజులను అతి శ్రద్ధతో చదువుము. దాని భావమును కూడ అర్థము చేసుకొనుము. తమ భాషలో కూడ దుఆలు చేసుకొనుము. పవిత్ర ఖుర్‌ఆన్‌ను సాధారణ పుస్తకముగా భావించి చదవకుము. దానిని అల్లాహ్ తాలా ప్రవచనమని చదువుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివినట్లే నమాజ్‌ను చదువుము. మీరు చేయవలసిన దుఆలను నమాజ్‌లో చేసుకొనుము. దుఆ నిమములను దృష్టియందుంచుకొనుము. అర్థము చేసుకొంటూ మొత్తం నమాజ్ అనువాదమును చదువుము. నమాజ్‌ను చిలుక వలె చదివినంత వరకు ఒక వ్యక్తి నిజమైన ఏకదైవారాధకుడిగా కాలేడు. ఉన్నత స్థాయికి చేర్చు ప్రభావము అతనిపై పడదు, తట్టు తగలదు. దేవునికి ఎవరు సమానులు లేరని, సాటి లేరని విశ్వసించుము. తమ ఆచరణతో కూడ దీనిని నిరూపించి చూపుము.

మనము దేవునితో తమ సంబంధమును దృఢపరచు అనుగ్రహము మనందరికి అల్లాహ్ తాలా కలిగించుగాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమన ఉద్దేశమును అర్థము చేసుకొనువారమగు గాక! జమాఅత్‌లో క్రియాశీల, గట్టి భాగమగుదుము గాక! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనను ప్రపంచములో వ్యాపింపజేయువారమగుదుము గాక! అల్లాహ్ తాలా వరములకు సదా వారసులగుచు పోవుదుము గాక! (ఆమీన్).

# అహ్మదియ్యా జమాఅత్ మానవ సేవా కార్యక్రమాలు, ఇతరుల అభిప్రాయాలు.

వ్యాసకర్త: హెచ్ శంషొద్దీన్ గారు, ఖాదియాన్.
అనువాదకులు: ముహమ్మద్ ఇస్మాయిల్ కాట్రపల్లి.

అల్లాహ్ మరియు అతని దాసుల హక్కులను చెల్లించుటయే ఇస్లాం ప్రాథమిక నియమముగా చెప్పుకోవచ్చును. ఈ రెండు హక్కులను చెల్లించువారు అల్లాహ్ ప్రీతిని పొందుటయే గాకా దైవ ప్రాణుల ప్రశంసలకు కూడ అర్హులగుదురు.

ప్రవక్తల చరిత్రలో మానవ సేవ యొక్క ఉత్తమ ఉదాహరణలు మనకు కనిపిస్తుంటాయి. హజ్రత్ సాలెహ్ (అ) జాతివారు వారిని వ్యతిరేకించినా వారి ఉత్తమ ప్రవర్తనను అంగీకరించకుండా ఉండలేకపోయారు. ఈ విషయంను పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా తెల్పుతుంది. **యా సాలిహు ఖద్ కున్‌త ఫీనా మర్‌జువ్వన్ ఖబ్‌ల హాజ** (హూద్ :63). అనగా ఓ సాలిహ్! నిశ్చియముగా ఇంతకు ముందు నీపై ఆశలు పెట్టుకొని ఉన్నాము.

ప్రతి ప్రవక్త పట్ల వారి జాతి వారు "ఈ వ్యక్తి మరియు వీరి అనుయాయులు మానవ సేవలో ఎల్లప్పుడు ముందుంటారని" అంగీకరిస్తునే ఉంటారు. ఈ చరిత్ర యొక్క ఉదాహరణ మన ప్రియతమ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన జీవితంలో సంపూర్ణముగా, ఉన్నతముగా కనిపిస్తుంది. కావున అల్లాహ్ తాలా ప్రాణులను ప్రేమించి, వారికి సేవ చేయువారినే అతడు ప్రేమిస్తాడు. ఒకసారి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వృద్ధురాలు బరువుతో వెళ్ళుచుండగా చూసి ఆ వృద్ధురాలికి సహకరించుటకై ముందుకు వచ్చి వారి సామాగ్రిని తాము మోస్తూ వారి ఇంటి వద్దకు చేర్చి తిరిగి వస్తుండగా ఆ వృద్ధురాలు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఓ కుమారా! కాలం చాలా చెడిపోయింది జాగ్రత్తగా!. (ఉండుము.) ముహమ్మద్ అనే వ్యక్తి ఒక నూతన ధర్మాన్ని స్థాపించి ప్రజలను మోసం చేస్తున్నాడు. కావున నీవు అతనికి చిక్కకుండా దూరముగా ఉండమని జాగ్రత్త! అని చెప్పసాగెను. ఆ వృద్ధురాలి మాటలు విన్న హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు చిరునవ్వు చిందిస్తూ అమ్మా...! నీవు ఏ ముహమ్మద్‌ను గూర్చి నాకు జాగ్రత్తగా ఉండమని చెప్పుచున్నవో ఆ ముహమ్మద్‌ను నేను అని సమాధానం ఇచ్చిరి. ఈ విషయం తెలుసుకున్న ఆ వృద్ధురాలు ఒకవేళ నీవే ఆ ముహమ్మద్‌వు అయినచో నీవు మోసగాడివి కావు, నేను నీ ధర్మాన్ని విశ్వసిస్తున్నానని చెప్పి ఇస్లాం ధర్మమును స్వీకరించినది. **అల్లాహుమ్మ సల్లె అలా ముహమ్మదిన్ వ అలా ఆలే ముహమ్మదిన్ వ బారిక్ వసల్లిమ్ ఇన్నక హమీదుమ్మజీద్.**

ఒకసారి హరికిల్ ఆస్థానంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్ధ శత్రువు అబూసుఫియాన్ కూడ హుజూర్ గారి పక్షమున సాక్ష్యమిచ్చిరి. మరొక సందర్భములో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి విశాల హృదయమును చూసిన శత్రువులు కూడ వారి ప్రాంతంలో కరువు ఏర్పడినప్పుడు ధాన్యం పంపించమని వేడుకొనగా , హుజూర్ గారు శత్రుత్వంను ప్రక్కన బెట్టి వారికి ధాన్యంను పంపించిరి.

సర్ విలియం మ్యూర్ అనే పాశ్చత్యుడు ఇలా విశ్లేషించారు: "ఇస్లామీయ ప్రభుత్వంను మనము క్షుణ్ణముగా పరిశీలించినచో ఖైదీలకు ఎలాంటి ఇబ్బందులు కలిగేవి కావు. పైగా నేటి విలాసవంతమైన జీవిత ఖైదీని అనుభవించు ఖైదీల కన్న వారి జీవితమే ఎంతో సౌకర్యవంతముగా, విలాసవంతముగా ఉండేది. ఎందుకనగా ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి విశేష బోధనలు, గట్టి పర్యవేక్షణ గల ప్రభుత్వ వ్యవస్థ వలన అవిశ్వాస ఖైదీలు ఏ ముసల్మానుడి ఇంట్లో ఉన్న వారిని ఒక బానిసలా, పని వారిగా కాకుండా ఒక కుటుంబ సభ్యునిగా చూసుకునేవారు. పైగా వారికి అతిథులకు ఇచ్చే ఆతిథ్యాన్ని ఇచ్చేవారు. ఇస్లాం బద్ధ శత్రువులైన బదర్ యుద్ధ ఖైదీలకు కల్పించిన సౌకర్యాల వలన వారు నిత్యం ముసల్మానులను ప్రశంసిస్తుండడంను మనము చూస్తూనే ఉన్నాము. కేవలం ఈ విశిష్ట ప్రవర్తనలకు ప్రభావితులై వారిలో అధికులు ఇస్లాం ధర్మమును స్వీకరించిరి."

**(సీరత్ ఖాతముస్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం, రచయిత : హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ ఎం.ఏ (ర) పుట 465)**

అదే విధముగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్య దాసుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

అనగా! నాకు ఉన్న ప్రేమ వలన నా వైపు మ్రొగ్గు చూపని వారి వైపు కూడ నేను మ్రొగ్గు చూపెదను. మరియు నన్ను శపించి నన్ను దూషించే వారి కోసం కూడ నేను దుఆ చేయుదును.

**(హమామతుల్ బుష్రా, రూహాని ఖజాయిన్ సంపుటి 7, పుట 362)**

**జమాఅత్ అహ్మదియ్యా యొక్క మానవ సేవలు, ఇతరుల అభిప్రాయాలు:-**

దేశ విభజన జరిగిన తరువాత 1955వ సం॥లో పంజాబ్ రాష్ట్రంలోని పలు జిల్లాలు మొత్తం భయంకరమైన వరదలలో చిక్కుకున్నాయి. ఆ సమయంలో ఖాదియాన్‌లో కేవలం 500 మంది అహ్మదీయులు మాత్రమే ఉండేవారు. వారు కూడ ఆ వరదలకు ప్రభావితులైనారు. అయినా కూడ వారు తమ నష్టాన్ని ప్రక్కన బెట్టి, వారి గోదుమలను, బియ్యంను, వంట సామాగ్రిని కులమతాలకు అతీతంగా వరద బాధితులలో పంచిపెట్టారు. ఆ అహ్మదీయులకు తమ కన్న ఇతరుల బాధయే ఎక్కువగా కలిచి వేసేది. అందువలన వారు ఖాదియాన్ పరిసర ప్రాంతాలలో కూడ మానవజాతికి సేవలందించి ఎంతో ఉన్నత్తమైన ఉదాహరణను నెలకొల్పిరి. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ బేట్ బ్యాస్ ప్రాంత ఉప

తహసీల్దారుడు శ్రీ బిషన్ సింగ్ ఇలా తెల్పిరి:

“నేను బేట్ ప్రాంత వరద ప్రభావిత గ్రామాల్లో 26 అక్టోబర్ 1955 నుండి నిధులు పంచుటకు వస్తున్నాను. అహ్మదియ్య జమాఅత్ ఖాదియాన్ సభ్యులు అనేక రోజుల నుండి ఆయా గ్రామాలలో అంకిత భావంతో పెద్ద పెత్తున సహాయక చర్యలు, మెడికల్ మరియు ఇతర సహాయం చేయడంను చూసి, చాలా సంతోషించాను. జమాఅత్ వారు ప్పేరూ చచీ ప్రాంతములో ఒక పునరావస కేంద్రాన్ని ఏర్పటు చేశారు. అక్కడి రోగులకు, ఆపదలో ఉన్నవారికి అన్ని విధాలుగా సహాయంను అందజేశారు. అహ్మదీయ యువకుల సహాయక బృంధాలు, మందులు, దుస్తువులు, ఇతర ఆహార సామాగ్రిని తీసుకవెళ్ళి వరద ప్రభావిత గ్రామాల్లో పంపిణి చేయుచున్నారు. బేట్ ప్రాంత వరద బాధితులకు ఖాదియాన్ అహ్మదీయులు చాలా అంకీత భావంతో, సేవా దృక్పథంతో ఎంతో సమాయాన్ని అందించారని తెల్పుచూ నేను సంతోషిస్తున్నాను. ”

(అఖ్బారే బదర్ 14-11-1955,పుట 8).

1990సం॥ ఇరాన్‌లో ఒక భారి భూకంపం సంభవించింది. ఫలితముగా వేలాది మంది మృత్యువాత పడ్డారు. ఆ విపత్తు సమయంలో అహ్మదియ్య జమాఅత్ ఇరాన్ ప్రభుత్వానికి రెండు లక్షల ఇరవై వేల రూపాయలను విరాళంగా అందించింది. ఇందుకు డిల్లిలోని ఇరాన్ రాయబారి ఈ విధముగా కృతజ్ఞతలు తెల్పినారు.

“ భూకంప భాదితులకు అహ్మదియ్య జమాఅత్ అందించిన సేవలకు వారికి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాను. మా కృతజ్ఞతను జమాఅత్ నాయకత్వానికి, సభ్యులకు చేరవేయుము. ”

(అఖ్బారే బదర్ 23-11-2000)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌ురాబే రహ్మాహుల్లాహ్ తాలా దేశ విభజన నాటి పరిస్థితులను గూర్చి వివరిస్తూ ఇట్లు తెల్పిరి:

“ నాకు గుర్తున్న విషయం ఏమిటనగా, దేశ విభజన జరిగిన తరువాత ఖాదియాన్‌లో ఆశ్రయం పొందిన శరనార్థులకు నిరాటకంగా ఆహారం అందుతుండేది. భయానక పరిస్థితులు కనిపిస్తున్నందు వలన హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) పరిస్థితుల్ని గమనించి ముందుచూపుతో జల్సా సాలాన అవసరాలకు మించి గోదుమలను ప్రోగుచేశారు. కావున అల్లాహ్ తాలా దయతో అక్కడ ఒక్క ముసల్మానుడిని కూడ ఆకలితో చావ నివ్వలేదు. అవసారార్థులకే ప్రాధాన్యత నిస్తూ అమూల్య కట్నపు బట్టలను కూడ వారిలోనే పంచిపెట్టారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సలీస్ (ర) స్వయముగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ వారి శ్రీమతి అమూల్యమైన దుస్తువులను కూడ పంచి పెట్టారు. హజ్రత్ భేగం సాహేబా గారు మాలేరుకోట్ల నవాబ్ గారి వంశానికి చెందిన వారైనందున ఆ వస్త్రాలుఎంతో విలువైనవి, మరియు వంశ పారంపర్యంగా వస్తున్నందున అవి ఎక్కడ పాడైపోతాయేనని వారు కూడ సరిగా ధరించేవారు కాదు. కాని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ (ర) అందరి కన్న ముందు తమ ఇంట్లో గల ఇనుప పెట్టెను తెచ్చి ఆ నిరుపేదలకు వారి ఊహకందని విలువైన వస్త్రాలను నిమిషాల్లో పంచిపెట్టారు. తీసుకున్న వారందరు అహ్మదియేతర ముసల్మానులే. ఆ తరువాత ఇంట్లో ఉన్న ఇనుప పెట్టెలను తెరచి ఉన్నవన్నియు ఆపదలో ఉన్న అహ్మదియేతర ముసల్మాను సోదరులలో పంచిపెట్టినారు. కావున నేను ఖాదియాన్ నుండి చివరిగా బయలు దేరాను. అప్పటికే నా వద్ద కేవలం ఒక దుమ్ము పట్టిన సంచి మాత్రమే మిగిలి ఉన్నది. అందులో ఒక జత బట్టలు మాత్రమే ఉన్నాయి. ఏమి తీసుకరాలేక కాదు, మా ఇండ్లు అన్నియు ఖాళి అయిపోయాయి. ఉన్నవన్ని పంచి పెట్టారు.

ఎందుకనగా శరణార్థులను అల్లరి మూకలు పూర్తిగా దోచుకున్నారు, వారిని ఏమి లేని వారిని చేశారు. కావున ఈ దిక్కు మొక్కు లేని వారిని పోషించే భాధ్యతను ఖాదియాన్ వాసులు తీసుకున్నారు. ముఖ్యముగా నిత్యవసరాలు భారమైన అట్టి సమయంలో ఇంత మంది ప్రజల ఆహార, నివాస ఏర్పాట్లు చేయడం సామాన్యమైన విషయం కాదు. కావున ఈ ఊహించని అతిథులు, ప్రభుత్వం వారిని ఉద్దేశపూర్వకంగా అలా చేయకూడదని ఆపేంత వరకు వారు ఖాదియాన్ పోషణలోనే ఉన్నారు. ”

“జమీన్దార్ ” వార్త పత్రిక ఇలా పేర్కొన్నది. బటాల శరాణార్థుల పరిస్థితి చాలా ధీనముగా ఉన్నది. తల దాచుకోవడానికి ఏ శరణాలయం లేదు. తినడానికి ఆహారము లేదు. అల్లరి మూకలు చెలరేగుతున్నాయి. ఆభరణాలను, సామాగ్రిని దోచుకుంటున్నారు, అంతేగాకా స్త్రీల గౌరవ మర్యాదలను మంటలలో కలుపుచున్నారు. శ్రీ హరి గోవింద్ పూరలో మరో పుణరావాస కేంద్రము గలదు. అక్కడి పరిస్థితులు కూడ బటాల కంటే మేరుగ్గా ఏమి లేవు. మూడో పునరావాస కేంద్రం ఖాదియాన్‌లో గలదు. మిర్జాయాలు ముసల్మానులకు చేసిన సేవలకు వారు కృతజ్ఞతలకు అర్హులు అనుటలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పుడు అహ్మదీయుల ఇళ్ళలో వేలాది మంది శరణార్థులు భోజనాలు చేస్తున్నారు. అయినా ఖాదియాన్ ముసల్మానులు రేషన్ కోసం ప్రభుత్వానికి ఎలాంటి అర్జి పెట్టుకోలేదు. ”

(జమీన్దార్ 16 అక్టోబర్ 1947, ఖుత్బాతే తాహిర్ సంపుటి 4, పుట 187)

గుర్ధాస్ పూర్ ప్రధాన వైద్యాధికారి గౌ॥ వి.కే గుప్తా గారు 29 ఫిబ్రవరి1968న ఖాదియాన్‌లో పర్యటిస్తూ అహ్మదియ్య


**అహ్మదియ్య జమాఅత్ సభ్యులందలందరికి**
**123వ జల్సా సాలాన ఖాదియాన్**
**“ శుభాకాంక్షాలు ”**

దుఆలు కోరు వారు:

ముహమ్మద్ నజీర్ అహ్మద్, జిల్లా అధ్యక్షులు
వరంగల్ & కరీంనగర్, (తెలంగాణ).



**అహ్మదియ్య జమాఅత్ సభ్యులందలందరికి**
**123వ జల్సా సాలాన ఖాదియాన్**
**“ శుభాకాంక్షాలు ”**

దుఆలు కోరు వారు:

షేక్ మహబూబ్, జిల్లా అధ్యక్షులు ఖమ్మం,
(తెలంగాణ).

ఆసుపత్రిని సందర్శించారు. సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్ ఉద్యోగుల జీతాలు, మందుల ఖర్చులను అన్నింటిని భరిస్తూ, రోగులకు సాధారణ చికిత్స అందిస్తామని తెల్పినారు. మరియు జనవరి 1948 నుండి 1967 మధ్య కాలంలో 370978 మంది ముసల్మానులకు, 273790 మంది ముస్లిమేతరులకు చికిత్స అందించాము. డా॥ వి.కే గుప్తా గారు ఆసుపత్రి విభాగాలన్నంటిని పూర్తిగా పరిశీలించి ఉద్యోగులు 19 సంవత్సారల నుండి మత, వర్గ, వర్ణ భేధాభిప్రాయాలు లేకుండా మానవసేవ చేస్తున్నందున సంతృప్తిని వ్యక్త పర్చారు. మరియు సందర్శకుల పుస్తకములో తన అభిప్రాయమును ఆంగ్లములో ఇలా పేర్కొన్నారు. దాని తెలుగు అనువాదం ఇలా గలదు.

"ఆసుపత్రిని సందర్శించాము. అది ముసల్మానులలో, ముస్లిమేతరులలో ఒకే రకమైన అద్భుత ఆమోదమును పొందింది. " ఆరోజులలో డా॥ గులాం రబ్బాని గారు ఆసుపత్రి పర్యవేక్షకునిగా భాధ్యతలు నిర్వహిస్తుండేవారు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 4, పుట 761)

✯ 2016 సెరాలేవన్ జల్సా సాలాన లో ఆ దేశ డిప్యూటి చైర్మెన్ ఆఫ్ నేష్నల్ కౌన్సిల్ ఆఫ్ పారామౌంట్ పాల్గొని తన ఉపన్యాసంలో జమాఅత్ యొక్క విద్య, వైద్య, ధార్మిక రంగాల్లో అందిస్తున్న సేవలకు సంతృప్తిని వ్యక్త పర్చిరి. వారు క్రైస్తవులైనను వార్షిక మహా సభ శుభములు మరియు అహ్మదియ్య సత్యానికి ప్రభావితులై వారు ఆ సభలోనే ఇస్లాంను స్వీకరిస్తున్నాని ప్రకటించినారు. అల్ హంద్ లిల్లాహ్ అలా జాలిక్.

✯ అహ్మదియేతరుల ప్రధాన ఇమాం బి.వో డిస్ట్రిక్ట్ అల్‌హాజి ముస్తఫా కోకా తన ప్రసంగంలో ఈ విధముగా అన్నారు. అహ్మదియ్య జమాఅత్ చాలా సుదీర్ఘకాలం నుండి కేవలం విద్యా రంగంలో సేవలందించడమే గాక జాతి, దేశాభివృద్ధి కోసము కూడ రాత్రింభవళ్ళు కృషి చేస్తున్నది. అహ్మదియ్య జమాఅత్ ఈ ప్రయత్నాల పై నేను సంతృప్తిని వ్యక్తం చేస్తున్నాను.

✯ సెరాల్యాన్ ముస్లిం కాంగ్రెస్ సెక్రటరి జనరల్ అల్ హాజీ ప్రొఫెసర్ ఎ.బి. కరీంతన అభిప్రాయమును వ్యక్తపరుస్తూ, ఈ విధముగా తెల్పినారు. సెరాల్యాన్‌లో విద్యా, వైద్య రంగాలలో అహ్మదియ్య ముస్లిం జమాఅత్ చేసిన సేవలు మర్చిపోలేనివి. వారింకా ఇలా అన్నారు. ఈ జల్సాలో క్రైస్తవులు మరియు ముసల్మానులు పాల్గొనడం నిజముగా సెరాల్యాన్ మరియు అహ్మదియ్య జమాఅత్ మత సామరస్యానికి నిదర్శనము.

✯ సెరాలేవన్ దేశాధ్యక్షుడు డా॥ హాన్ ఎమెస్ట్ బై కోరమా గారు తన ప్రసంగంలో ఇలా తెల్పినారు. "అహ్మదియ్య జమాఅత్ సెరాలేవన్ సేవలను తామంతా అన్ని విధాలుగా గౌరవిస్తున్నాము. అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ప్రజలకు సమాజంలో శాంతియుతముగా జీవించడం నేర్పించింది. ఇస్లాం శాంతి సందేశము, సోదరభావం మరియు ఉపకార స్ఫూర్తి ఆచరణాత్మక రూపం మనకు అహ్మదియ్య జమాఅత్ దేశ వ్యాప్త సేవల్లో కనిపిస్తుంది....... నేను ఈ సందర్భముగా ఎబోలా వ్యాధి కాలంలో అహ్మదియ్య జమాఅత్ చేసిన సేవలకు కూడ కృతజ్ఞతలు తెల్పుచున్నాను. అహ్మదియ్య జమాఅత్ "హ్యూమానిటి ఫస్ట్ " కు ఆచరణ రూపాన్ని ఉదాహరణగా చూపింది. "

(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 11 నవంబర్ 2016, పుట 16)

కొన్ని సంవత్సారాల క్రితం హైటిలో పెద్ద భూకంపం సంభవించింది. ఈ సందర్భముగా అహ్మదియ్య జమాఅత్‌కు ఆపదలో ఉన్న వారికి విశేష సేవలందించే భాగ్యం లభించింది. అల్ హందులిల్లాహ్. 2015వ సం॥లో బెనీన్‌లో నిర్వహించిన జల్సా సాలానా (వార్షిక మహా సభ) లో హైటి రాయబారి పాల్గొని ఇలా తెల్పినారు. అహ్మదియ్య జమాఅత్ మాకు చాలా సేవ చేసింది. కావున నేను జమాఅత్ సేవలను ప్రశంసిస్తున్నాను.

(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ ఏప్రిల్ 1, 2016)

✯ గౌ॥ పెసెటా స్యాయ్ లోతులింగ్ (నీతి శాస్త్ర, సంఘాల మంత్రివర్యులు) ఈ విధముగా తన అభిప్రాయమును తెల్పినారు: " నేను అహ్మదియ్య ఖిలాఫత్ శాంతి సందేశాలను ప్రశించించ దలిచాను. మీరు అంతర్జాతీయ్య స్థాయిలో మానవ హక్కుల పునరుద్దరణ మరియు అల్ప సంఖ్యాకుల, మహిళల హక్కులను గూర్చి మాట్లాడడం ఖచ్చితముగా సంతోషించదగిన విషయం. నిశ్చయముగా అహ్మదియ్య ఖిలాఫత్ శాంతి, పరమత సహనం మరియు ప్రేమాభిమాన హితోపదేశాలు చేస్తున్నది."

(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 22 ఏప్రిల్ 2016).

కేన్యా కోసూమూ ప్రాంతంలో " **మస్జిద్ మన్సూర్** " ప్రారంభోత్సవ కార్యక్రమములో మాజి చైర్మన్ సి.డి.ఎఫ్ హోలో గౌరవనీయ ఎడ్విన్ అచుయాన్ గారు (ప్రస్థుతం మాజి వైద్య సేవా మంత్రిగాను మరియు ఈ ప్రాంతం నుండే ఎన్నికైన సెనిటర్ హంరబుల్ (గౌరవనీయులైన) ప్రొఫెసర్ అయూంగ్ గారు (సెక్రట్రీగాను పని చేస్తున్నారు.) తమ అభిప్రాయమును వ్యక్త పర్చుతూ ఇలా తెల్పిరి: " అహ్మదియ్య జమాఅత్ ఎలాంటి తారతమ్యం లేకుండా ప్రజలకు సేవ చేస్తున్న విషయం నాకు స్వయముగా తెలుసు. జమాఅత్ ఈ ప్రాంతంలోని విద్యార్థుల సహాయం మరియు పేద, అనాథల, అవసరార్థుల సేవలో అందరి కంటే ముందున్నది. ఈ ప్రాంతంలో రక్షిత మంచి నీటిని

**అహ్మదియ్య జమాఅత్ సభ్యుందలందరికి**
**123వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**
**దుఆలు కోరు వారు:**
**యాకూబ్ పాషా, అహ్మదియ్య యువజన నాయకులు, జిల్లా కృష్ణా, (ఆంధ్ర ప్రదేశ్).**

**అహ్మదియ్య జమాఅత్ సభ్యుందలందరికి**
**123వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**
**దుఆలు కోరు వారు:**
**షేక్ ఇస్మాయిల్,అహ్మదియ్య యువజన నాయకులు, జిల్లా ఖమ్మం & నల్గొండ ,(తెలంగాణ).**

అందించేందుకు జమాఅత్ వివిధ ప్రాంతాలలో భావులు త్రవ్వించుటయే గాకా, నీటి కుళాయిలను కూడ ఏర్పాటు చేసింది. ఇవన్ని జమాఅత్ యొక్క **"అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు"** అనే నినాదానికి నిదర్శనం. అహ్మదియ్య జమాఅత్ ఇక ముందు కూడ ఇటువంటి సేవల పరంపరను కొనసాగిస్తుందని నేను ఆశిస్తునాన్నను. "

(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 12-8-2016).

★ బెనీన్ దేశాధ్యక్షులు గౌరవనీయులైన థామస్ యాయి బోని తన మిత్రులు, మంత్రులతో అధ్యక్ష భవన, అధ్యక్ష లాంజ్‌లో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్‌ను సందర్శించుటకు వచ్చిన అధ్యక్షుల వారు ఇలా అన్నారు: " మీ సేవలు చాలా అమూల్యమైనవి, ఇది చాలా పెద్ద ఘనకార్యము. మీరు మాతో పాటు మా జాతి సేవలో పాల్గొంటున్నందుకు నేను కూడ మీకు కృతజ్ఞుడిని. "

(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 12-6, జూన్-2008)

నవాయే వఖ్త్ లాహోర్ వార్త పత్రిక 17 జూన్ 1969 లో **"ప్రాణకోటి సేవల అద్భుత ప్రదర్శణ "** అనే శీర్షికలో ఇలా పేర్కొన్నారు. " నిన్న రబ్వా మరియు చిన్యూట్ మధ్యలో రైలు ఇంజన్ పట్టాలు తప్పడం వలన రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక రైళ్లను రబ్వా స్టేషన్‌లోనే ఆపవలసి వచ్చింది. రబ్వాకు చెందిన చిన్న పిల్లలు, యువకులు ఒక జట్టుగా మిట్ట మధ్యాహ్నం మండుటెండలో ప్రయాణికులకు చల్లని మంచి నీటిని మరియు ఆహారాన్ని రైళ్లలో ఉన్నా ప్రయాణికులకు పంపిణి చేశారు. ఇక్కడ ముఖ్యముగా తెలుపవలసిన విషయమేమనగా, ఈ మానవ సేవా దృక్పథాన్ని చూపే పిల్లలు మరియు యువకులు స్వయముగా ఆకలి దప్పికలతో ఉన్నారు. వారి ఈ సేవలకై ఎలాంటి రుసుము అడగలేదు. ఇచ్చినా తీసుకోలేదు. వారు సుమారు 6 వేల మంది ప్రయాణికులకు మంచి నీటిని మరియు ఆహారాన్ని అందిచారు. "

**(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 25, పుట 82).**

బెనీన్ సామాజిక సంబంధాల మంత్రి వర్యులు గారు ఆరుగురు సభ్యులు గల బృంధంతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్‌ను సందర్శించిరి. ఆ సందర్భమును పురష్కరించుకొని మంత్రిగారు ఇలా తెల్పిరి: " ఇతర సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఈ సంవత్సరం ఈదుల్ అజ్‌హియాను పురష్కరించుకొని అనాథల కొరకు 50 మేకలను పంపించినారు. అదే విధముగా మోనో, కోఫూ రాష్ట్రాలలో సామాన్య ప్రజలకు ఆహారాన్ని అందించుటంతో పాటు ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినందుకు హుజూర్ అన్వర్ గారికి చాలా కృతజ్ఞతలు తెల్పుచున్నాను. "

**(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 13-19 జూన్ 2008, పుట 10)**

నైజీరియా బాల్‌గాన్ గవర్నర్ లేగోస్ రాష్ట్ర ప్రతినిధి అల్ హాజ్ ఇబ్రహీం గారు ఈ విధముగా వ్యాఖ్యానించిరి: " ఖలీఫతుల్ మసీహ్ ఇక్కడ ఇస్లామిక్ సెంటర్‌ను ప్రారంభించినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. ఇది మంచిని సరైన దిశలో నడిపించుటకు, ఇస్లాంను వ్యాపింప జేయుటకు ఎంతో సహాయకారిగా ఉపయోగపడుతుంది. అహ్మదియ్య జమాఅత్ విద్యా ప్రణాళికలైనా లేదా వ్యవస్థీకృత ప్రణాళికలైన అన్ని మానవ జాతి కొరకు సహాయకారులని ఋజువు అవుచున్నవి. కావున నేను అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి అభినందనలు తెల్పుచున్నాను."

**( అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ , 20-26 జూన్ 2008, పుట 11)**

యూరోపియన్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బెరూన్స్ ఇమాల్ క్లస్ను వంద సంవత్సర ఖిలాఫత్ జూబ్లీ ఉత్సావాలకు శుభాకాంక్షాలు తెల్పుచూ ఇలా అన్నారు: "అహ్మదియ్య జమాఅత్ ప్రపంచ మంతటా ఐక్యమత్యం, శాంతి, మానవజాతి సేవ కొరకు చాలా అద్భుతమైన కార్యక్రమాలను చేపట్టుతుంది. ఈ విషయంలో బ్రిటన్ ప్రభుత్వం కూడ మీతోనే ఉన్నదని తెల్పుచున్నాను."

**(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 15-21, 08, 2008).**

ట్రేనిడాడ్ మరియు టోబాగో అధ్యక్షులు తమ సందేశంలో ఇలా తెల్పినారు: "వంద సంవత్సరాల కాలం చాలా సుదీర్ఘమైనది. ఏదైన ఒక జమాఅత్ సేవలను పరిశీలించెందుకు ఈ కాలం సరిపోతుంది. మరియు ఈ వ్యవధిలో అహ్మదియ్య జమాఅత్ మానవ సేవలు ప్రశంసించదగినవి. అహ్మదియ్య జమాఅత్ నినాదం " అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు" ప్రపంచ వ్యాప్తముగా ఆమోదార్హతలను పొందింది. "

**(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 5- 11 డిసెంబర్ 2008 పుట 2).**

లైబీరియా పర్యాటక, సమాచార శాఖ మంత్రి గౌ॥ వేజ్లి మోము జాన్సన్ లైబీరియా ప్రభుత్వ ప్రతినిధిగా 2008 యు.కే వార్షిక మహా సభ సందర్భంలో ఆ దేశ అధ్యక్షుని మరియు ప్రజల తరుపున "సలాం" ను శాంతిని కాంక్షిస్తూ, ఈ విధముగా తెల్పినారు: " లైబీరియా అహ్మదియ్య మిషన్ దేశమంతట శాంతి సందేశాన్ని చాలా విజయవంతముగా వ్యాపింపజేస్తుంది. లైబీరియాకు శాంతి, పరమత సహనాన్ని పాటిస్తూ, పేదరికాన్ని దూరం చేయవలసిన

**అహ్మదియ్య జమాఅత్ సభ్యుందలందరికి**
**123వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**

**దుఆలు కోరు వారు:**

**ముహమ్మద్ ఫహీమొద్దీన్, ముబల్లిఘ్ ఇంచార్జ్ ,**
**జిల్లా వరంగల్, కరీంనగర్ (తెలంగాణ).**

**అహ్మదియ్య జమాఅత్ సభ్యుందలందరికి**
**123వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**

**దుఆలు కోరు వారు:**

**ముహమ్మద్ సిరాజ్ అహ్మద్,**
**జిల్లా ఇంచార్జ్ పశ్చిమ గోదావరి,(ఆంధ్ర ప్రదేశ్).**

అవసరం ఎంతైన గలదు. ఇందుకై అహ్మదియ్య జమాఅత్ ప్రభుత్వానికి, ప్రజలకు పూర్తిగా సహకరిస్తున్నది. ......... లైబీరియా దేశం అహ్మదియ్య జమాఅత్ సహకారం వలన అభివృద్ధి దిశలో పయణిస్తున్నది. ”

**(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 26 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 2, 2008 వరకు పుట 2)**

పంజాబ్ మాజి మంత్రి నత్తాసింగ్ దాలమ్ గుజరాత్‌లో భూకంపం సంభవించినప్పుడు ఖాదియాన్ నుండి పునరావాస సామాగ్రిని రవాణా చేస్తూ ఇలా అన్నారు: “ ఆపదలో ఉన్న మానవ జాతికి సేవ చేయటం ప్రపంచములో అన్నిటి కన్న ఉన్నతమైన సత్కార్యం. రోగులకు మరియు అవసరార్థులకు సేవ చేయడం చాలా గొప్ప విషయం. అలాగే ప్రపంచ ధర్మాలన్ని మానవసేవ మరియు పరస్పర ప్రేమను బోధిస్తున్నాయి.” శ్రీ దాలమ్ గారు అహ్మదియ్య జమాఅత్ సామాజిక సేవలను ప్రశంసిస్తూ ఇలా వాఖ్యానించారు. ఈ జమాఅత్ దేశంలో విద్యా, వైద్య రంగాలలో విశేష సేవలందిచుటయే గాకా దేశంలో ఎక్కడ, ఏ రకంగా ప్రకృతి విపత్తు సంభవించినా, ఆపదలో ఉన్న ప్రజలని ఆదుకొని మానవ సేవ చేయడంలో అందరి కన్న ముందు వరసలో నిలుస్తుంది. మరియు గుజరాత్ భూకంప బాధితులకు మూడు లక్షల యాభై వేల రూపాయల పునరావాస సహాయాన్ని అందించినది.” మరల వారు ఇలా అన్నారు: “గుజరాత్ ముఖ్యమంత్రి సహాయ నిధికి వీరు పెద్ద మొత్తంలో ఋణాన్ని అందించి సహాయం చేశారు. లండన్ మరియు ఇతర దేశాల నుండి వచ్చిన ఈ జమాఅత్ బృంధాలు కూడ ప్రభావిత ప్రాంతాలలో ప్రశంసనీయమైన సేవలందించారు. ”

**(ధైనిక్ జాగరన్ దిన పత్రిక, జలందర్ మార్చి 23, 2001)**

1992 వ సంవత్సరం భారతదేశంలోని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో చెలరేగిన అల్లర్ల సందర్భముగా అహ్మదియ్య జమాఅత్ సేవలను ప్రశంసిస్తూ ఒక వార్త పత్రిక ఇలా ప్రచురించింది.:

“అహ్మదియ్య జమాఅత్ అల్లర్ల బాధితులకు సేవలందించడం కొరకు ఒక రిలీఫ్ కమిటిని ఏర్పాటు చేసింది. అక్కడి నుండి పునరావాస కేంద్రాలకు ఆహార పదార్థాలను, కప్పుకోవడానికి దుప్పట్లను, వంట గిన్నెలను, మందులను పంపిణి చేశారు. ఈ రిలీఫ్ కార్యక్రమాలు నేటికి కొనసాగుచున్నవి. తమ సర్వస్వాన్ని పోగొట్టుకొని వట్టి చేతులతో మిగిలి, తమ ఇళ్ళకు తిరిగి వెళ్లాలనుకునే అనేకులకు అహ్మదియ్య జమాఅత్ కమిటి వారు టికేట్లను కొనిచ్చారు. క్యాంపుల్లోని గర్భవతులను నర్సింగ్ హోమ్‌లో చేర్పించి వారి ఖర్చులను కూడ భరించినారు. అహ్మదియ్య రిలీఫ్ కమిటి మరి కొంత మందికి ఇళ్లను కూడ నిర్మించి ఇవ్వాలని చూస్తున్నది. అందుకై అంచనాలను తయారు చేస్తున్నది. ”

**(హిందుస్తాన్ ఉర్దు దిన పత్రిక జనవరి 24, 1993).**

అహ్మదియ్య జమాఅత్ ప్రపంచ వ్యాప్తముగా ఇస్లాం సత్య ఖిలాఫత్ ఆధ్వర్యంలో ప్రాణకోటికి అద్భుతమైన సేవలందిస్తున్నది. అహ్మదియ్య జమాఅత్ ఎల్లప్పుడు **“ఇన్ అజ్‌రియా ఇల్లా అలా రబ్బిల్ ఆలమీన్”** (అషోహ్రా: 165) అనగా నాకు ప్రతిఫలాన్ని ఇచ్చుట సర్వ లోకాల ప్రభువు బాధ్యత అనే సిద్ధాంతమును దృష్టియందుంచుకొని మానవ సేవ చేస్తుంది. ఇంకా ఇలా ప్రకటించుకొంటుంది. “ **లా నురీదు మిన్ కుం జజాఅన్ వ్వలా షుకూర** ” (అద్దహర్: 10). అనగా ఈ సేవలకై మీ నుండి ఏ ప్రతి ఫలమును ఆశించడం లేదు, ఏ కృతజ్ఞతను కూడ ఆశించడం లేదు.

అల్లాహ్ తాలా జమాఅత్ సభ్యులకు తన బోధనల ప్రకారం అనన్య సామాన్య సేవలు చేసే భాగ్యాన్ని ప్రసాధించుగాకా!. (ఆమీన్) .

## ఇహపరలోకములో క్షేమమును యాచించు దుఆ

హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ జాతి కొరకు ఈ దుఆ చేసిరి.

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْآخِرَةِ إِنَّا هُدْنَا إِلَيْكَ

మా కొరకు ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకు (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము. (అల్ ఆరాఫ్: 157)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజి రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబికులు: హైద్రాబాదాద్

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

**అహ్మదియ్య జమాఅత్ సభ్యుందలందరికి**
**123వ జల్సా సాలాన ఖాదియాన్**
**“ శుభాకాంక్షాలు ”**

దుఆలు కోరు వారు:

**మునవ్వర్ మస్తాన్, జిల్లా ఇంచార్జ్ కృష్ణా, (ఆంధ్ర ప్రదేశ్).**

**అహ్మదియ్య జమాఅత్ సభ్యుందలందరికి**
**123వ జల్సా సాలాన ఖాదియాన్**
**“ శుభాకాంక్షాలు ”**

దుఆలు కోరు వారు:

**ముహమ్మద్ అక్బర్, యువజన నాయకులు, జిల్లా తూర్పు గోదావరి, (ఆంధ్ర ప్రదేశ్).**

# మానవ సేవా మరియు మానవ జాతి పట్ల చూపు సానుభూతిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అమూల్యమైన ఉపదేశములు.

(వ్యాసకర్త: నసీర్ అహ్మద్ ఆరిఫ్, ఖాదియాన్, అనువాదకులు: ముహమ్మద్ అక్బర్ తమ్మడపల్లి.)

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలియజేసినాడు,

"అల్లాహ్‌ను ఆరాధించుము, అతనికి భాగస్వామిగా ఎవరిని చేర్చకుము. తల్లిదండ్రుల పట్లను, బంధు మిత్రుల పట్లను, అనాథల పట్లను, పేదల పట్లను, బంధువులైన పొరుగు వారి పట్ల, బంధువులు కాని పొరుగు వారి పట్లను, మీ సహవాసము నందున్న వారి పట్లను, బాటసారుల పట్లను, మీ అధీనములో ఉన్న వారి పట్లను, మిక్కిలి దయతో ప్రవర్తించుము. నిశ్చియముగా అల్లాహ్ గర్వితుడిని, దాంభికుడిని ఇష్టపడడు. " **(అన్నిసా:37)**

మనము పాటిస్తున్న ఇస్లాం ధర్మము అన్ని విధాలుగా సంపూర్ణమైనది. ఈ మహత్తర ధర్మము బోధనల సారంశమును తెలియపర్చినచో వాటిని అల్లాహ్ హక్కులను, అతని ప్రాణ కోటి హక్కులను చెల్లించుటగా చెప్పుకోవచ్చును. అంతేగాకా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఎంత స్పష్టముగా, సౌందర్య వంతముగా దేవుని దాసుల హక్కులను చెల్లించుమని పేర్కొనిన ఆదేశాలన్నింటిని సమగ్రముగా, సంక్షిప్తముగా పై సూక్తిలోనే అల్లాహ్ తాలా తెలియపర్చాడని మనకు తెలుస్తుంది.

నేటి కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ సులక్షణాలతో, ఆచరణలతో కేవలం మానవ సేవ చేయడమే గాకుండా తమ జీవితమునంతయు మానవ జాతి మనుగడ కొరకు అంకితం చేసిరి. పైగా ఎలాంటి జాతి, మత బేధ, భావాలు లేకుండా ఎల్లవేళల మానవ జాతి సేవలో లీనమైపోయారు. తమను విశ్వసించే వారికి కూడ ఈ బోధనలను అనుసరించవలెనని ఈ విధముగా హితోపదేశం చేసిరి:

"మానవ జాతి పట్ల సానుభూతి చూపవలెను అనునదే మన ముఖ్య సూత్రము. ఒకవేళ మనలో ఒక వ్యక్తి ఒక హైందవుని గృహము కాలిపోవడం చూసి కూడ ఆ మంటలు ఆర్పుటకు త్వరగా వెళ్లనిచో అతడు నా వర్గీయులకు చెందిన వాడు కాదని నేను నిశ్చయముగా తెలుపుచున్నాను. ఒక క్రైస్తవున్ని ఎవరైన హత్య చేస్తుండగా ఒకవేళ నా శిష్యులలో ఒకరు చూసి అతనిని కాపాడుటకు వెళ్లనిచో అతడు నా సమాజంలోని వాడు కాదని నేను మరల నిశ్చయముగా తెల్పుచున్నాను. ...... నేను ప్రమాణ పూర్తిగా నిజము చెప్పుచున్నాను. నాకు ఏ జాతి పట్ల ద్వేషము లేదు. సాధ్యమైనంత వరకు నేను వారి సిద్ధాంతాలలో మార్పును ఆశిస్తున్నాను. ఒకవేళ ఎవరైన నన్ను దూషించినను నేను కేవలం దేవుని ఆస్థానంలోనే పిర్యాదు చేయుదును గాని నేను మరే న్యాయ స్థానమును ఆశ్రయించను. దానికి తోడుగా మానవజాతి పట్ల సానుభూతి చూపడం నా బాధ్యత.

**(సిరాజే మునీర్, రూహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 28)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అహ్మదియ్య పరంపరలో చేరుటకు రూపొందించిన పది బైఅత్ నిబంధనలలో ఒకటి **"మానవ జాతి మనుగడ కోసం పాటుపడుదును"** అని కూడ గలదు. వారు (అ) బైఅత్ నిబంధనలలోని 9వ నిబంధనలో ఈ విధముగా పేర్కొనిరి:

"కేవలం అల్లాహ్ ప్రీతి కోసమే మానవ జాతి పట్ల సానుభూతిని చూపెదను, అంతేగాకా దేవుడు ఇచ్చిన శక్తి సామర్థ్యాలన్నింటిని సాధ్యమైనంత వరకు మానవ జాతికి ప్రయోజనం చేకూర్చుటకు మాత్రమే ఖర్చు చేయుదును".

**(ఇష్తిహార్, తక్మీల్-ఏ- తబ్లీఘ్ జనవరి 12, 1889).**

అదే విధముగా వారు (అ) భారత దేశములో గల రెండు పెద్ద పెద్ద మతాలను అనగా హైందవులను, ముస్లింలను ఉద్దేశించి తమ పుస్తకము పైఘామ్-ఏ-సులహ్ (శాంతి సందేశం) లో ఈ విధముగా తెల్పిరి: ''మనం నిష్కల్మషమైన మనస్సుతో, సత్సంకల్పముతో పరస్పరం సోదరుల వలె మెలుగ వలెను. అంతేగాకా ధార్మిక, ప్రాపంచిక కష్ట సుఖాలలో ఒకరికొకరం సానుభూతితో సహకరించు కోవలెను. ఇతరులను తమ శరీర భాగాలుగా భావించి పరస్పరం సానుభూతి చూపించుకోవలెను. ఓ దేశ ప్రజలారా! సానుభూతిని బోధించని ఏ ధర్మము కూడ ధర్మమనిపించుకోదు. సానుభూతి స్వభావం లేని వ్యక్తి మానవుడే కాదు."

**(పైఘామ్-ఏ-సులాహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 439)**

ప్రాణుల పట్ల సానుభూతి చూపడంలో మన ప్రియతమ నాయకులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరి కన్న ముందు ఉండేవారు. వారిని గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలుపెను. **లఖద్ జాఅకుం రసూలున్ మిన్ అన్ ఫుసికుం అజీజున్ అలైహి మా అనిత్తుం హరీసున్ అలైకుం బిల్ మోమినీన ర ఊఫున్ రహీం.** ( సురహ్ తోబా: సూక్తి 128).

అనగా నిశ్చయముగా మీలో నుండే మీ వద్దకు ఒక ప్రవక్త వచ్చాడు. మీరు పడే ఇబ్బందులను చూసినచో అతనికి బాధ కల్గును. అతడు మీ శ్రేయస్సును ఆశిస్తున్నాడు. విశ్వాసుల కొరకు అపార దయామయుడు. పరమ కారుణ్య మూర్తి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సానుభూతిని సుగుణమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. "ఒక వ్యక్తి దేవుని అనుగ్రహంనకు అనుగుణముగా నడుచుకున్నప్పుడు మాత్రమే అతనికి ఆకర్షించు గుణమును, విశ్వాస పటిష్టతయును ఇవ్వబడుతాయి. తద్వార ఆ వ్యక్తి దైవ

శక్తికి మారు పేరుగా నిలుస్తాడు. ఆ తరువాత మానవుల పట్ల సానుభూతి చూపుతూ, వారి శ్రేయస్సు కోసం పరితపించును. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయంలో ప్రవక్తలందరి కన్న అధికముగా పరితపించె వారు. అందుకోసమే వారు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజల బాధలను చూసి తల్లడిల్లిపోయే వారు. "

**(అల్ హఖం, జులై 24, 1902)**

సానుభూతి లక్షణం ను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కొన్ని ఉపదేశములను నేను మీ ముందు ప్రవేశపెట్టెదను. వారు (అ) ఇట్లు తెల్పిరి: "ఈ విషయంలో నా స్థితి ఎలా ఉండుననగా, ఒకవేళ ఎవరైన బాధతో తల్లడిల్లుచున్నచో ఆ సమయంలో నేను నమాజ్ సల్పుచున్నను, వారి ఆవేదన నాకు వినిపించినచో నా ద్వార వారికి ప్రయోజనం చేకూరునని తెలిసినచో నేను ఆ నమాజ్‌ను నిలిపి వేసి అతనికి సహాయాన్ని అందించేదను. పైగా సాధ్యమైనంత వరకు అతని పట్ల సానుభూతి చూపెదను. ఒక సోదరుడు బాధలో ఉన్నప్పుడు అతనికి సహాయం అందించక పోవడం నిజముగా శోచనియం. ఒకవేళ అతని కోసం నీవు ఏ సహాయం చేయకున్నచో చివరికి అతని కోసం దుఆ అయినా చేయుము. మన వారి విషయంలోనే గాకా పొరుగువారి పట్ల, హైందవుల పట్ల కూడ సులక్షణాలతో వ్యవహరించుము. వారి పట్ల సానుభూతి కనబర్చుము. ఏ మాత్రం నిర్లక్ష్య ధోరణి వహించకూడదు. "

**(మల్ఫూజాత్, సంపుటి 1, పుట 305,)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లనిరి:

" ఈ సులక్షణాలే మన ప్రగతికి సోపానం. నా దృష్టిలో దాసుల హక్కులను చెల్లించు ఈ అంశవే దైవ హక్కులు చెల్లించుటలో దృఢత్వమునిచ్చును. మానవ సమాజంతో సులక్షణంగా నడుచుకునే వ్యక్తి విశ్వాసాన్ని, అల్లాహ్ తాలా ఎన్నడు వృథా చేయడు. మానవుడు దేవుని ప్రసన్నత కోసం ఒక సత్కార్యము చేసినప్పుడు, తన బలహీన సోదరునికి సహాయమును అందించినప్పుడు, అతనిలో గల స్వచ్ఛత వలన అతని విశ్వాసం మిక్కిలి పటిష్టతకు చేరును. కాని కేవలం ప్రదర్శనల కోసం, పొగడ్తల కోసం ఉత్తమముగా వ్యవహరించినచో ఆ వ్యవహారము దైవ ప్రీతిని పొందలేదు. వారిలో స్వచ్ఛత లేనందున ఆ కార్యము వారికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చదు. ఈ విధముగా అనేక మంది సత్రాలను నిర్మించుతారు, కాని వాటి వెనుక గల ఉద్దేశం కేవలం తమను తాము కీర్తింప జేసుకోవడమై యుండును. ఒకవేళ మానవుడు అల్లాహ్ తాలా ప్రీతి కోసం ఎంత చిన్నటి సత్కార్యము చేసినను అల్లాహ్ తాలా ఆ సత్కార్యమును వృథా చేయడు. పైగా అందుకు తగిన ప్రతిఫలమును కూడ అందించును. నేను తజ్కిరతుల్ ఔలియాలో ఒక విషయమును చదివినాను. ఒక అనుభవ శాలి ఆ విషయమును ఇలా వివరించెను: ఒకసారి భారి వర్షం కురిసింది. ఆ భారి వర్షం కారణంగా చాలా రోజుల వరకు వర్షం కురుస్తూనే ఉన్నది. ఆ వర్షపు రోజులలో నేను ఒక 80 సంవత్సరాల వృద్ధుడిని పిచ్చుకలకు మిద్దేపై గింజలు వేస్తుండగా చుసాను. అవిశ్వాసుల సత్కార్యములు వృథా అయిపోవును అనె ఆలోచనలతో నీవు చేస్తున్న ఈ పని వలన నీకు ఏం ప్రయోజనం కల్గుతుంది? అని అతనిని ప్రశ్నించాను. అందుకు ఆ వృద్ధుడు తప్పకుండా ఫలితము లభించును అని సమాధానం ఇచ్చెను. మరల ఆ అనుభవ శాలియే మరల ఈ విషయమును తెలియజేసెను. ఒకసారి నేను హజ్ యాత్రకు వెళ్ళినప్పుడు అతడు ఆ వృద్ధుడిని ఖాన కాబా చుట్టు ప్రదర్శనలు చేయడమును చూసాను. నన్ను గుర్తు పట్టిన ఆ వృద్ధుడు నా పలకరింపు కన్న ముందే నన్ను పలకరిస్తూ, చూడు ఆ గింజల ప్రతిఫలం నేడు నాకు దక్కినదా లేదా? అని నన్ను ప్రశ్నించెను. అనగా ఆ గింజలే నన్ను ఇస్లాంను స్వీకరించునట్లు చేసినవి. " అని అర్థం.

**( మల్ఫూజాత్ సంపుటి 4, పుట 216).**

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి:

"నేను మీకు చేయు హితబోధ ఏమనగా, చెడు నుండి దూరముండుము. మానవుల పట్ల సానుభూతిని చూపుము. మీ హృదయాలలో గల కపటములను, కుట్రలను శుభ్రం చేసుకొనుము. ఫలితముగా మీరు దేవదూతలుగా పరివర్తనం చెందెదరు. మానవుల పట్ల కనికరం బోధించని ధర్మము ఎంతో నీచమైనది, అపవిత్రమైనది. మనస్పర్థపు ముళ్ళలతో కూడిన మార్గము ఎంతో ఘోరమైనది. కావున నాతో అనుబంధీకులైన మీరు అలా ఉండకూడదు. ధర్మము వలన ఏం ప్రయోజనం చేకూరుతుందని మీరు ఆలోచించండి ?. ధర్మమనగా కేవలం మీరు ప్రజలను హింసించడమేనా?. అలా కాదు. వాస్తవానికి ధర్మమనగా దైవత్వపు జీవితమును పొందడం. దైవగుణాలను తమలో అలవర్చుకున్న మానవునికి తప్ప మరెవరికి నేడు ఆ జీవితం లభించదు, ఇక ముందు కూడ లభించదు. పరలోకంలో కరుణించబడుటకై ఇహలోకములో దైవప్రీతిని ఆశిస్తూ అందరిపై కనికరంను చూపుము. రమ్ము !, నేను మీకోక మార్గమును చూపెదను. ఫలితముగా అన్ని కాంతుల కన్న మీ తేజస్సు అధికముగా ప్రకాశించును. ఆ మార్గమేమనగా నీవు హేయమైన కపటములను, వైరములను వదిలివేయుము. మానవ జాతి పట్ల ప్రగాఢ సానుభూతిని చూపుము. "

**( గవర్నమెంట్ అంగ్రేజి ఔర్ జిహాద్, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 14)**

మరొక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

" అనేకులలో తమ సోదరుల పట్ల ఎలాంటి సానుభూతి లేకపోవడమును నేను చూస్తున్నాను. ఒక సోదరుడు ఆకలితో అలమటించిన కూడ పట్టించుకునే నాధుడే లేడు. అతని అవసరంను తీర్చుటకు ఏదేని ప్రయత్నం చేయువారు ఒక్కరు లేరు. ఒకవేళ అతడు ఏదేని సమస్యలలో చిక్కుకున్నచో అతనికి ఆర్థిక సహాయమును అందించి అతనికి చేయూత నివ్వాలనే ఆలోచనలు కూడ ఎవరికి కలగడం లేదు. హదీస్ షరీఫ్‌లో పొరుగు వారి హక్కులను నెరవేర్చుతూ, వారి పట్ల సానుభూతి చూపమని బోధించడమైనది. ఒకవేళ మీరు మాంసమును వండినచో చారును అధికముగా పెట్టి అందులో నుండి పొరుగు వారికి కూడ కొంత

పంపగలరని ఆదేశించడమైనది. కాని నేడు కేవలం తమ ఆకలినే చూసుకుంటున్నారు. ఇతరులను గూర్చి ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. పొరుగు వారనగా కేవలం మన ఇంటి ప్రక్కన ఉన్నవారని అర్థం కాదు. వందల మైళ్ళ దూరంలో ఉన్న మీ సోదరులు కూడ మీ పొరుగు వారే అనబడుదురు.

**(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 215)**

మానవ సమాజం పట్ల వారి హృదయంలో గల అమితమైన అభిమానములకు ఉదాహరణ మరెక్కడ లభించదు. వారు (అ) తమ అభిమానాన్ని ఈ విధముగా వ్యక్తపర్చిరి: " ప్రపంచములో నాకు ఎవరితోను శత్రుత్వం లేదు. నేను మానవ జాతిని ఒక తల్లి తన బిడ్డను ప్రేమించినంతగా, అంతకన్న ఎక్కువగా ప్రేమిస్తున్నాను. నేను కేవలం సత్యాన్ని కనుమరుగు చేసే అసత్య సిద్ధాంతాలను వ్యతిరేకిస్తున్నాను. మానవ జాతి పట్ల సానుభూతి చూపడం నా బాధ్యత. అసత్యము, అన్యారాధన, దౌర్జన్యం, దుశ్చర్యలు, అన్యాయం, అమర్యాదతో ప్రవర్తించడం వంటి వాటిని దూరం చేయడం నా కర్తవ్యం. "

**(అర్బయీన్ , రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 344)**

మరల వారు ఇలా ఉపదేశించిరి: " ఈ కారణం చేతనే అల్లాహ్ తాలా సూరహ్ ఫాతిహ్‌ను నేర్పినాడు. ఇందులో తన ప్రథమ లక్షణమైన **రబ్బుల్ ఆలమీన్** (సకల లోకాల సంరక్షకుడు) అన్నింటికన్న ముందుగా ప్రస్తావించెను. ఈ లక్షణములో సకల ప్రాణ కోటిలన్ని ఇమిడి ఉన్నవి. కావున ఒక విశ్వాసి సానుభూతి కూడ అందుకు తగిన స్థాయిలో విస్తృతముగా ఉండాలి. ఫలితముగా అన్ని రకాల పశు, పక్షాదులు, సర్వ ప్రాణకోటి వారి సానుభూతిని పొందును. ఆ తదుపరి రహ్మాన్ అనే లక్షణమును ప్రస్తావించెను. అనగా సకల ప్రాణకోటి పట్ల ప్రత్యేకమైన సానుభూతిని చూపవలెనని ఈ లక్షణము ద్వారా మనకు ఒక పాఠమును నేర్పడం జరిగింది. ఆ తరువాత ప్రస్తావించిన రహీం అనే లక్షణములో విచక్షణ రహితముగా మానవజాతి పట్ల సానుభూతి చూపాలి అనే పాఠంను నేర్పడం జరిగింది. మొత్తానికి అల్లాహ్ తాలా సూరహ్ ఫాతిహ్‌లో ప్రస్తావించిన లక్షణాలన్నింటిని తన సుగుణాలుగా పేర్కొనుచు వాటిని తన దాసులు కూడ అలవర్చు కోవాలని సూచించాడు. అనగా ఒక వ్యక్తి సౌభాగ్యాలతో, సిరి సంపదలతో తులతూగుచున్నచో తన తోటి వారికి సాధ్యమైనంత వరకు సహాయంను అందించుటకు ప్రయత్నించాలి. ఎదుటి వారు తమ బంధుమిత్రులే గాని, మరెవరైన గాని అతని పట్ల విముఖతను చూపకూడదు. వారి పట్ల అపరిచితుల వలే వ్యవహరించకూడదు. మీ పై వారికి గల హక్కులను మీరు తప్పక నెరవేర్చుటకు శ్రద్ధ చూపుము. ఒకరికి మరొక వ్యక్తితో సన్నిహిత్యం ఉన్నప్పుడు అతని హక్కులను వారు నెరవేర్చుటకు ప్రయత్నించవలెను. "

**(మల్ఫూజాత్ సంపుటి2, పుట 262)**

మరల వారిట్లు తెల్పిరి: " దేవుని మార్గములో తన జీవితం అర్పించుటయే సరైన ఇస్లాం ధర్మము. ఇది రెండు విధాలుగా నెరవేరును. మొదటిది: కేవలం అల్లాహ్ తాలానే అసలైన దైవముగా, లక్ష్యముగా, అభిమానిగా స్వీకరించవలెను."

రెండవ విధానం గూర్చి తెల్పుచూ మరల వారిట్లనిరి: " రెండవది దేవుని మార్గములో తన జీవితంను అర్పించు విధానం ఏమిటనగా, అతని దాసులకు సేవ చేయడం, వారి పట్ల సానుభూతి చూపడం, వారి మంచి చెడులను తెలుసుకోవడం, వారితో బంధుప్రీతిని కల్గి ఉండడం, వారి స్వచ్ఛమైన శ్రేయోభిలాషిగా వ్యవహరించడంకోసం తమ జీవితంను అర్పించడం. ఇతరులకు సౌకర్యము కల్పించుటకు కొంత వరకు కష్టమును భరించవచ్చును. ఇతరులకు సుఖమును కల్పించడము కోసం కొన్ని బాధలను ఓర్చుకోనవచ్చును. "

**(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 60)**

మరల వారిట్లు తెల్పిరి: " మానవ అవసరాలను దృష్టి యందుంచుకొని అందుకు తగినట్లుగా సేవచేయవలెను. వివిధ కారణాలు, అనేక మార్గాలు ఏ విధముగానైతే ఒకరిని మరొకరికి చేయుత నిచ్చుకోవడానికి అనుగుణముగా రూపకల్పన చేసినట్లుగా ఆయా మార్గాలన్నింటిలో కేవలం దైవానుగ్రహం కోసం స్వచ్ఛతతో, నిస్వార్థముగా, నిజమైన సానుభూతితో తమకు సాధ్యమైనంత వరకు ఇతరులకు ప్రయోజనంను చేకూర్చాలి. అదే విధముగా ప్రతి నిస్సహాయుడికి తమ శక్తి సామార్థ్యముల మేరకు సహాయంను అందించాలి. అంతేగాకా వారి ఇహ, పర లోకములను సంస్కరించుకొనుటకు వారిని ప్రోత్సహించాలి."

**(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్, సంపుటి 5, పుట 61-62)**

మానవజాతి సంస్కరణ మరియు వారి పట్ల సానుభూతి చూపు విషయంలో వారి (అ) ఆవేదనను ఎవరూ అంచన వేయ లేకుండిరి. పంజాబ్‌లో ప్లేగ్ వ్యాది ప్రభలుచున్న కాలంలో అనేకులు ఆ వ్యాదికి గురి అయ్యి మరణించసాగిరి. అలాంటి పరిస్థితిలో వారి (అ) సానుభూతి ఎలా ఉండెనో ఒక్కసారి చూడండి. ఈ విషయంను గూర్చి హజ్రత్ మౌలాన అబ్దుల్ కరీం సయాల్కోటి (ర) ఈ విధముగా వెల్లడించిరి. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఏకాంతంలో దుఆ చేయుచుండగా చూసిరి, వినిరి. ఆ దృశ్యాన్ని చూసి వారు ఆశ్చర్యమునకు గురి అయిరి. వారిట్లు తెల్పిరి:

"వారు (అ) ఆ దుఆ చేయుచున్నప్పుడు బాధ, ఆవేధన భరితమైన వారి స్వరం వినే వారి గుండె కరిగిపోవునట్లుండెను. ఒక మహిళ ప్రసవ సమయంలో పురిటి నొప్పులతో ఎంతగా బాధ పడునో అంతకన్న అధికముగా వారు అల్లాహ్ తాలా సన్నిధిలో తమ బాధను వ్యక్త పర్చసాగిరి. నేను ఎంతో శ్రద్ధతో వారి దుఆ పదాలను ఆలకించగా వారు ప్లేగ్ వ్యాది నుండి ప్రజలను కాపాడమని దుఆ చేయుచుండిరి. ఓ అల్లాహ్! ఒకవేళ ఈ ప్రజలు ప్లేగ్ వ్యాదికి గురై మరణించినచో ఈ భూమండలంపై నిన్ను ఎవరు ఆరాధిస్తారు? అని దుఆ చేయసాగిరి."

**(సీరతే తయ్యిబా, పుట 54, సేకరణ: సీరత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం షమాఇల్ వ ఇఖ్లాఖ్, భాగం 3, పుట 395, రచయిత షేక్ యాకూబ్ అహ్మద్ ఇర్ఫాని రజియల్లాహ్ అనుహు)**

మరల వారిట్లు తెల్పిరి: " తన వలన ఇతరులకు ప్రయోజనం చేకూర్చాలని ఆశించే వారు తమ హృదయంలో ఎలాంటి కపటమును కల్గిఉండరాదు అనునది సత్యం. ఒకవేళ అతనిలో కపటము ఉన్నచో అతడు ఇతరులకు ఎలా ప్రయోజనం చేకూర్చును?. తన మనస్సుకు, తన ఆలోచనలకు భిన్నముగా ఏదేని సంఘటన చోటు చేసుకున్నచో అతడు ప్రతీకారం తీర్చుకొనుటకు ప్రయత్నించును. కాని ప్రయోజనం చేకూర్చు వారు ఎలా ఉండవలెననగా కొన్ని వేల విధాలుగా అతనిని హత మార్చుటకు ప్రయత్నించినను అతడు భయపడకుండ ఉండవలెను.

నా ఉపదేశమేమనగా రెండు విషయాలను ఎల్లప్పుడు గుర్తుంచుకొనుము. మొదటిది: దేవునికి భయపడుము. రెండవది, నీ కోసం నీవు ఆశించునంత సానుభూతిని నీ సోదరుల పట్ల చూపుము. ఒకవేళ ఎవరి వల్లనైన ఏదేని తప్పిదము లేదా పొరపాటు జరిగినచో వారిని క్షమించుటకు ప్రయత్నించుము. అంతేగాని ఆ విషయంపై అతిగా ఆలోచిస్తూ, ప్రతీకార చర్యలకు పాల్పడకూడదు.

తనకు ప్రతికూలముగా ఏమీ జరగకూడదని మానవ స్వభావం ఆశించును. అది ఎంతగా ఆశించుననగా ఏకముగా దేవుని సింహాసనమునే అధిష్టించు నంతగా ఆశించును. అందుకోసమే అట్టి ఆశా భావాల నుండి దూరముండుము. దాసుల పట్ల పూర్తి సులక్షణముగా వ్యవహరించడం కూడ ఒక మరణం లాంటిందే అని నేను మీకు వాస్తవాన్ని తెల్పుచున్నాను. ఒకవేళ ఎవరైన ఎవరినైన ఏమైన అనినచో అతని వెంట పడడంను నేను ఇష్టపడను. ఒకరు మరొకరిని దూషించినను, మొదటి వ్యక్తి సహనం పాటిస్తూ నిశబ్ధముగా ఉండడంను మాత్రమే నేను ఇష్టపడెదను."

**(మల్ఫూజత్ సంపుటి 5, పుట 69).**

మరల వారిట్లు తెల్పిరి: "ఒక రోజు నేను నడకకు వెళ్ళినప్పుడు అబ్దుల్ కరీం అనే ఒక సేవకుడు నాతో పాటు వచ్చెను. అతడు నాకన్న ముందుకు కొంత దూరము వెళ్ళగా, నేను అతని వెనుక నడుసున్నాను. మార్గ మధ్యలో 70, 75 సంవత్సరాల వృద్ధురాలు కనిపించెను. ఆమె ఒక ఉత్తరమును అతనికి ఇస్తూ దానిని చదివి వినిపించమని ప్రాధేయపడింది. కాని అతడు ఆమెను ప్రక్కకు వెళ్ళమని చీదరించుకొనెను. అట్టి చర్యతో నా హృదయం తల్లడిల్లిపోయినది. ఆ తరువాత ఆ వృద్ధురాలు ఆ ఉత్తరమును నాకు ఇవ్వగా, నేను దానిని తీసుకొని నిలబడి, ఆ ఉత్తరమును పూర్తిగా చదివి వినిపించాను. ఫలితముగా ఆ సేవకుడు చాలా సిగ్గు పడెను. ఎందుకనగా అతడు నిలబడినాడు, కాని పుణ్య ఫలమును చేజార్చుకున్నాడు. "

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 305).**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కరుణామయమైన సెలయేరు ఎల్లప్పుడు నిస్సహాయులకు, నిరుపేదలకు, వ్యాధిగ్రస్తులకు, అనారోగ్యుల కొరకు ప్రవహిస్తూనే ఉండేది. వారు (అ) మానవజాతి పట్ల చూపించిన ప్రేమాభిమానాలకు, సానుభూతికి ఉదాహరణ మనకు మరెక్కడ లభించదు. స్వయముగా తన కన్నులతో చూసిన ఇలాంటి సంఘటనను గూర్చి మౌలాన అబ్దుల్ కరీం సాహెబ్ సయాల్కోటి గారు ఇలా వివరించిరి:

"ఒకసారి కొంత మంది గ్రామీణ మహిళలు తమ పిల్లల వైద్యం కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు వచ్చిరి. అదే సమయంలో కొందరు సేవకురాల్లు పానకం తీసుకు వెళ్ళుటకు తమ చేతులలో పాత్రలను తీసుకొని హుజూర్ గారి గృహము నుండి బయటకు వచ్చుచుండిరి. కాని ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ధార్మిక ప్రయోజనం కొరకు అత్యవసరముగా ఒక వ్యాసం వ్రాయవలసి ఉండెను. నేను కూడ ఆ సమయంలో అనుకోకుండా అక్కడికి చేరుకుంటిని. ఆ సమయంలో హుజూర్ గారు ఎలా ఉన్నారనగా, ఒక యురోపియన్ ఉధ్యోగి తన ప్రాపంచిక విధి నిర్వాహణ కోసం సంసిద్ధముగా, చురుకుగా, ఉత్సాహంగా ఎలా ఉంటారో, అలా ఉన్నట్లు నిలబడి ఉండిరి. ఐదు, ఆరు పెట్టెలు తెరచి ఉన్నవి, ఆ పెట్టెలలో కొన్ని చిన్న చిన్న సీసాలు, డబ్బాలు గలవు. వాటిలో నుండి కొందరికి కొన్ని మందులు, మరి కొందరికి మరి కొన్ని రకాల మందులు పంపిణి చేయసాగిరి. ఈ విధముగా వారు (అ) ఏకదాటిగా సుమారు మూడు గంటలు పాటు మందులు పంపిణి చేసారు. ఇలా వారి వైద్యశాల కొనసాగింది. కొంత విరామం లభించిన తరువాత నేను హుజూర్‌తో హుజూర్ ఇది చాలా కష్టమైన పని, దీని వలన సమయం అధికముగా వృధా అవుతుంది కదా!. అని విన్నవించుకోగా వారు (అ) ఎంతటి చక్కని సమాధానం ఇచ్చిరో ఒక్కసారి ఆలకించండి. ఇది కూడ ఒక ధార్మిక కార్యమే కదా!. వీరు నిరుపేదలు, చుట్టు ప్రక్కల ఎక్కడ వైద్యశాల లేదు. నేను వారి కోసం అన్ని రకాల అల్లోపతి, యూనాని మందులను కొనుగోలు చేసి సిద్ధముగా ఉంచాను, వారి జబ్బులకు అనుగుణముగా వారికి మందులు పంపిణి చేస్తుంటాను. ఇది ఎంతో పుణ్యకార్యము. ఒక విశ్వాసి ఇలాంటి పుణ్య కార్యములో నిర్లక్ష్యము, అలసత్వం వహించకూడదు."

**(సీరత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, రచయిత అబ్దుల్ కరీం సయాల్కోటి (ర) పుట 36).**

ఈ సంఘటనను పోలిన మరొక సంఘటనను గూర్చి మీ ముందు ప్రస్తావించెదను.

"ఖాదియాన్ లో నహల్ సింగ్ పేరు గల ఒక బాంగ్రూ గ్రామస్తుడు ఉండేవాడు..... ఇతడు జమాఅత్‌కు అతి పెద్ద శత్రువు. ఇతని తప్పుడు నేరారోపణ వలన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర)తో పాటు మరి కొందరు అహ్మదీయులపై అపరాధ వ్యాజ్యము మోపబడింది. అతడు పదే పదే ఇతరులతో కలసి అహ్మదీయులను ఇబ్బందులకు గురి చేసేవాడు. దూషించడం అతనికి ఒక దినచర్యగా మారింది. అపరాధ వ్యాజ్యము కొనసాగుచున్న రోజులలోనే అనుకోకుండా అతని అన్న కుమారుడు, సంతాసింగ్ భార్య ఆరోగ్యం విషమించ సాగింది. అందుకోసం కస్తూరి కావలసి వచ్చింది. ఈ కస్తూరి మరెక్కడా దొరకడం లేదు, పైగా చాలా ధర గలది. అలాంటి పరిస్థితిలో అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు వచ్చి పిలువగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతని పిలువు విని వెంటనే బయటకు వచ్చిరి. అతడు

హుజూర్‌తో నాకు వెంటనే కస్తూరి కావాలని అడుగగా, హుజూర్ అడిగిన వెంటనే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా లోనికి వెళ్ళి తీసుకవచ్చెదనని చెప్పి వారు (అ) వెంటనే లోనికి వెళ్ళి, సుమారు 5 గ్రాముల వరకు కస్తూరి తీసుకవచ్చి అతనికి ఇచ్చిరి. ”

**(సీరత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, రచయిత యాకూబ్ అలి ఇర్ఫాని (ర) సంపుటి 2, పుట 306).**

మానవజాతి పట్ల సేవ మరియు సానుభూతి దృక్పథంను చూపించు విషయంను తెల్పుచు మరల వారు ఇట్లనిరి: “తమ సౌకర్యములకు బదులుగా, తమ సోదరుని సౌకర్యములకు సాధ్యమైనంత వరకు ప్రాధాన్యత ఇవ్వనిచో అట్టి మానవుని విశ్వాసం పరిపూర్ణము కాదని నేను మీకు సత్యాన్ని బోధిస్తున్నాను. ఒకవేళ నా సోదరుడు ఒకరు వృద్ధాప్యం వలన, అనారోగ్యం వలన నేలపై పడుకోవడంను చూస్తూ, నేను ఆరోగ్యముగా, ఉల్లాసంగా ఉండికూడ అతడు ఎక్కడ మంచంను ఆక్రమించునో అనేభయంతో ముందుగానే నేను మంచంపై పడుకున్నచో నా పరిస్థితి చాలా శోచనీయమైనది. నా సోదరుడు అనారోగ్యముగా ఉన్నాడు, బాధ పడుచున్నాడు. అని నేను నా సోదరునిపై ప్రేమాభిమానాలను చూపుతూ అతనికి మంచం ఇవ్వకుండా, అతని కోసం నేను నేలపై పడుకొనుటకు సిద్ధముగా లేకున్నచో వాస్తవానికి నా పిరిస్థితి “ అయ్యో ఇదేం దుస్థితి” అనేలా ఉంటుంది. అతనికి విశ్రాంతి కల్గించుటకు సాధ్యమైనంత వరకు తగిన ఏర్పాట్లు చేయకుండా, అతనిని పట్టించుకోకుండా నేను సుఖముగా నిద్రిస్తున్నచో..........ఒక వ్యక్తి తన హృదయంను సున్నితముగా మలుచుకోనంత వరకు అతడు ఒక స్వచ్ఛమైన విశ్వాసి కాలేడు......... మానవ సేవ చేయడం అనేది నాయకుడి లక్షణం. నిరు పేదలతో మృదువుగా, వినయంగా సంభాషించడం దైవ ఆస్థానంలో స్వీకరించబడుటకు ఒక మార్గం. చెడుకు మంచితో సమాధానమివ్వడం శుభపరిణామం, కోపాన్ని అణిచి వేసుకోవడం, క్రోధాన్ని దిగమింగడం వీరుడి లక్షణం. ”

**( షహాదతుల్ ఖుర్ఆన్, రుహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 395)**

మరల వారిట్లు తెల్పిరి: “ నా దృష్టిలో సానుభూతి పరిధి చాలా విస్తృతమైనది. అందుకే ఏ జాతి వ్యక్తిని కూడ ఆ పరిధి నుండి వేరు చేయకుము. నీ సానుభూతిని కేవలం ముసల్మానుల వరకే పరిమితం చేయమని నేటి మూర్ఖపు మౌల్వీల వలే నేను మీకు ఉపదేశించడం లేదు. మీరు అలా చేయకూడదు. మీరు దేవుని సకల ప్రాణుల పట్ల సానుభూతిని చూపుమని నేను మీకు నిశ్చయముగా తెల్పుచున్నాను. వారు హైందవులే గాని, ముస్లింలే గాని, మరెవరైన గాని వారు ఎవరని నీవు ఆలోచించకుము. తమ సానుభూతిని కేవలం తమ జాతి వారికే పరిమితం చేయువారి ఏ మాటలను నేను వినటకు సిద్దముగా లేను”.

**(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 217).**

భగవంతుని హక్కులను, భక్తుల హక్కులను నెరవేర్చుటకు మానవుడు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండవలెను. భక్తుల హక్కులను నెరవేర్చని వారు భగవంతుని హక్కులను ఎలా నెరవేర్చగలరు?. ఈ విషయమును గూర్చి మన ప్రియతమ నాయకుని శిష్యులు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు వివరించిరి.

“భగవంతుని హక్కులను, భక్తుల హక్కులను నెరవేర్చుటకు ప్రతి ముస్లిం వ్యక్తి ఎల్లప్పుడు సిద్ధముగా ఉండవలెనని గుర్తుంచుకోవాలి. ఏ విధముగానైతే అతడు తన నోటి మాటల ద్వారా దేవుడు తన లక్షణాల రీత్యా, స్వభావ రీత్యా ఒక్కడేనని అంగీకరించెనో, అదే విధముగా అతడు తన ఆచరణల ద్వారా కూడ అందుకు సాక్ష్యమును ఇవ్వవలెను. అంతేగాకా అతని ప్రాణకోటి పట్ల సానుభూతితో, సున్నితముగా వ్యవహరించవలెను. తన సోదరుల విషయంలో ఎలాంటి అసుయా, ఈర్ష్యా, కపటములను మనస్సులో ఉంచుకోరాదు. ఇతరుల లోపాలను గూర్చి చర్చించుకోకుండా పూర్తిగా జాగ్రత పాటించవలెను. కాని ప్రజలు ఈ స్థాయి నుండి ఇంకా దూరముగా ఉండడాన్ని నేను గమనిస్తూనే ఉన్నాను. మీరు దేవునిలో లీనమైయ్యే వరకు తమను తాము దైవానికి అంకితం చేసుకొనుము. నోటి ద్వారా అంగీకరించినట్లే, ఆచరణ ద్వారా నిరూపించి చూపగలరు. ప్రస్థుతం మీరు ప్రాణకోటి హక్కులనే సరిగా నెరవేర్చడం లేదు. మీలో అనేకులు పరస్పరం శత్రుత్వంను, విద్వేషాలను కల్గి ఉన్నారు. తమ కన్న బలహీనులను, పేదవారిని చులకన భావంతో చూస్తున్నారు. వారి పట్ల చెడుగా వ్యవహరిస్తున్నారు. ఒకరు మరొకరిపై పరోక్షంగా నిందలు వేస్తూ, తమ హృదయాలలో ద్వేషమును, వైరమును పెంచుకొనుచున్నారు. కాని అల్లాహ్ తాలా మాత్రం మీరు ఒకే వ్యక్తిత్వం గల వారిగా ఉండవలెనని ఆదేశిస్తున్నాడు. మీరు ఒకే వ్యక్తిత్వం గల వారిగా మారినప్పుడు మీరు మీ హృదయాలను పవిత్రం చేసుకున్నారని భావించవచ్చును. ఎందుకనగా మీ వ్యవహారములు పరస్పరం పారదర్శకంగా ఉండనంత వరకు దేవుని విషయంలో కూడ మీలో పారదర్శకత చేకూరదు. వాస్తవానికి ఈ ఇరు హక్కులలో అల్లాహ్ హక్కుకే అధిక ప్రాధాన్యత ఉన్నప్పటికి, అతని ప్రాణకోటితో పారదర్శకముగా వ్యవహరించుట ఒక అద్దము వంటింది. తమ సోదరుల విషయంలో పారదర్శకతతో వ్యవహరించని వ్యక్తి అల్లాహ్ హక్కులను కూడ నెరవేర్చని వాడగును. ”

**(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 407)**

మరల వారిట్లు ఉపదేశించిరి: “ ధర్మశాస్త్రములో కేవలం రెండు మాత్రమే అతి పెద్ద ఆదేశములు గలవు. వాటిని ఆచరించుట మానవుని కర్తవ్యం. ఒకటవది దేవుని హక్కులను చెల్లించడం, రెండవది అతని దాసుల హక్కులను చెల్లించడం. దేవుని హక్కు అనగా, అల్లాహ్ పట్ల ప్రేమను, విధేయత, ఆరాధన, ఏకేశ్వరోపాసన, స్వభావం, సుగుణాలలో మరెవ్వరికి చోటు కల్పించకుండా ఉండడం. దాసుల హక్కులను చెల్లించడమనగా, తమ సోదరుల పట్ల గర్వం, అవినీతిని ప్రదర్శిస్తూ, మరే విధమైన దౌర్జన్యపు మార్గంను అనుసరించకుండా నడుచుకోవడం. మొత్తానికి నైతిక లక్షణాలలో ఎలాంటి లోపము ఉండకూడదు. వినడానికి ఇవి సాధరణమైన రెండు వాక్యాలే గాని ఆచరించడంలో మాత్రం చాలా కష్టమైనవి.

అల్లాహ్ తాలా అనుగ్రహం ఉన్నప్పుడే మానవుడు ఈ రెండు హక్కులను నెరవేర్చుటకు తగిన సామార్థ్యంను పొందును.

ఆగ్రహా గుణం అధికముగా ఉన్న వ్యక్తిలో, అది ఉద్రేకించినప్పుడు అతని హృదయం, అతని మాటలు రెండూ పవిత్రముగా ఉండలేవు. తన సోదరుని పట్ల తన మనస్సులో అపవిత్రమైన పన్నాగాలు రూపొందించుకొనును. నోటితో దూషించును. పైగా కుట్రలకు పాల్పడును. కామోద్రేకములు అధికముగా ఉన్న వ్యక్తి కామ కోరికలకు బానిసై అల్లాహ్ నిర్దేశించిన హద్దులను కూడ దాటును. మొత్తానికి మానవుడు తన గుణగణాలను చక్కదిద్దుకోనంత వరకు బహుమతిని పొందు వర్గములో చేర్చు నటువంటి మరియు స్వచ్ఛమైన వివేకంను, తేజస్సును సృష్టించు సంపూర్ణ విశ్వాసం అతనిలో ప్రవేశించదు. అందుకే మానవుడు స్వచ్ఛమైన ఏకేశ్వరోపాసకుడిగా మారుటకు రాత్రింబవళ్ళు తన గుణగణాలను చక్కదిద్దుకోనుటకు ప్రయత్నించాలి. ''

**( మల్ఫూజాత్ సంపుటి 4, పుట 214).**

మానవజాతి పట్ల సానుభూతి చూపించు విషయంను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశములు మరి కొన్ని గలవు: వారు (అ) ఇట్లనిరి: '' ప్రతి వ్యక్తి తాను ఈ విషయాలను ఎంత వరకు పాటిస్తున్నాడు, ఎంత వరకు తన సోదరుల పట్ల సానుభూతితో వ్యవహరిస్తున్నాడో ప్రతి రోజు ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఈ విషయంలో తప్పక ప్రశ్నించబడును కావున మానవునికి ఇదొక పెద్ద బాధ్యత. సమ్మెళిత హదీసులలో ఈ విధముగా గలదు, ప్రళయ దినమున అల్లాహ్ తాలా ఇలా ప్రశ్నించును. నేను ఆకలితో ఉండగా నీవు నాకు భోజనం వడ్డించలేదు, నాకు దాహం వేసినప్పుడు నీవు నాకు త్రాగుటకు నీళ్ళు ఇవ్వలేదు. నేను అస్వస్థతో ఉండగా నీవు నన్ను పరామర్శించ లేదు. ఎవరినైతే ఈ విధముగా అల్లాహ్ ప్రశ్నించునో వారు అల్లాహ్‌ను ఓ అల్లాహ్ ! మేము నీకు భోజనం వడ్డించలేనంతగా నీవు ఎప్పుడు ఆకలితో ఉన్నావు?. మేము నీ దాహం తీర్చలేనంతగా నీవు ఎప్పుడు దప్పికతో ఉన్నావు?. మేము నిన్ను పరామర్శించని విధముగా నీవు ఎప్పుడు అస్వస్థతకు గురైనావు?. అని మానవుడు అర్జించగా, అప్పుడు అల్లాహ్ తాలా వారితో ఫలాన నా దాసుడు ఈ విషయంలో సతమతమయ్యేను. కాని నీవు అతనికి ఎలాంటి సహాయము చేయలేదు, అతని పట్ల సానుభూతి చూపలేదు. అతని పట్ల చూపే సానుభూతియే నాపట్ల చూపిన సానుభూతి అగునని సమాధానం ఇచ్చును. అదే విధముగా అల్లాహ్ తాలా మరొక వర్గీయులతో శభాష్! మీరు నా పట్ల సానుభూతి చూపిరి. నేను ఆకలిగా ఉన్నప్పుడు మీరు నాకు భోజనం వడ్డించితిరి, నేను దప్పికతో ఉన్నప్పుడు మీరు నాకు నీటిని అందించితిరి. మొ॥నవి అని వారిని మెచ్చుకొనును. అందుకు వారు ఓ అల్లాహ్ ! మేమెప్పుడు నీ ఆకలి తీర్చాము?, మేమెప్పుడు నీ దాహంను తీర్చాము?, అని ఆశ్చర్యముతో ప్రశ్నించగా, అందుకు అల్లాహ తాలా మీరు నా ఫలాన దాసులతో ఎంతో ప్రేమాభిమానాలతో వ్యవహరించారు, కావున మీరు నాతో కూడ అలా వ్యవహరించిన వారగుదురని సమాధానం ఇచ్చును. వాస్తవానికి అల్లాహ్ తాలా దాసుల పట్ల సత్ప్రవర్తనతో వ్యవహరించడం ఎంతో గొప్ప విషయం. అల్లాహ్ తాలా ఈ సత్ప్రవర్తనను ఎంతగానో ఇష్టపడును. అల్లాహ్ తాలా ప్రీతిని మించి మానవునికి మరేమి కావలెను?. సాధారణముగా ప్రాపంచిక వ్యవహారములో కూడ ఈ విధముగానే జరుగును. ఒకవేళ ఒక వ్యక్తి సేవకుడు అతని యజమాని మిత్రుని వద్దకు వెళ్ళినప్పుడు అతని యజమాని మిత్రుడు అతని పట్ల సానుభూతి చూపనిచో అతని యజమాని అతని మిత్రుని పట్ల హర్షం వ్యక్తం చేయునా?. అలా ఎన్నడు జరుగదు. నిజానికి ఆ సేవకునికి ఎలాంటి కష్టము కల్గించకున్నను ఆ సేవకుని యజమాని అతని మిత్రుని పట్ల సంతోషం వ్యక్తపర్చడు. ఆ సేవకునికి చేయు అతిథి మర్యాధలు, వ్యవహరించు విధానంను ఆ యజమాని తనవిగా భావించును. అందుకే అల్లాహ్ తాలా కూడ తన దాసుల పట్ల ఎవరైన అసభ్యముగా ప్రవర్తించినచో వారిని కూడ పై విధముగా చీదరించుకొనును. ఎందుకనగా అతనికి అతని ప్రాణులు చాలా ప్రియమైన వారు. కావున అల్లాహ్ తాలా దాసుల పట్ల సానుభూతి చూపించు వ్యక్తి ఒక రకముగా దేవుని ప్రీతిని పొందువాడగును.''

**(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 215)**

వారు (అ) మరల ఇట్లనిరి: '' తమ సోదరులతో పారదర్శకముగా వ్యవహరించడం సులువైన పని కాదని, అది అత్యంత కఠినమైన పనియని గుర్తుంచుకోగలరు. కపట వైఖరితో పరస్పరం కలసి మెలసి ఉంటున్నట్లుగా వ్యవహరించడం వేరు విషయం. కాని స్వచ్ఛమైన మనస్సుతో, నిండు అభిమానంతో కలిసి మెలసి ఉండడం అసలైన జీవితం. ఒకవేళ ఈ జమాఅత్‌లో స్వచ్ఛమైన అధారాభిమానాలు లేనిచో ఈ జమాఅత్ కూడ నాశనమగునని గుర్తుంచుకొనుము. వీరి స్థానంలో అల్లాహ్ తాలా మరొక జమాఅత్‌ను సిద్ధము చేయును....... దేవుని వాగ్దానం ప్రకారం పవిత్రుడు, అపవిత్రుడు ఏనాడు కలసి మెలసి ఉండలేరని గుర్తుంచుకొనుము. కావున ఇంకా సమయం ఉన్నది కావున ప్రతి ఒక్కరు తమను తాము సవరించుకోవలెను. మానవుని హృదయం దేవుని మందిరంతో సమానం. మానవుడు తన హృదయంను పరిశుద్ధి చేసుకోనంత వరకు మందిరం, మానవ గృహం ఒకే చోట ఉండలేవు. తమ సోదరుని కోసం కష్టమును అనుభవించుటకు సిద్ధముగా లేనంత వరకు దేవునితో నీ వ్యవహారము స్పష్టముగా ఉండదని మీరు గుర్తుంచుకోగలరు. ''

**(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 408)**

ప్రియ పాఠకులారా! మానవ సేవ, మానవ జాతి పట్ల సానుభూతిని గూర్చి బోధించిన అసాధారణ బోధనలు ఇవి. వీటిని ఇస్లాం ధర్మము బోధించగా మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి ప్రియ శిష్యులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆచరించి చూపిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నేటి కాలంలో ఈ విషయంలో అసంఖ్యాకమైన ఉదాహరణలను నెలకొల్పిరి. నేడు జమాఅత్ అహ్మదియ్య తమ ఉత్తరాధికారి సూచనలతో మానవ సేవ కార్యక్రమాలలో పాల్గొనని ఏ శాఖ లేదు. చివరిగా అల్లాహ్ తాలాతో చేయు దుఆ ఏమనగా, అహ్మదియ్య ఖిలాఫత్ నీడలో మానవ సేవా కార్యక్రమాలలో, మరియు ప్రజల పట్ల ప్రేమాభిమానాలను ప్రదర్శించుటలో అధికాధికముగా అవకాశమును మనందరికి కల్పించుగాక!. (ఆమీన్).

# "హోమియోపతి ద్వారా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబి (ర) గొప్ప సేవలు'

**వ్యాసకర్త: ఫలాహ్ ఉద్దీన్ ఖమర్, మురబ్బీ సిల్‌సిలా.**

**(అనువాదకులు: షబ్బీర్ అహ్మద్ యాకూబ్ , ముబల్లిఘ్ ఇంచార్జ్ ఖమ్మం & నల్గొండ )**

అల్లాహ్ తాలా మానవున్ని ఉత్తమోత్తమమైన ప్రగతి గల స్థితిలో పుట్టించాడు, అనగా అతని పుట్టుకలో సమతుల్యము ఉంచబడింది. అంతేగాకా ధృడమైన శరీర నిర్మాణం కొరకు అతనికి మార్గదర్శనము చేయబడింది. కాని మానవుడు కొన్ని సందర్భాలలో తన అసమానత్వము వలన ఈ గొప్ప భాగ్యాన్ని కోల్పోతాడు, అలాంటి సందర్భాలలో పరమకారుణ్యమూర్తి అయినా అల్లాహ్ తాలా మానవుని ఆరోగ్యయధాస్థితిని నెలకొల్పుటకు సామాగ్రిని/సాధనములను కూడ పుట్టించాడు. ఉదాహరణకు అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇలా బోధించాడు.

**వ ఇజా మరిజ్‌తూ ఫహువ యష్‌ఫీని** (అల్ హుషర్ :81) అనగా " నేను రోగిగా ఉన్నప్పుడు అతడే నాకు స్వస్థత నొసంగును. హదీస్ షరీఫ్‌లో ఇలా గలదు **లికుల్లి దాఇ దవాఉన్ ఇల్లల్ మౌతు** అనగా మరణానికి తప్ప ప్రతి జబ్బుకు మందు గలదు.

అలాగే మరొక హదీస్‌లో ఇమాం షాఫి (ర) ఇలా తెల్పుచున్నారు. అల్ ఇల్ము ఇల్‌మాని ఇల్‌ముల్ అబ్‌దాని, ఇల్‌ముల్ అద్‌యాని అనగా విద్యలు రెండే రకాలు. ఒకటి శరీరమునకు సంబంధించినది, రెండవది ధార్మిక విద్య. ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాలో రెండు విద్యల నది వడివడిగా ప్రవహిస్తున్నది. ఈ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ధార్మిక విద్యతో ప్రపంచాన్ని సమృద్ధి పర్చారు. మరోవైపు తమ (అ) నాల్గవ ఉత్తరాధికారి హోమియోపతి ద్వారా ప్రజలకు ఎంతో సేవ చేశారు. తమరు (ర) హోమియోపతి ద్వారా అందించిన సేవలు గురించి కొన్ని విషయాలు ఇచ్చట ప్రస్తావించబడుతుంది.

తల్లి కోరికను నెరవేర్చుట:

తమరు (ర) డాక్టరు అవ్వాలని తమరి తల్లికి చాలా కోరిక యుండేది. ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ తమరు(ర) ఇలా చెప్పారు. నేను డాక్టరు నవ్వాలని నా తల్లి కోరుచుండెను. నీవు డాక్టర్ కావాలని మంచిగా చదువుకో అని మా అమ్మ నాకు పదే పదే సూచించేది.

హజ్రత్ సాహిబ్‌జాదా గారు చెప్పినట్లుగా తమరు (ర) స్కూల్, కాలేజ్ విద్యపట్ల ఎక్కువ శ్రద్ధ కనబర్చకపోయేది. పాఠ్యపుస్తకాలు చదివి ఉత్తీర్ణత సాధిస్తూ పై తరగతులకు వెళ్ళేవారు. కాని ఈ ఉత్తీర్ణత మెడికల్ కాలేజిలో ప్రవేశించడానికి దోహదపడేది కాదు. అందుచే తమరు (ర) తమ విద్యాభ్యాస కాలంలో ఇటువైపు తొంగి చూడలేదు. అల్లాహ్ తాలా తన సమీపస్థుల నెరవేరని కోరికలను ప్రసిద్ధ ప్రార్థనలో లెక్కించి తన ప్రత్యేక వివేకంతో మరో రూపంలో స్వీకరిస్తాడు. హజ్రత్ ఉమ్మే తాహిర (హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ గారి తల్లి )ఎల్లప్పుడు దుఆ చేయు గొప్ప స్త్రీ. వారి దుఆలు అధికముగా స్వీకరించబడేవి. అల్లాహ్ తాలా వారి (ర) తల్లి దుఆలను స్వీకరించిన విధానాన్ని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబి (ర) ఇలా తెలియజేస్తున్నారు.

"నేను హోమియోపతి డాక్టర్‌ను కాలేదు, కాని హోమియోపతిలో నాకున్న ప్రావీణ్యంతో ప్రజలందరికి సేవ చేస్తున్నాను, పుస్తకము రచించాను, ప్రజలకు మందులు పంపుతాను, ఇలా మా అమ్మ కోరిక పూర్తి అయినది. నాకు ప్రజలకు సేవ జేయు అవకాశం కల్గుతుంది. ఒకవేళ నేను డాక్టర్‌ని అయినట్లయితే ఇప్పుడు నిర్వహిస్తున్న ఈ పని కష్టమయ్యేది."

(అల్ ఫజల్ 29 జనవరి 2001)

హుజూర్ (ర) ద్వారా హోమియోపతి వాడుకలోకి వచ్చుట:

ఖలీఫాగా బాధ్యతలు చేపట్టక ముందే తమరి (ర)లో ఉచిత హోమియోపతి వైద్యం చేయు కోరిక అమితముగా ఉండేది. 1960లో తమరు ఇంటి నుండే మందులు ఇచ్చేవారు. ఆ తరువాత 1968లో వఖ్ఫేజదీద్ కార్యాలయంలో ఉచిత హోమియోపతి మందుల పంపిణి మరియు రోగులకు చికిత్స కార్యక్రమం ఆరంభించారు. మార్చి 23 1994 నుండి ఎం.టి.ఏ లో హోమియోపతి క్లాసులు ప్రారంభించిరోగ నిర్ధారణ లక్షణాలు మరియు మందుల గుణాలను గూర్చి చాలా విషయాలను వివరముగా తెలియపర్చారు. దాదాపు 170 క్లాసులు రికార్డింగ్ తరువాత వాటిని హోమియోపతి గ్రంథ రూపంలో ప్రచురించారు. ఆ తరువాత కూడ ఎన్నో ఎడిషన్‌లు ప్రచురించబడినవి.

హుజూర్ (ర) ఉచిత హోమియోపతి వైద్య చికిత్సా కేంద్రాలను అధికముగా స్థాపించి ఉచిత వైద్య సేవలందించాలని ఆదేశించారు. ఫలితముగా యు.కే మరియు ఇతర ఎన్నో దేశాలలో ఇటువంటి కేంద్రాలను స్థాపించి అహ్మదీయులకు మరియు అహ్మదీయేతరులకు సేవలందిస్తున్నారు. హుజూర్ (ర) ఉపన్యాసాల, గ్రంథముల ఫలితముగా నేడు ప్రతి ఇంట్లో చిన్న చిన్న జబ్బుల ప్రథమ చికిత్స చేయుటకు ఒక డాక్టరు గలదు. గొప్ప గొప్ప డాక్టర్లు హుజూర్ (ర) అనుభవాలను, ఘనతలను ప్రశంసిస్తున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఒకసారి ఈ దైవవాణి అందినది. **ఇంది ముఆలిజతున్** అలాగే అక్టోబర్ 18, 1902న హజ్రత్ అమ్మాజాన్ షేక్ రహ్మతుల్లాహ్ నుండి డబ్బీలతో, సీసాలతో నిండిన పెట్టె వచ్చినట్లు స్వప్నములో చూశారు.

హుజూర్ (ర) కాలంలో ప్రపంచ నలుమూలలలో హోమియోపతి మందుల డబ్బాల పంపిణి ద్వారా ఈ స్వప్నము పూర్తి అయినది. (అల్ ఫజల్ 16 ఆగష్టు 1999)

హోమియోపతి వైద్య పద్ధతిని జర్మనికి చెందిన డా॥ హనిమాన్ సైమూఇల్ ప్రవేశ పెట్టారు. కాని ఇది ఒక అంతర్జాతీయ మరియు వ్యవస్థీకృత జమాఅత్ ద్వారా ప్రపంచ స్థాయిలో జన ప్రియమైనదిగా చేసి అనేక రోగుల చికిత్స కొరకు అంతర్జాతీయ వ్యవస్థను ఏర్పాటు చేయు ఘనత తమరికే దక్కిందనుటలో అతిశయోక్తి లేదు. తమరి పవిత్ర మనస్సు అనారోగ్యుల పీడితుల కొరకు ఎల్లప్పుడు పరితపించిపోయేది.

(అల్ పజల్ సయ్యద్నా తాహిర్ నం డిసెంబర్ 27,

2003, పుట 22).

**హుజూర్ (ర) హోమియోపతికి చేసిన మేలు:**

హోమియోపతిని, దాని సరైన పద్ధతులను విస్మరిస్తూ హోమియోపతి వైద్యులు దాని సూత్రాలను ఎరుగక లేక ఉద్దేశపూర్వకముగా మరిచిపోయారు. వాస్తవానికి ప్రాథమిక సూత్రాలను పాటించకుండా హోమియోపతి వైద్యము నుండి పూర్తి లబ్ది పెందలేము. హజ్రత్ ఖలీఫతుల్ మసీహురాబి (ర) దయ వలన హోమియోపతి వైద్యము వైపు సరైన మార్గనిర్దేశము చేసి ప్రాథమిక సూత్రాల నాధారముగా హోమియోపతి వైద్యమును అందించాలని సూచించారు. కేవలం ధనార్జాన కోసం హోమియోపతి ఆకారాన్ని పాడు చేయవద్దని హితువు పలికారు.

తమరు (ర) హోమియోపతి వైద్యము చేయునప్పుడు రోగి వ్యక్తిత్వాన్ని గమణించాలని, ప్రతి రోగి లక్షణాలు విభిన్నముగా ఉంటాయని చెప్పారు. రోగిని పరిశీలించి మందును నిర్ధారించాలని జబ్బు పేరు వినగానే మందులు ఇవ్వకుండా రోగి లక్షణాలను విని గమణించి మందును నిర్ధారించాలని తమరు సూచించారు. వైద్య విధానం గూర్చి హుజూర్ (ర) ఇలా ఉపదేశించారు. “ హోమియోపతిలో రోగి లక్షణాలు అడగకుండా మందు ఇవ్వడానికి వీలు లేదు. :

రోగాన్ని కాకుండా రోగి లక్షణాలను ప్రత్యేకముగా గమణించాలని, వేడికి, చలికి సంబంధిత మందులు ప్రత్యేకముగా గుర్తుంచుకోవాలి. ఇది చాలా ఉపయోగపడుతుంది. ఉదా॥ వేడిమి గల రోగికి చల్లని మందు ఇవ్వడం మంచిది కాదు. రోగి ఆరోగ్య లక్షణాలను క్షుణ్ణముగా గమణించాలి. ఏ రోగికి వేడి మందులు నష్టాన్ని కల్గిస్తాయి, కదలిక వలన నష్టము కల్గుతుందా? లేదా? స్థిరముగా ఉండుట వలన ఇబ్బంది కల్గుతుందా? లేదా? రోగితో మాట్లాడెటప్పుడు ఈ విషయాన్ని మన మనస్సులో వుండాలి. అప్పుడే మనం రోగికి సరైన చికిత్స అందించగలుగుతాము.

**( అల్ పజల్ ఏప్రిల్ 15, 1995)**

తమరు (ర) అహ్మదీయుల సభ్యుల హృదయాలలో హోమియోపతి పట్ల ప్రేమను పుట్టించారు, ప్రతి ఇంట్లో, ప్రతి బస్తిలో ప్రతి పట్టణంలో హోమియోపతి వైద్య చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయుటలో ప్రత్యేక భూమిక ప్రదర్శించారు. ఎం.టి.ఏ లో తమరు (ర) ఉపన్యాసములను వీక్షించి మరియు 1996లో ముద్రించబడిన తమరి (ర) హోమియోపతి వైద్య గ్రంథాన్ని పఠించి ప్రతి ఇంట్లో హోమియోపతి డాక్టర్లు తయారు అయినారు.

ఈ వైద్యము ద్వారా మానవాళికి లబ్ది చేకూర్చాలని తమరిలో గొప్ప కోరిక వుండెను. తమరు (ర) గొప్ప ఆధ్యాత్మిక నాయకుడు అయినందు వలన భౌతిక చికిత్సలో కూడ గొప్ప పరిపూర్ణత పొందినారు. కారణం అల్లాహ్ తాలా సహాయ సహకారాలు ఎల్లప్పుడు వారి వెంట వుండేవి. వందల కొద్ది చికిత్స లేని రోగులు తమరి మందులతో, దుఆలతో క్రొత్త జీవితాన్ని పొందినారు.

హుజూర్ (ర) హోమియోపతి క్లాసులు, ఉపన్యాసాలు:

తమరు (ర) మానవజాతికి చేసిన గొప్ప సేవ ఏమనగా హోమియోపతి చికిత్స పద్ధతిని ప్రతి ఒక్కరికి తెలియ పరిచారు. ఎం.టి.ఏ ద్వారా ప్రపంచ నలుమూలలో ఈ వైద్య విధానం గూర్చి ప్రచారం చేశారు. కొద్ది కాలంలోనే కొన్ని వేల మంది ఈ విద్యలో నిపుణులైనారు. మరియు ప్రపంచ నలుమూలలో ఈ చికిత్స పద్ధతి ద్వారా లబ్ది పొందుతున్నారు. మార్చి 23, 1994 సం॥7లో తమరు (ర) హోమియోపతి తరగతులను ప్రారంభించారు. ఈ తరగతులలో హోమియోపతి గూర్చి ఉపన్యాసం ఇస్తూ వివిధ రకాల జబ్బుల చికిత్స కొరకు మందులను నిర్ధారిస్తూ, మందులను ఉపయోగించు విధానంను కూడ వివరించేవారు. ఈ ఉపన్యాసాలు ప్రపంచ నలుమూలలో వ్యాపించాయి. తద్వారా హోమియోపతి చికిత్స పద్ధతి సాధారణ మానవునికి చేరువయ్యింది. వారి ఉపన్యాసాల గ్రంథము ఇప్పుడు ప్రతి డాక్టరుకు మార్గనిర్ధేశం అయింది. ఇది హోమియోపతి లైక్ క్యూరిస్ లైక్ అనే పేరుతో ఆంగ్లములో లభిస్తుంది.

అమెరికాకు చెందిన గౌ॥ సయ్యద్ సాజిద్ అహ్మద్ హోమియోపతి సాధారణ ఉపయోగం గూర్చి ఇలా వివరిస్తూన్నారు. “హుజూర్(ర) గారి పాఠముల ఆధారముగా కొన్ని సంవత్సరాల నుండి వాతవరణ మార్పుల వలన వచ్చు చిన్న చిన్న జబ్బులకు అతి తక్కువ ఖర్చుతో మేము చికిత్సా చేసుకుంటున్నాము. ఒకసారి ఒక ఆపరేషన్ కొరకు కొన్ని వేల అమెరికా డాలర్లు ఖర్చుఅవుతాయని ఒక డాక్టరు చెప్పారు. ముందుగా హోమియోపతి మందులు వాడి చూడాలని నా మనస్సులో ఆలోచన వచ్చింది . వెంటనే హుజూర్9ర) ఉపన్యాసాలు, హోమియోపతి గ్రంథాన్ని పఠించి చికిత్స ప్రారంభించాను. దుఆ చేశాను. కొద్ది రోజుల తరువాత అదే డాక్టరు వద్ద ముక్కు పరీక్ష చేయుంచాను , ముక్కులో వ్రేలాడే పీలికలు అన్ని మాయమైపోయాయి. దీన్ని చూసి డాక్టరు ఆశ్చర్యపోయాడు, కొన్ని డాలర్ల దబ్బుతోనే ఆ జబ్బు నయం కావడం ఆ డాక్టర్ని మరింత ఆశ్చర్యానికి గురి చేసింది.

(ఖులఫాయే అమ్మదియ్యత్‌కి తహ్‌రికాత్ అవుర్ ఆప్ కే షీరీం సమరాత్, పుట 469.)

హుజూర్ (ర) వైద్యసేవలు :

హుజూర్ (ర) ఏ మెడికల్ కళాశాలలో విద్యనభ్యసించలేదు. ఎలాంటి పట్టా అందుకోలేదు. కాని హోమియోపతి వైద్యంలో అపారమైన అనుభవం సంపాదించారు. అల్లాహ్‌తాలా దయ వలన తమరు(ర) ప్రపంచములో గొప్ప వైద్యునిగా పేరు సంపాదించుకున్నారు.

హోమియోపతి రంగములో తమరి సేవలు అంతర్జాతీయ్యస్థాయిలో నుండెను. ప్రపంచ నలుమూలలో వివిధ జాతులకు చెందిన రోగులకు తమరిని సంప్రదించి తమరితో మందులు వాడి ఆరోగ్యాన్ని పొందినారు. తమరి ద్వారా స్వస్థత పొందిన వారి సంఘటనలు కోకొల్లలుగా గలవు. ఇలాంటి ఆశ్చర్యపరిచే సంఘటనలు ప్రపంచనలు దిశలలో గలవు.

హోమియోపతి పట్ల హుజూర్ (ర) స్వంత అనుభవాలు:-

హుజూర్ (ర) ముందు స్వయముగా హోమియోపతి మందులు వాడి విజయవంతమైన అనుభావాలను పొందినారు. తమ బంధు మిత్రులకు కూడ విజయవంతమైన చికిత్సలు

అందించారు. ఆ తరువాత ఇతరులకు మందులు ఇవ్వనారంభించారు. ఇలా తమరు (ర) ఒక గొప్ప వైద్యుడైనారు. తమరు (ర) స్వయముగా హెూమియోపతి మందులు వాడి పొందిన విజయవంతమైన కొన్ని అనుభావాలు ఇచట వివరిస్తున్నాను.

హుజూర్ (ర) ఇలా ఉపదేశించారు. "భారత దేశ విభజన తరువాత పాకిస్తాన్ ఏర్పడ్డ ఆరంభ రోజులలో జరిగిన సంఘటణ ఇది. నాకు పదే పదే తల నొప్పి వచ్చెది. దీనిని ఆంగ్లములో **మైగ్రేన్** అని ఉర్దూలో **దర్దే శఖీఖ** అంటారు. దీని వలన తలలో విపరీతమైన నొప్పి, వికారం వాంతులు మరియు కండరాలలో బలహీనత ఏర్పడుతుంది. కొన్ని రోజుల వరకు ఈ నొప్పి నన్ను వదలేది కాదు దీని చికిత్స కొరకు ఇన్సేరిన్ మందును వాడుతుండేవాడిని. ఈ మందు వలన ప్రేగులపై, మూత్రపిండాలపైచెడు ప్రభావం పడేది. మరియు గుండే చప్పుడు అధికమయ్యేది. నా తండ్రి ఒక ఎల్లోపతి మందు తండోల్‌ను ఎల్లప్పుడు తన వద్ద ఉంచుకునేవారు. అది వారు కూడ ఉపయోగించేవారు. భారత దేశ విభజన తరువాత ఈ మందు పాకిస్తాన్‌లో లభించేది కాదు. అందుచేత కలకత్తా నుండి తెప్పించేవారు. దీనితో నేను వెంటనే ఉపశమనం పొందేవాడిని.

తమరు (ర) ఇలా వివరిస్తూన్నారు. ఒకసారి నాకు విపరీతమైన తలనొప్పి వచ్చింది. ఆసమయంలో నా తండ్రి వద్ద సండోల్ అనే మందు లేదు, దానికి బదులుగా ఒక హెూమియోపతి మందును పంపినారు. నాకు దానిపై విశ్వాసం లేకుండెను. అయినా కూడ దానిని మా తండ్రి గారి ఆశిస్సుగా భావించి తిన్నాను. వెంటనే నా తల నొప్పి పూర్తిగా మాయమయింది. నేను కళ్ళు మూసుకొని పడుకున్నాను. ఇంత వరకు ఏ మందు కూడ నాపై ఇంత వేగవంతమైన ప్రభావంను చూపలేదు. "

**(హెూమియోపతి పుస్తకం పుట: 118)**

అదే విధముగా హుజూర్ (ర) ఇలా ప్రస్తావించారు. 1960 లేదా 1962 వ సం॥లో మొదటిసారిగా నాకు అపెండెక్స్ నొప్పి కల్గింది. నేను **అర్నిక** మందు తీసుకున్నాను. అల్లాహ్ తాలా దయ వలన నొప్పి వెంటనే తగ్గిపోయింది. ఆ తరువాత కూడ అప్పుడప్పుడు ఈ నొప్పి వస్తుండేది. ఇవే మందులతో తగ్గుతుండేది. శాస్త్ర చికిత్స చేయవలసిన అవసరం రాలేదు. ఆ తరువాత 1972 సం॥లో ప్రయాణ సమయంలో తీవ్రమైన నొప్పి లేచింది. నేను కారు నడుపుచుంటిని, పిల్లలు కూడ నా వెంట ఉన్నారు. జ్వరం జారకుండెను. నేను మాత్రం నిరంతరం హెూమియోపతి మందు వాడుకుంటూ 400 మైళ్ళ దూరం ప్రయాణం చేసి కరాచి చేరుకున్నాను. అప్పుడు డాక్టరు శాస్త్ర చికిత్స చేసి అపెండిక్స్ పగలడం, అందులో కొన్ని చోట్ల రంధ్రాలు పడడం, చీము ప్రవహించి గడ్డ కట్టడంను చూసి ఆశ్చర్యపోయాడు. అతని అనుభవం ప్రకారం ఇటువంటి రోగి కొన్ని గంటల్లోనే మరణించి ఉండాలి. ఇలాంటి ప్రమాధకరమైన పరిస్థితి నుండి ఈ మందు నన్ను రక్షించింది.

ప్రజలు స్వస్థత పొందిన సంఘటణలు స్వయముగా హుజూర్ (ర) మాటలలో:-

హుజూర్ (ర) స్వయముగా బంధు మిత్రువులపై హెూమియోపతి మందు ప్రయోగించి విజయవంతమైన అనుభవాన్ని పొందిన తరువాత ప్రజలకు వైద్యం చేయనారంభించిరి. అల్లాహ్ తాలా దయ వలన హుజూర్ (ర) ఇచ్చిన మందులతో లక్షల మంది ఆరోగ్యాన్ని పొందినారు.

మూర్ఛ వ్యాది చికిత్స గురించి హుజూర్ (ర) ఇలా వివరించారు:-

పాత రోగాలతో అనగా దమ్మా, మూర్ఛవ్యాది వంటి పాత రోగాలతో బాధపడువారికి సాధరణ రీతిలో మందులు ఇవ్వడం సరికాదని రోజువారి చికిత్సలో గుర్తుంచుకోవాలి. అలాంటి రోగులతో సమయం కేటాయించి అన్ని విషయాలను క్షుణ్ణముగా తెలుసుకోవాలి. మరియు జబ్బు గూర్చి అన్ని లక్షణాలను తెలుసుకొని వారికి సరిపడు మందు వెదకాలి. కొన్ని మందులు మూర్ఛవ్యాది ఆధ్యాయంలో దొరకవు. ఉదా॥ ఒక రోగికి తలలో శబ్దం ఆ శబ్దంతో బాధ కల్గుట, భయం పుట్టుట మరియు నిద్రలేమి లక్షణాలు గలవు. తల హృదయం బాధతో బరువెక్కి పోయేది. అలాంటి రోగికి కేక్టస్ మందు ఇచ్చాను. దానితో వెంటనే అతని పరిస్థితిలో మార్పు వచ్చింది. హాయిగా నిద్రపోయాడు. ఇలా మూర్ఛవ్యాది నుండి అతడికి విముక్తి కల్గింది. అతనికి ఇచ్చిన కేక్‌టెస్ మందు సొమ్మ రోగం మందులో ఎలాంటి ప్రస్తావన లేదు.

**(హెూమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 అనుబంధము పుట: 11)**

మూత్ర పిండాల నొప్పి చికిత్స గురించి హుజూర్ ఇలా వివరించారు:

మొండి రోగాలు గల కొన్ని రోగి వివరాలు క్షుణ్ణముగా తెలుసుకోవాలి. ఒకసారి మూత్రపిండాల రోగి విషయంలో నాకు ఇదే అనుభవం కల్గింది. అతని బాధకు త్వరగా తగ్గించుటకై నేను అతనికి అకోనైట్ మరియు బెల్లడోన ప్రసిద్ద మందులు ఇచ్చాను, అతనికి ఎలాంటి ఉపశమనం కలుగలేదు. అప్పుడు నాకు ఆలోచన వచ్చింది. నేను ఇతనికి ఇచ్చు మందులు రోగికి వేడి నష్టం కల్గించినప్పుడు, చలి లాభం చేకూర్చినప్పుడు ఉపయోగపడును. కాని రోగికి చలి స్నానంతో చాలా బాధ కల్గుతుంది. నేను ఈ విషయాన్ని గ్రహించి అతనికి మాగ్ ఫాస్ మరియు కొలోసింతీస్ కలిపి ఇచ్చాను. వెంటనే అతడు ఉపశమనం పొందాడు.

**(హెూమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 అనుబంధము పుట: 12)**

భయంకరమైన గ్యాంగ్‌రీన్ వ్యాధి నుండి ఉపశమనం పొందిన సంఘటణ గూర్చి హుజూర్ ఇలా వివరించారు.

ఒక యువకుని చేయి మిషన్‌లో పడి నలిగిపోయింది. గాయం నయం కాలేదు. అది గ్యాంగ్‌రీన్ కండను తినిపోయే పుండుగా మారింది. డాక్టర్లు నిరాశ చెంది మొదలు బ్రొటనవేళు ఆ తరువాత చేయి తీసివేయుటకు సలహాలు ఇచ్చారు. నేను అతని కొరకు అర్సనిక్ సి.ఎం మందును నిర్ధారించాను, వారానికి ఒకసారి మందు వాడమని చెప్పాను. కొన్ని వారాల తరువాత అతడు కొంచెం నొప్పి ఉంది కాని పుండు నలుపు రంగు నుండి ఎరుపు రంగులోకి మారుతుందని నాకు ఉత్తరం వ్రాసాడు. అల్లాహ్

తాలా దయవలన కొద్ది కాలంలోనే అతని చేతి గాయం పూర్తిగా నయం అయింది. చేయు కాదుకదా చిన్న వ్రేలు కూడ తీసివేయ అవసరం కూడ రాలేదు.

**(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 పుట: 96)**

భయంకర క్యాన్సర్ వ్యాధి, అద్భుత ఉపశమనం గూర్చి హుజూర్ (ర) ఇలా వివరించారు.

ప్రొస్టేట్ గ్లేండ్స్, మూత్రపిండాలు, మూత్రకోశముల వ్యాధిలో ఆర్సనిక్ లక్షణములు ఉండి కేవలం ఆర్సనిక్ సరిపోనట్లైతే దానికి తోడు ఫాస్ఫరస్ మందు ఉపయోగకరంగా ఉండును. ఈ రెండు మందులను ఒకటి తరువాత మరొకటి ఇవ్వడం చాలా మంచిది. ఇదే మందు క్యాన్సర్ వ్యాధిని నివారించుటలో ఉపయోగపడును. ఒక వారం కంటే ఎక్కువ కాలం జీవించడని డాక్టర్లు నిర్ధారించిన రోగిపై ఈ మందు ప్రయోగించబడింది. ఆ వ్యక్తి ఏ బాధ లేకుండా ఆ అల్లాహ్ దయ వలన ఒక్క సంవత్సరము వరకు జీవించినాడు.

**(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 పుట: 97)**

పోలియో చికిత్స గురించి ఇలా చెప్పారు. :

పోలియ వలన ఒక బాలుని కాళ్ళు వంగిపోయాయి, అతనికి సల్ఫర్ మరియు బ్రైటా కార్బ్ ఇవ్వడం వలన చాలా ఉపశమనం కల్గింది. సాదారణ రీతిలో జీవితం గడుపుచున్నాడు. వయస్సు మీరిన కొద్ది నొప్పి అధికమగునని డాక్టర్లు చెప్పినారు, కాని అలా జరగలేదు.

**(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 పుట: 131)**

ఊపిరితిత్తుల రంధ్రాలు మూయుటకు చేయు అద్భుత వైద్యము గూర్చి హుజూర్ (ర) ఇలా వివరించారు.

ఒక మహిళకు క్షయ రోగము వలన ఊపిరితిత్తులలో రంధ్రాలు ఏర్పాడ్డాయి. ఎల్లోపతి డాక్టర్ల వద్ద అందుకు ఎలాంటి వైద్యము లేకుండెను హోమియోపతి వైద్య పద్ధతిలో మోర్క్సోల్ 200 మరియు కాలి కార్బ్ 30లో మందులె వాడించాను. కొన్ని మాసాలలో ఆమే పూర్తి ఆరోగ్యాన్ని పొందింది. ఆసుపత్రికి వెళ్లితే వైద్యులు ఎక్సేరే తీసి ఆశ్చర్యపోయినారు. అందులో ఒక్క రంధ్రము కూడ లేదు. ఈమే ఆ రోగియేనా అని నమ్మలేకపోయిరి.

**(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 పుట: 164)**

ఆస్తమా చికిత్స గురించి వివరణ:

ఒకసారి ఆస్తమ రోగి చాలా బాధకరమైన స్థితిలో నా వద్దకు వచ్చినాడు. నేను అతడికి కార్బోవేజ్ ఇచ్చినాను, దీనితో అతనికి కొంత శక్తి లభించింది. తెమడ బయట పడింది. బిగుసుకుపోయినా శ్వాస స్థితి సాధారణ స్థితికి వచ్చింది. ఆ తరువాత ఆస్తమా చికిత్స చేయబడింది. అతడు పూర్తిగా కోలుకున్నాడు. కార్బోవేజ్ సున్నితమైన క్షణాలలో ఉపయోగపడు మందు. చల్లని చెమట వచ్చుట, రోగి శరీరం తడిచి పోవుట, రోగి గాలి కోసం తపించుట ఆస్తమాలో ఈ మందు లక్షణాలు. కొన్ని సందర్భాలలో అతని మొహంపై వేగంగా గాలి వీచవలసి వచ్చును.

**(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 పుట: 242-243)**

దవడ ఎముక క్యాన్సర్ చికిత్స గూర్చి హుజూర్ (ర) ఇలా వివరించారు:

ఒక మహిళల ఈ జబ్బుతో చాలా బాధ పడుచుండెను. ఒకవైపు మొహం వాపు వుండెను. కళ్ళలో ఒత్తిడి వుండెను. భరించలేని నొప్పి వలన కేకలు వేయుచుండెను. ఒక మంచి ఆసుపత్రిలో చాలా కాలం చికిత్స చేయించారు. కాని వైద్యులు ఏమి చేయలేక పోయారు. చివరకు దీనికి వైద్యము లేదని నిర్ధారించి ఇంటికి పంపించారు. నేను ఆ మహిళకు సల్ఫర్ సి.ఎం తినిపించాను. దీనితో ఆ మహిళ నొప్పి తగ్గిపోయింది. రెండు వారల్లో వాపు తగ్గిపోయింది. ఆ తరువాత సిలిశియ కూడ సి.ఎం ఇచ్చినాను. దీనితో ఆ మహిళ వేగముగా కోలుకోసాగింది. కొన్ని రోజుల తరువాత మళ్ళి సల్ఫర్ పి.ఎం లో ఇచ్చాను. దీనితో రోగ లక్షణాలు లేకుండా ఆ మహిళ పూర్తిగా కోలుకుంది. ఇప్పటికే చాలా కాలం గడిచింది. ఆవిడా చాలా ఆరోగ్యంగా జీవిస్తుంది.

**(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 పుట: 427-428)**

అపెండిక్స్‌కు చికిత్స గురించి హుజూర్ (ర) ఇలా వివరించారు.

నేను ఆయిరిస్ టెనేక్స్‌ను ఆర్నికాతో 200 శక్తిలో కలిపి అపెండెక్స్ నొప్పిలో ఉపయోగించాను. ఇది చాలా ఉపయోగకరమైన మందు, గొప్ప ఫలితాలనిస్తుంది. నొప్పి లక్షణాలు బహిర్గతముగా ఉన్నచో బ్రయోనియాకు బదులు బెల్లడోనాని ఉపయోగించాలి. కొన్ని సందర్భాలలో అపెండిక్స్ వలన భయంకర పరిస్థితులు ఎదురైతాయి. ఈ నొప్పి సంక్లిష్టత రూపాన్ని దాలుస్తుంది. ఈ మూడు మందులు కలసి ఈ సంక్లిష్ట పరిస్థితుల నుండి కాపాడుతుంది.

**(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 పుట: 480-481)**

చీముకారే పుండు చికిత్స గూర్చి హుజూర్ (ర) ఇలా వివరించారు.:

పేగులలో లేదా మరొచోట గాయం, చీము కారుతూ వుంటే రోగి లక్షణాలు ఏవైనా పోటాషియం ఉప్పుతో కలుస్తున్నాయని తెలుసుకోవాలి. ఒక రోగి పాదములో చీము కారే పెద్ద గాయం వుండెను. నేను అతనికి కాలిఅయోడైడ్ ఇచ్చినాను. తక్షణమే ఆ గాయం మాయం అయింది. అతడు ఇంతకు ముందు గొప్ప సైనిక ఆసుపత్రిలో వైద్యము చేయించుకున్నాడు, కాని అతని గాయం మానలేదు. అతని లక్షణాలు పొటాషియంతో కలుస్తున్నాయని ఆ మందు ఉపయోగించాను.

**(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 పుట : 486)**

మద్యపానం అలవాటు నుండి ముక్తి కల్గించుటకు చికిత్స :

ఒక వ్యక్తి మద్యపానానికి ఎంతగా బానిసైనాడంటే అది లేకుండా ఒక్క గంట కూడ వుండలేడు. కాని ఈ మహమ్మారిని వదులకోవాలని అతని మనస్సులో బలమైన కోరిక ఉండెను. కాని ఏ వైద్యముతో కూడ అతనికి ప్రయోజనం కల్గలేదు. సర్ఫ్యూరిక్ ఆసిడ్‌ను ఒక బోట్టును ఒక గ్లాసు నీరులో కలుపుకోని ప్రతి రోజు మూడు సార్లు సేవించమని నేను అతనికి సలహా ఇచ్చినాను. అతడు పూర్తిగా ఆజబ్బు నుండి కోలుకున్నాడని రెండు మూడు నెలల తరువాత నాకు తెలిసింది. కొన్ని రోజులలోనే అతనిలో మార్పు వచ్చింది మద్యపానాన్ని అసహించుకున్నాడు.

**(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 పుట: 797)**

చికిత్స లేదని నిర్ధారించిన వ్యాదులకు తమరు వైద్యం చేశారు.

డాక్టర్లు చికిత్స లేదని లేదా ఆపరేషన్ తప్ప వైద్యము లేదని నిర్ధారించిన కొన్ని రోగాలకు హుజూర్ గారు చికిత్స చేసి మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించారు. ఆ రోగాలను పాఠకుల కొరకు ఈ క్రింద పేర్కొనబడుతున్నాయి.

అనారోగ్య సిరల చికిత్స గురించి హుజూర్ (ర) ఇలా వివరించారు.

కొన్ని సందర్భాలలో కాళ్ళలో నీలి రంగు సిరలు ఉబ్బి జాలి వలే తయారు అవుతాయి. దీనినే వెరికస్ వేనిస్ అంటారు. మహిళల్లో ఈ బాధ అధికముగా ఉంటుంది. సిరలల్లో రక్తం గడ్డ కట్టి నిలిచిపోతుంది. ఎల్లోపతిలో దీనికి వైద్యం కేవలం ఆపరేషన్‌తోనే సాధ్యపడుతుంది. కాని హోమియోపతిలో దీని చికిత్స కొరకు ఎన్నో మందులు గలవు. సల్ఫర్‌ను కూడ ఆ మందులలో ఒక మందుగానే చెప్పుకోవచ్చును.

**(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 పుట: 801-802)**

క్యాన్సర్ చికిత్స గురించి హుజూర్ (ర) ఇలా వివరించారు.

డాక్టర్లు కాలేయ క్యాన్సర్ అని నిర్ధారించి రేడియోషన్ మరియు వివిధ మందులు వాడించిన తరువాత ఈ రోగానికి చికిత్స లేదని నిర్ధారించి రెండు మూడు రోజులలో మరణిస్తాడనగా ఇంటికి పంపిసారు. అలాంటి వ్యక్తికి సల్ఫర్ 30 బ్రయోనియా 200,కార్బ్‌వోస్ మిర్వాస్ మదర్ టెంచర్ తో చికిత్స చేసినాను. మూడు రోజులలో మరణించేవాడు, మూడు రోజులలో ఆరోగ్యాన్ని పొందినాడు.

**(హోమియోపతి పుస్తకం, ఇలాజ్ బిల్ మిసల్ పుట :190)**

ఈ మిత్రుని పేరు ఉస్మాన్ అహ్మద్ వక్ఫే జదీద్ కార్యాలయములో సేవలందించేవారు. చికిత్స అనంతరం 14 సం॥ వరకు జీవించారు.

సూర్యగ్రహణం వలన గ్రుడ్డి వాడైన వ్యక్తి సంఘటనను హుజూర్ (ర) ఇలా వివరించారు.

సూర్యగ్రహణ సమయంలో సూర్యున్ని చూసినచో కండ్లలో గల రెటినా పొర దెబ్బతింటుంది. దీని చెడు ప్రభావం వెంటనే పడుతుంది. కాని నెమ్మది నెమ్మదిగా ఆ ప్రభావం బహిర్గతమవుతుంది. అక్కడక్కడ నల్ల మచ్చలు కనిపిస్తాయి. కొన్ని సార్లు కుడి కన్ను మందగిస్తుంది. మరోసారి ఎడమకన్ను మందగిస్తుంది. ఇలా రోగి పూర్తిగా గ్రుడ్డి వాడైపోతాడు. ఇలాంటి గ్రుడ్డి వాళ్లకు ఏ చికిత్స లేదు. ఈ కాలంలో కిరణాలతో వైద్యం చేయుటకు ప్రయత్నిస్తున్నారు. కాని దీనితో తాత్కాలిక లాభం జరుగును. ఈ జబ్బుకు మిర్గకార్ చాలా గొప్ప మందు. ఒక లక్ష శక్తి గల మిర్గకార్ మందును నెలకోసారి రెండుసార్లు వాడినచో అల్లాహ్ దయవలన చాలా ఉపయోగం కల్గును.

**(హోమియోపతి పుస్తకం, ఇలాజ్ బిల్ మిసల్ పుట :556)**

ఇప్పటి వరకు ఎల్లోపతిలో చికిత్స లేని జబ్బుల పట్ల హుజూర్ (ర) గారి కోరిక :-

క్రొత్త క్రొత్త జబ్బులను నివారించుటకు మందులు కనుక్కోవడం మరియు వాటి చికిత్స పద్ధతులను కనుక్కోవడం వైద్య ప్రపంచములో వైద్యులు ప్రత్యేకముగా చేయుచున్న కృషి. ఈ కాలంలో అలాంటి కొన్ని రోగాల నివారణలు హుజూర్ (ర) హోమియేపతి చికిత్సా పద్ధతిని కనుక్కోన్నారు. ఇచట కొన్ని ఉదా॥ పేర్కొనబడుచున్నాయి.

1) ఏయిడ్స్‌కు చికిత్సా:-

నేటి కాలంలో ఏయిడ్స్‌మహమ్మారి ప్రపంచం మొత్తంలో భయంకర వ్యాధిగా గుర్తించబడింది. ఎల్లోపతిలో దీనికి ఎలాంటి చికిత్స లేదు. కాని హుజూర్ గారు ఎం.టి.ఏలో ఈ జబ్బు నివారణకు మందు ప్రకటించారు. దీని కోసం సిలిసియా సి.ఎం ను నిర్ధారించారు. ఈ మందులు వాడి ఏయిడ్స్ నుండి ముక్తి పొందిన వారి ఉదాహరణలు హుజూర్ (ర) ఈ సందర్భముగా వివరించారు.

ఈ అద్భుత చికిత్స గురించి వివరిస్తూ హుజూర్ (ర) ఇలా వివరించారు. ఏయిడ్స్ కూడ కేన్సర్ వలే చికిత్స లేని జబ్బుగా గుర్తించబడింది. వివిధ దేశాలలో నా ఆధ్వర్యంలో ఏయిడ్స్ జబ్బుకు సిలిసియా సి.ఎంతో చికిత్స చేయడం జరిగింది. చాలా మంది రోగులలో సిలిసియా చాలా మంచి ప్రభావాన్ని చూపింది.

**(హోమియోపతి పుస్తకం, ఇలాజ్ బిల్ మిసల్ పుట :257)**

2) అణుబాంబు దుష్ప్రభావాల నుండి రక్షణ :-

అణుబాంబు దుష్ప్రభావాల భయంతో ప్రపంచం నేడు వణికిపోతుంది. భారతదేశం, పాకిస్తాన్ అణుబాంబు ప్రయోగాలు చేసినప్పుడు ఆ బాంబుల చెడు ప్రభావాల నుండి రక్షణ పొందుటకు హుజూర్ (ర) మందును కనుకున్నారు. ఈ మందులు ఇలాంటి భయంకర పరిస్థితులలో ఎప్పటికి ఉపయోగపడుతాయి. కార్సోనిస్ మరియు రేడియో బ్రోమెడ్ ఒక లక్ష శక్తితో మందులు నిర్ధారించి ఈ మందులను అధికముగా వాడించారు.

3) అల్యూమినియం విషం నుండి రక్షణ:

పాత కాలం నుండి అల్యూమినియం పాత్రల వినియోగం గలదు. వాస్తవానికి అల్యూమినియం నెమ్మది నెమ్మదిగా మానవుని

శరీరంలో పాతుకుపోయి భయంకర రోగాలను పుట్టిస్తుంది. ఈ పాత్రల వలన కల్గు అపాయకర ప్రభావాలను విరించి ఈ పాత్రల వినియోగాన్ని పూర్తిగా నిషేదించారు. ఈ పాత్రల చెడు ప్రభావాల నుండి రక్షణ పొందుటకు హుజూర్ (ర) అలుమీనా ఒక వెయ్యి శక్తితో వాడాలని సలహా ఇచ్చారు.

**(అల్ ఫజల్ దిన పత్రిక డిసెంబర్ 27, 2003. పుట 66)**

4) క్యాన్సర్ కణతుల చికిత్స:-

క్యాన్సర్ వలన శరీరంపై భాగంలో ఏర్పడు కణితులు ఏర్పడినట్లయితే దీని నివారణకు కోనియం మందు చాలా ఉపయోగపడుతుంది. కణితుల వలన రోగం ఆరంభ దశలోనే గుర్తించబడుతుంది. ఇలాంటి కణితులలో పుండ్లు ఏర్పడినచో వాటిపై తేనే పూత చాలా ఉపయోగపడుతుంది. మందుతో నయం కాని ఏ పుండైనా సరే తేనేతో అద్భుత ఫలితాలుంటాయని వైద్యరంగాలలో నిరూపితమైనది.

**(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ మార్చి 31, 2000. పుట 10)**

గౌ॥ మౌల్వీ అబ్దుల్ కరీం కాలీద్ గారు ఘానాలో రక్త క్యాన్సర్‌కు గురి అయినారు. వారి చికిత్స కోసం హుజూర్ (ర) గారికి దుఆ కొరకు ఉత్తరం వ్రాయడం జరిగింది. తమరు (ర) వారి మెడికల్ రిపోర్ట్సు తెప్పించి లండన్‌లో గల అహ్మదీయ వైద్యులందరితో ఒక బోర్డు ఏర్పాటు చేసి వారి రిపోర్ట్సులను పరిశీలించి సలహా ఇవ్వమని ఆదేశించినారు. ఈ రోగానికి అల్లోపతిలో మందు లేనందున వైద్యుల సలహా మేరకు హుజూర్ (ర) హోమియోపతి వైద్యము చేయించుకోవాలని నిర్ణయించారు, మరియు వారి కోసం దుఆ కూడ చేసినారు. ప్రతి వారం వారికి క్రొత్త రక్తం ఎక్కించే వారు, వారి రక్త స్థాయి అత్యల్ప స్థాయికి పడిపోయేది. ఆఫ్రికాలో గల పెద్ద వైద్య కళాశాలలో వారు ప్రోఫేసర్ల ఆధ్వర్యంలో వైద్య సేవలు పొందుచుండిరి. అయినా కోలుకోలేదు. అలాంటి సమయంలో హోమియోపతి వైద్యం అందించబడింది. దీనికి తో పాటు హుజూర్ (ర) గారి ప్రత్యేక దుఆలు మరియు అల్లాహ్ దయ వలన మౌల్వీ సాహెబ్ జబ్బులో మార్పు లక్షణాలు కనిపించాయి. కొన్ని వారాలలో వారు పూర్తిగా కోలుకునాన్నరు. ఇది ఎలా సాధ్యమైనదని వైద్యులు ఆశ్చర్యపోయారు. చివరకు వైద్యులు వైద్య పరీక్షలు చేసి కోలుకున్నట్లుగా గుర్తించి వారిని ఇంటికి పంపించారు.

ఈ సందర్భములో (హఖీఖతుల్ వహీ పేజి నెం 480-481 లో గల) ఆ అబ్దుల్ కరీం జ్ఞాపకం తాజా అయితుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో వారిని ఒక పిచ్చి కుక్క కరిచింది. అబ్దుల్ కరీం ఇక బ్రతుకడు అని ముద్ర వేసిన తరువాత కూడ అల్లాహ్ తాలా మరణం నుండి రక్షించి ఒక నూతన జీవితాన్ని ప్రసాధించాడు.

ఈ విధముగా మౌల్వీ అబ్దుల్ కరీం ఖాలిద్ పూర్తి ఆరోగ్యాన్ని పొంది బరాంగ్ అహపు తిరిగి వెళ్ళి ముబల్లిఘ్‌గా తన బాధ్యతలను నిర్వర్తించ సాగారు.

(కితాబ్ సీరత్ వ సవాఆ౦ హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్)

**హుజూర్ (ర) అనుభవాల ఆధారముగా హోమియోపతిలో మానసిక, నైతిక మరియు ఆధ్యాత్మిక వ్యాదుల చికిత్స :-**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే (ర) తమ హోమియోపతి గ్రంథములో వివిధ సందర్భాలలో చాలా స్పష్టముగా ఈ విషయం చెప్పినారు. కొన్ని రోగాలు నైతిక మరియు ఆధ్యాత్మిక రోగాలుగా కనిపిస్తాయి. కాని వాస్తవానికి అవి శారీరక రోగాలు. ఆ శారీరక రోగాలను హోమియోపతి మందులతో పూర్తిగా నయం చేయవచ్చును. ఇందుకు నిదర్శనముగా కొన్ని జబ్బులను పాఠకుల కొరకు పేర్కొనుచున్నాము.

+ హోమియో మందు లేకసీస్ గూర్చి హుజూర్ (ర) ఇలా వివరించారు:

" లేకసీస్ లక్షణాలు రోగి భయంకర అనుమానాలకు గురి అవుతాడు, ఇతరులందరు తనకు వ్యతిరేకముగా మాట్లాడుచున్నట్లు, తను తిను, త్రాగు వస్తువులలో ఏదైన కల్పినట్లు ఆలోచిస్తూ ఉంటాడు. అతడు తన సమీప బంధువులను కూడ అనుమానిస్తాడు. ఆ తరువాత ఈ లక్షణాలు అధికమవుతాయి. ఇలాంటి రోగికి లేకసీస్ మందు ఇవ్వడం అనివార్యము."

(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 లతో మార్పులు, చేర్పుల తరువాత ముద్రణ ఇస్లామా బాద్ యు.కే. పుట:547)

ఈ మందు గూర్చి మరో ఉదాహరణ హుజూర్ (ర) ఇలా వివరించారు:

" దొంగతనం చేయుఅలవాటు గల ఒక అమ్మాయి నా వద్దకు తీసుక రాబడింది. దొంగతనం ఎందుకు చేస్తున్నావని ఆ అమ్మాయిని ప్రశ్నిస్తే, అల్లాహ్ ఆజ్ఞాపించాడు గనుక నేను దొంగతనం చేస్తున్నాను. అని సమాధానం ఇచ్చింది. ఇలాంటి రోగ లక్షణాలు గల వారికి లేకసీస్ మందు ఇవ్వాలి, అల్లాహ్ ఆదేశంతో అతని ఆజ్ఞను నిరాకరించుట, ధార్మిక ధోరణి అసాధారణ స్థితికి చేరుకుంటుంది. ఈ తీవ్రత లేకసీస్‌కు సంబంధించినది. దీని భయంకర లక్షణమేమనగా, ఎవరినైన హత మార్చమని అల్లాహ్ ఆజ్ఞాపించాడని ఆ జబ్బు గల వ్యక్తి ఆలోచిస్తాడు. ఈ జబ్బు గల వారు కొన్ని సందర్భాలలో ఇతరులను హతమార్చుతారు. లేదా హత మార్చుటకు ప్రయత్నం చేస్తారు. "

(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 లతో మార్పులు, చేర్పుల తరువాత ముద్రణ ఇస్లామా బాద్ యు.కే. పుట:548)

హుజూర్ (ర) ఇలా ఉపదేశించారు:" డా॥ కేంట్ ఆలోచన ప్రకారముగా ఈ మందు ప్రయోజనం ఒక్క ప్రత్యేక ప్రాంతముతో ముడిపడి లేదు. అన్ని ప్రాంతాలలో ఈ మందు ప్రయోజనం గలదని నిర్ధారించదమైనది. ప్రపంచ చెడు మానవుల, దారి తప్పిన వారిలో మందు తీవ్రత లేకసీస్ విషయంలో యుండును. అనగా తీవ్రమైన ఈర్ష్య, దురాలోచన, అల్లరుల వైపు ఆలోచన ఉండును. "

(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2

లతో మార్పులు, చేర్పుల తరువాత ముద్రణ ఇస్లామా బాద్ యు.కే. పుట:540)

**హోమియోపతి మందు సల్ఫర్ గూర్చి ఇలా బోధించారు.**

“సల్ఫర్ రోగికి ఫిలాసఫర్ కావాలనే కోరిక అధికముగా ఉంటుంది. మానసికముగా కొందరు ఫిలాసఫర్ అయితారు. ఈ కోరిక పిచ్చిగా మారినదైతే ఎక్కువ శక్తి సల్ఫర్ మందు ఒకటి, రెండు సార్లు వాడించినట్లైతే చాలా ఉపశమనం కల్గుతుంది. ఇందులో కొందరు ఆర్థిక ఫిలాసఫర్ లాగా మారుతారు. అనుక్షణం స్కీంలు తయారు చేస్తారు. కాని ఒక్కటి కూడ కార్యరూపం దాల్చదు. వీరిలో బద్ధకము ఎక్కువ, ఏ పని చేయాలనిపించదు, తమ ఆలోచనలో ఖైదీలుగా ఉంటారు. ఇలాంటి లక్షణాలు గల వారికి కూడ ఎక్కువ శక్తి గల సల్ఫర్ చికిత్స చేయించవచ్చును. ”

(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 లతో మార్పులు, చేర్పుల తరువాత ముద్రణ ఇస్లామా బాద్ యు.కే. పుట: 784)

+ కేముమేలా అను ముఖ్యమైన మందు వాడకం, రోగి యొక్క గుర్తింపు మరియు అతనిలో యుండు లక్షాణాలను వివరిస్తూ హుజూర్ (ర) ఇలా వివరించారు.

“ కేముమేలా రోగిలో విశాల హృదయం లేకుండుట ప్రధానమైన లక్షణం. అతని స్వభావములో పిసినారి తనం వుండును. ఇతరులను లెక్కచేయడు, ఇతరుల బాధను , అవసరాలను గుర్తించడు, తన విషయంలో చాలా జాగ్రతలు పాటిస్తాడు. అనుక్షణం తన గురించి ఆలోచిస్తాడు, ఇతరులను కోపగించుకోవడం కూడ ఆ స్వభావ లక్షణము. ”

(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 లతో మార్పులు, చేర్పుల తరువాత ముద్రణ ఇస్లామా బాద్ యు.కే. పుట: 271)

**+ మరొక ప్రత్యేకమైన మందు నేట్రం మోర్ ను గూర్చి హుజూర్ (ర) ఇలా వివరించారు.** ‘‘నేట్రం మోర్ రోగి కల్పితమైన ప్రేమలో చిక్కుకొని ఉంటాడు. కొందరు వృద్ధ వయస్సు స్త్రీలు కూడ ఇలాంటి కల్పితమైన ప్రేమలో చిక్కుకొని వుంటారు. ప్రేమకు చికిత్స మందుతో చేయదలచినచో అలాంటి స్త్రీల వైద్యము నేట్రం మోర్‌తో చేయవచ్చును. ”

(హోమియోపతి పుస్తకం, నూతన ప్రచురణ భాగం 1,2 లతో మార్పులు, చేర్పుల తరువాత ముద్రణ ఇస్లామా బాద్ యు.కే. పుట: 619)


**అహ్మదియ్యా జమాఅత్ సభ్యులందరికి**
**123వ జల్సా సాలాన ఖాదియాన్**
**“ శుభాకాంక్షాలు ”**

**దుఆలు కోరు వారు:**

**షబ్బీర్ అహమ్మద్ యాకూబ్, ముబల్లిఘ్ ఇంచార్జ్, జిల్లా ఖమ్మం & నల్గొండ, (తెలంగాణ).**


**చివరి పలుకులు :**

హోమియోపతి చికిత్సా పద్ధతిని జమాఅత్ సభ్యులకు పరిచయం చేసి ఉచిత వైద్యాన్ని సాధారణమైనదిగా చేసి మానవాళికి హుజూర్ (ర) ఎంతో మేలు చేసినారు. వాస్తవానికి నేడు అహ్మదీయ సభ్యులు నిత్యజీవితంలో కల్గు బాధలకు స్వయంముగా హోమియోపతి మందుతో వైద్యము చేసుకుంటున్నారు. దీని వలన వారి ఆరోగ్యం మంచిగా ఉంటుంది. అంతేగాకా వైద్యుల చార్జీల నుండి, ఆసుపత్రుల చుట్టు తిరుగుట నుండి మరియు మందుల కొనుగోలుకు యగు భారీ ఖర్చుల నుండి విముక్తి కల్గింది. వారు తమ అవసరాలల్లో ఇరుగు పొరుగు వారికి హోమియోపతి ఉచిత చికిత్స చేస్తూ మానవ సేవలో నిమగ్నమైయున్నారు.

మన ప్రియతమ నాయకులు హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ (అ) వైద్యులను, పరిశోధకులను రోగులనుద్దేశించి ఇలా హితబోధ చేసినారు.

“ప్రతి అహ్మదీ డాక్టరు మరియు పరిశోధకుడు మానవాళి పట్ల సానుభూతి ఆపేక్షతో రోగులకు చికిత్స చేయాలి. అల్లాహ్ దయ వలన మన డాక్టర్లు (రబ్వా ఆసుపత్రులలో మరియు ఆఫ్రికా ఆసుపత్రులలో) కూడ తమ మందులపై **హువశ్శాఫి** అని వ్రాస్తారు. ప్రపంచములో గల ప్రతి డాక్టరు ఇలా వ్రాసి దాని వెంట అనువాదము కూడ వ్రాసినట్లయితే అది మంచి ప్రభావాన్ని చూపును. అల్లాహ్ అనుగ్రహాన్ని ఆకర్షించును. ఆ డాక్టర్ల హస్తములో స్వస్థతపొందే గుణము పెంపొందించును. అదే విధముగా రోగులు ఆ డాక్టరు నాకు ఆరోగ్యాన్ని ప్రసాదించును, ఆ ఆసుపత్రి చాలా భాగుంది , అక్కడే నాకు వైద్యం అందిస్తే నా రోగం దూరమగును అని ఆలోచించరాదు. వసతులను వినియోగించుకోవచ్చును గాని పూర్తిగా వాటిపై ఆధారపడ కూడదు. పూర్తి స్వస్థతను నొసంగువాడు అల్లాహ్ తాలా యని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.

(జుమా ప్రసంగం: 19 డిసెంబర్ 2008, హువ శ్శాఫి లండన్ జులై 2009, పుట 2-3)

హుజూర్ గారి ఆదేశాలనుసారముగా హోమియోపతి చికిత్స పద్ధతిని అర్థం చేసుకొని దానిని వినియోగించు అనుగ్రహమును అల్లాహ్ తాలా మనందరికి ప్రసాదించు గాకా!, మరియు అహ్మదీయులందరికి శారీరక, ఆధ్యాత్మిక, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని రోగులందరికి స్వస్థత కలుగాలని మరియు పీడిత మానవత్వానికి గొప్ప సేవలందించు అనుగ్రహాన్ని కూడ ప్రసాదించుగాకా!

**(ఆమీన్).**


**అహ్మదియ్యా జమాఅత్ సభ్యులందరికి**
**123వ జల్సా సాలాన ఖాదియాన్**
**“ శుభాకాంక్షాలు ”**

**దుఆలు కోరు వారు:**

**షేక్ మీరా, జమాఅత్ అహ్మదీయ అమలాపురం, జిల్లా తూర్పు గోదావరి, (ఆంధ్ర ప్రదేశ్).**

# మూడవ ప్రపంచ యుద్ధం నుండి మానవాళిని రక్షించుటకు అహ్మదియ్య జమాఅత్ ప్రయత్నాలు.

(వ్యాస కర్త: హిదాయతుల్లాహ్ మండాషి, అనువాదము : ముహమ్మద్ ఇస్మాయిల్ కాట్రపల్లి)

నేడు ప్రపంచములో ఎటు చూసిన అశాంతి, ఆందోళన, అన్యాయాలు, అక్రమాలు మరియు కలతలే కనిపిస్తున్నాయి. మానవుడు ప్రాపంచికం, స్వార్థం, స్వలాభపేక్షలో మునిగిపోతున్నాడు. ప్రజలు స్థిరముగా లేరు, జాతులు కూడ అందోళన చెందుతున్నాయి. దేశాలన్ని ఒక్కొక్క క్షణమును ప్రమాదముగానే పరిగణిస్తున్నాయి. చిన్న చిన్న బేధాభిప్రాయాలకే అణ్వాయుధాలు ప్రయోగిస్తామని ఒక దేశం మరొక దేశాన్ని బెదిరిస్తుంది. ప్రతి దేశం తన రక్షణ కోసమని, లేదా శత్రువును అంతమొందించాలనే ఉద్దేశంతోనే మారణాయుధాలను తయారు చేయుటలో పోటి పడుచున్నాయి. ఇలా మారణాయుధాల తయారిలో ఒకరిని మించి మరొకరు ముందుకు పోతున్నారు.

ఈ భయానక పరిస్థితుల్లో ప్రజలు ఆందోళన, అశాంతితో ఉన్నారు. మరియు జాతులలోను శాంతి లేకపోవడం కనిసిస్తుంది.

ఈ పరిస్థితులు నెలకొనడానికి ముఖ్య కారణం అల్లాహ్‌కు దూరముగా ఉంటూ, విశ్వ దయా సాగరుడైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన విశ్వవాప్త, శాశ్వత ధర్మ శాస్త్రమైన పవిత్ర ఖుర్‌ఆన్ సందేశాన్ని విశ్వసించక పోవడమే.

అందుకే పవిత్ర ఖుర్‌ఆన్ బోధలను అనుసరిస్తూ అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చుకోనంత వరకు ప్రపంచానికి నిజమైన శాంతి లభించడము కష్టమే. అందువలనే ప్రతి శతాబ్ధములో పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను నేర్పించుటకు అల్లాహ్ తాలా ముజద్దిద్‌లను, అవ్‌లియాలను పంపినాడు. వారు దైవవాణి ప్రకారం పవిత్ర ఖుర్‌ఆన్ బోధనల వాస్తవాన్ని ప్రపంచానికి అందజేసేవారు. ఇలా పద్నాల్గువ హిజ్రి శతాబ్ధంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చాయ రూపంలో ఒక అవతారున్ని గుర్చి పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హదీసులలో పేర్కొన్నట్లుగా పూర్తి గావలసి యుండెను. కావున దైవ వాగ్ధానాలు మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారం హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్ గారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు చాయ రూపంగా మసీహ్ మౌవూద్‌గా అవతరించినారు.

రాబోవు మసీహ్ మౌవూద్‌ను గూర్చి "**యజఉల్ హర్‌బ్**" అనగా వారు యుద్ధ పరంపరను అంతం చేసి శాంతి, భద్రతను స్థాపింపజేయునని భవిష్యవాణి గలదు. కావున హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ మసీహ్ మౌవూద్ ఖాదియాని అలైహిస్సలాం ఇట్లు తెల్పినారు:

"నేను అత్యంత వినయ, విధేయతలతో ముసల్మాను ఉలమాలకు, క్రైస్తవ పాస్టర్లకు మరియు హైందవ పండితులకు ఈ కర పత్రము పంపుచూ తెల్పునదేమనగా, నేను నైతిక, సామాజిక మరియు విశ్వాస బలహీనతల, తప్పుల సంస్కరణకై ప్రపంచానికి పంపబడ్డాను. నేను హజ్రత్ ఈసా (అ) స్థానంలో ఉన్నందున నేను మసీహ్ మౌవూద్ అనబడుదును. ఎందుకనగా నాకు అసాధ్య నిదర్శనాలతోను, పవిత్ర బోధనలతోను సత్యాన్ని ప్రపంచములో వ్యాపింపజేయాలని ఆజ్ఞాపించబడింది. అంతేగాకా మతం పేరుతో ఖడ్గం ఎత్తుట, ధర్మం మాటున దైవ దాసుల రక్తాన్ని చిందుటకు నేను వ్యతిరేకిని. మరియు ప్రపంచములో నాకు శత్రువులు ఎవరు లేరని సమస్త ముస్లింలకు, క్రైస్తవులకు మరియు హైందవులకు, ఆర్యులకు స్పష్టం చేస్తున్నాను. ఒక దయామయి తల్లి తన పిల్లలను ప్రేమించినట్లుగా లేదా అంతకు మించి నేను సమస్త ప్రాణులను ప్రేమిస్తున్నాను. నేను కేవలం సత్యాన్ని హత్య చేయునట్టి అసత్య విశ్వాసాలకు మాత్రమే శత్రువును. మానవుడి పట్ల సానుభూతి నా విధి. అదే విధముగా అసత్యం, అన్యారాధన, హింస మరియు అన్ని రకాల దుష్కార్యాలను, అన్యాయాన్ని, చెడు ప్రవర్తనలను అసహించుకోవడం నా నియమము. "

(అర్బయీన్ , రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 343-344)

**ఇస్లాం శాంతి, భద్రతల మరియు సంధి, సమారస్యతల ధర్మం:**

ప్రపంచములో శాతి స్థాపనకై మత సంబంధ విషయాలలో బలవంతం, నిర్బంధము ఉండరాదు. కావున అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు తెలిపెను. **లా ఇక్రాహ్ ఫి ద్దీన్.** (బఖ్రాహ్:257 ) అనగా ధర్మంలో నిర్బంధము లేదు. మరో చోట ఇలా తెల్పినాడు:-

**వఖులిల్ హఖ్ఖ్ మిర్రబ్బికుం ఫమన్ షా అ ఫల్ యూమిను వమన్ షాఅ ఫల్‌యక్‌ఫుర్.**

అనువాదము: మరియు వారితో ఇట్లనుము: " ఇది మీ ప్రభువు తరుపు నుండి వచ్చిన సత్యం. కావున ఇష్టం ఉన్న వారు దీనిని విశ్వసించవచ్చును, ఇష్టం లేని వారు దీనిని తిరస్కరించ వచ్చును." ( అల్ కహఫ్: 30)

ప్రపంచ శాంతి భద్రతల స్థాపనకు అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో " ప్రపంచములో అవతరించిన ప్రవక్తలను, సందేశ హరులను మరియు ఋషులను, మునులను, అవతార పురుషులను గౌరవించాలని బోధించినాడు. ఎందుకనగా అల్లాహ్ ప్రవక్తలు అన్ని జాతులలో అవతరించారు.

ఈ విషయమునే పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు: **వలి కుల్లి ఖౌమిన్ హాద్** అనువాదము: ప్రతి జాతిలోను అల్లాహ్ తాలా అవతారులను అవతరించాడు. (అర్రఅద్ :8) మరియు **వ ఇన్ మిన్ ఉమ్మతిన్ ఇల్లా ఖలాఫిహా నజీర** (ఫాతిర్ :25) అనువాదము: ప్రపంచములోని ప్రతి జాతి వద్దకు అల్లాహ్ తాలా ప్రవక్తలను మరియు అవతార పురుషులను పంపినాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: ఏ జాతి అవతారున్ని విమర్శించకుండా మరియు పవిత్ర సంధి చేసుకొను ధర్మం ఇస్లాం మాత్రమే. జాతుల మధ్య సంధి కుదిర్చిన పవిత్ర ఖుర్‌ఆన్‌యే గౌరవించదగినది. ఇదే ప్రతి జాతి ప్రవక్తను బలపర్చింది. (శాంతి సందేశము: 30)

మానవుడు సృష్టిలో సర్వోత్తమ ప్రాణి, ఆదమ్ సంతానం అయినందు వల్ల అందరు సమానమే అనే మరోక ముఖ్య విషయాన్ని ఇస్లాం ధర్మము గుర్తుచేస్తుంది. ఈ విధముగా ఇస్లాం ధర్మము జాతులన్నింటి మధ్య గల భేధాలన్నింటిని రూపుమాపి సమానత్వాన్ని నెలకొల్పింది.

కావున అల్లాహ్ పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇలా తెల్పుచున్నాడు:

**వజ్ అల్‌నా కుం షుఊబన్ వ ఖబాయిలా లి తఆరఫు ఇన్న అక్రమమకుం ఇందల్లాహి అత్‌ఖాకుం ఇన్నల్లాహా అలీమున్ ఖబీర్.**

అనువాదము: ఓ మానవులారా! నిశ్చయముగా మేము మిమ్ములను ఒక పురుషుడు ఒక స్త్రీ నుండి పుట్టించాము. మీరు ఒకరినొకరు గుర్తుంచుకొనుటకు మిమ్ములను వివిధ జాతులుగా మరియు తెగలుగా విభజించాము. నిశ్చయముగా మీలో అధిక దైవభీతి గలవారే అల్లాహ్ దృష్టిలో అధిక గౌరవం పొందువాడు. నిశ్చయముగా అల్లాహ్ సర్వజ్ఞుడు, సర్వం ఎరిగినవాడు.

( అల్ హుజ్‌రాత్ : 14)

ఇందుకు సంబంధించి ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచం ముందుంచిన అనిర్వచనీయ బోధనలు ఇలా ఉన్నాయి. ఓ ప్రజలారా! జాగ్రతగా వినండి, మీ ప్రభువు ఒక్కడే, మీ తండ్రి ఒక్కడే. మరల జాగ్రతగా వినండి!. అరబ్బులకు ఏ అరబ్బేతరులపై ఎలాంటి విశిష్టత లేదు. అదే విధముగా ఏ అరబ్బేతరునికి అరబ్బులపై ఎలాంటి విశిష్టత లేదు. తెల్లవారికి నల్లవారిపై గాని, నల్లవారికి తెల్లవారిపై గాని ఎటువంటి విశిష్టత లేదు. ఏవరైన కూడ ఏదైనా స్వీయ విశిష్టతలతోనే ఇతరుల కన్న ముందుండ గలరు.

( ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ )

ప్రపంచం అశాంతి, ఆందోళనకు గురవుతు నలువైపుల నుండి ప్రపంచ యుద్ధ సూచనలు కనిపిస్తున్నాయి. నేటి ఈ కాలంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ చివరి సందేశమును మరియు ఇస్లాం శాంతియుత బోధనలను ప్రపంచములో వ్యాపింప జేయవలసిన అవసరం ఎంతైనా కలదు. ప్రపంచములో నిజమైన శాంతి భద్రతలు అల్లాహ్ వైపు నుండి వచ్చిన అవతారుల ద్వారా మాత్రమే స్థాపించబడుతాయి. ఈ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ శాంతి స్థాపన సిద్ధాంతాలను ప్రపంచమంతట వ్యాపింప జేసినారు.

**ప్రపంచ శాంతి స్థాపనకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మహాద్భుత కృషి.**

నేటి కాలంలో అల్లాహ్ తాలా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానిను మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్ అలైహిస్సలాంగా మరియు వారికి ఒక జమాఅత్‌ను, గొప్ప ఖలీఫాలను ఏర్పాటు చేసినాడు. వారు (అ) సుమారుగా 80కి పైగా పుస్తకాలను రచించిరి. వాటిలో ప్రపంచ శాంతి, భద్రతల స్థాపనకు సంబంధించిన బోధనలు మరియు గొప్ప సూచనలు చేసినారు. ఈ సూచనలపై ఆచరించినప్పుడు మాత్రమే ప్రపంచ శాంతి, భద్రతలు సాధ్యమవుతాయి.

వారు (అ) పవిత్ర ఖుర్‌ఆన్, హదీస్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయాన్ని ప్రస్తావిస్తూ జిహాద్ యొక్క వాస్తవికతను తెల్పుటతో పాటు , జిహాద్ పట్ల ముసల్మానులలో గల దురభిప్రాయాన్ని తప్పని నిరూపించిరి. అంతేగాకా ధార్మిక ఉగ్రవాదాన్ని రూపుమాపి సాధారణ శాంతి స్థాపనకై ముఖ్యమైన మరియు గట్టి సూచనలు చేసినారు. వీటిపై నడవకుండా మత ఛాందసత్వాన్ని రూపుమాపుట సాధ్యం కాదని తెల్పిరి:

"నేటి కాలములో అనాగరికులు అనుసరిస్తున్న జిహాద్ విధానం నిజమైన ఇస్లాం జిహాద్ విధానం కాదు. ఇది స్వార్ధ ఆత్మ ప్రేరణ లేదా వట్టి స్వర్గపు తలంపులు మరియు అసంబద్ధ చర్యలు. ఇవే ముసల్మానులలో వ్యాపించాయి. "

(గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జిహాద్ , రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 9-10)

మరల వారిల తెల్పిరి: " వాస్తవానికి జిహాద్‌కు సంబంధించి వీరి హృదయంలో గల భావన సరైనది కాదు. దీని మొదటి అడుగే మానవ సానుభూతిని నాశనం చేయును."

మరల వారిట్లనిరి: " ఇది మంచి పనే అవుతుందా?. ఒక వ్యక్తి బయటికి వెళ్లాడు. వారితో మనకు ఎలాంటి సంబంధము లేదు. వారి పేరు కూడ మనకు తెలియదు. వారికి మనము తెలియదు. కాని మనం వారిని చంపాలనే ఉద్దేశంతో తుపాకితో హత్య చేయుట విస్వసనీయత అవుతుందా? . ఇదే మంచి పని అయినచో, ఇలాంటి మంచి పనులు చేయుటలో మానవుని కన్న మృగాలే ముందుంటాయి. ఎలాంటి నేరాధారము లేకుండానే మనం అనవసరముగా మనకు తెలియని మరియు మనలను ఎరుగని వారిని అజాగ్రత్తగా ఉండగా కత్తితో ముక్కలు ముక్కలు చేయమని లేదా తుపాకితో హత్య చేయమని అల్లాహ్ తాలా మనకు ఆజ్ఞాపించినాడా?. ఒక నిర్ధోషికి, ఒక నిరపరాధికి, ఏలాంటి ప్రచారం చేయకుండానే దైవ దాసుల్ని హత్య చేసినచో మీకు స్వర్గం లభిస్తుందని నేర్పే ధర్మం అల్లాహ్ ధర్మమే అవుతుందా? విచారించదగిన మరియు సిగ్గు పడాల్సిన స్థానము ఇది. ఒక వ్యక్తితో మనకు ఎలాంటి శత్రుత్వం లేదు, కనీసం ఎరుగనైన ఎరుగము. వారు ఏదైనా దుకాణంలో తన పిల్లల కోసం ఏదైనా వస్తువు కొంటుండగా లేదా మరేదైనా పనిలో నిమగ్నమై ఉండగా అకారణంగా, అసంబద్ధంగా మనం వారిని పిస్తోలుతో కాల్చి వేసి వారి భార్యను విధవను, వారి పిల్లలను అనాథలుగా మరియు వారి ఇంటిని శోకంలో ముంచినచో ఇది సమంజసమే అవుతుందా?. ఈ పద్దతి ఏ హదీస్‌లో వ్రాయబడంది. లేదా ఏ సూక్తిలో పేర్కొనబడింది. ఏ మౌల్వీ అయినా దీనికి సమాధానం చెప్పగలడా?. అవివేకులు జిహాద్ పేరు విని, దాని మాటున తమ స్వార్ధ ప్రయోజనాలు పొంద జూస్తున్నారు. లేదా ఉన్మాదంతో రక్తపాతం సృష్టిస్తున్నారు. ఈ కాలంలో ముసల్మానులను మతం పేరుతో

ఎవరు హింసించనప్పుడు, వీరు ఏ ఆజ్ఞా ప్రకారం నిర్దోషులైన ప్రజల్ని హత్య చేయునున్నారో నాకు ఆశ్చర్యం కల్గుతుంది.

( గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జిహాద్, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 11-13)

జిహాద్ పై గల దురాభిప్రాయాన్ని సంస్కరించే ప్రయత్నం చేయకపోవుట వల్ల దుష్ఫలితాలు:-

హుజూర్ అలైహిస్సలాం కాబూల్ అమీర్‌కు జిహాద్‌పై గల దురాభిప్రాయాన్ని మార్చుకోవాలని చెప్పడంతో పాటు నేడు మన ముందు ఉన్న భయానక స్థితి గురించి కూడ వివరించినారు. అలాగే ప్రపంచ శాంతి స్థాపనకై వారు (అ) క్రైస్తవ పాస్టర్లకు మరియు క్రైస్తవ అధికారులను న్యాయముగా వ్యవహరించాలని, ఆందోళన కల్గించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు:-

పవిత్ర ఖుర్‌ఆన్ జిహాద్ గురించి బోధించడం లేదని నేను అనేక సార్లు పేర్కొన్నాను. వాస్తవం ఏమిటనగా ఇస్లాం ప్రారంభ కాలంలో కొందరు వ్యతిరేకులు ఇస్లాంను ఖడ్గంతో నిలువరించాలనే గాకా పూర్తిగా అంతమొందించాలని చూసారు. కావున ఇస్లాం తన ఆత్మ రక్షణకై అటువంటి వారిపై మాత్రమే ఖడ్గం ఎత్తింది. ఇస్లాంను స్వీకరించెదరు లేదా హతమార్చబడెదరు అని వారిని గురించి తెలియజేసింది. ఈ అనుమతి పరిమిత కాలం వరకే తప్ప శాశ్వతం కాదు. మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలం తరువాత చక్రవర్తుల తప్పుల వలన లేదా వారి స్వార్థం ప్రయోజనాల వలన తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు ఇస్లాం బాధ్యత వహించదు. ఎవరైనా అమాయక ముసల్మానులను మోసం చేయడానికి పదే పదే జిహాద్ అంశాన్ని లేవనెత్తిచో, వారి విషపు అలవాట్లను వీరు ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నారని అర్థం. పాస్టర్లు వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకొని, ఇస్లాం లో జిహాద్ మరియు బలవంతముగా ముసల్మానులుగా మార్చే ఆదేశం ఎక్కడా లేదని నొక్కి చెబితే ఎంతో భాగుంటుంది. ఏ గ్రంథములో “ధర్మంలో బలవంతము లేదు” (బఖరహ్: 257) అనే సూక్తి నేటికి గలదో, ఆ ధర్మము జిహాద్ గురించి బోధిస్తుందని మనం దురభిప్రాయ పడవచ్చా? ఏదేమైనా ముల్లాల గురించి ఇక్కడ ప్రస్తావించవలసిన అవసరం లేదు. పాస్టర్లకు తెలియ జేయునదేమనగా! వారు నిజముగా, సరైన మరియు ప్రభుత్వాధికారులకు మేలు చేసే విధానాన్ని ఎంచుకోవాలి. ”

(గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జిహాద్ , రుహాని ఖజాయిన్ సంపుటి 17, పుటలు 31- 32)

మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ కాలంలో బ్రిటన్ ప్రభుత్వానికి సూచనలు చేస్తూ ఇలా పేర్కొన్నారు. : “ దేశంలో అశాంతి, తిరుగుబాటును లేవనెత్తే ఈ భయాంకర నిందల నుండి పాస్టర్లను నిలువరించుట అని వార్యమని నేను మన ఉపకార ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. పాస్టర్ల ఈ నిరాధార ఆరోపణల వలన ఇస్లాం మతస్థులు ఇస్లాం ను వీడుట సాధ్యం కాదు గాని, ఈ నిందల వలన ప్రజలకు జిహాద్‌ను గుర్తు చేసినట్లు అవుతుంది. వారు అలసత్వం నుండి మేల్కొంటారు.”

(గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జిహాద్ , రుహాని ఖజాయిన్ సంపుటి 17, పుటలు 7-9).

హుజూర్ అలైహిస్సలాం శాంతి స్థాపన, ప్రజలను పరస్పరం ప్రేమ సంధి వైపు మరల్చాలని తెల్పుచూ ప్రభుత్వాధికారులకు ఇట్లు వ్రాసిరి:- “నా దృష్టిలో వర్తమాన కాలంలో రష్యా ప్రభుత్వం అనుసరించిన విధానమే గొప్పది. అదేమిటనగా, ప్రయోగాత్మకంగా కొన్ని సంవత్సరాల పాటు ప్రతి వర్గం వారు తమ రచనలలోను మరియు ఉపన్యాసాలలోను ఉద్దేశ పూర్వకముగా లేదా సూచన ప్రాయముగానైనా ఎట్టి పరిస్థితులలోను పర ధర్మం గురించి ప్రస్తావించకుండా నిలిపివేయాలి. అయితే తమ ధర్మ గొప్పతనాన్ని తెల్పవచ్చును. ఇలా చేస్తే కొత్తగా ఏర్పడిన మనస్పర్థలు తొలిగిపోవును. పాత జ్ఞాపకాలను మర్చిపోతారు. మరియు ప్రజలు పరస్పరం ప్రేమానురాగాలతో సంధి వైపు మరలుతారు. మరియు జాతుల మధ్య చిగురించిన ఈ ప్రేమ, ఐక్యతలను చూసి సిందు అనాగరికులు ప్రభావితులై ఒక ముస్లిం సోదరునిపై సానుభూతి చూపినట్లుగానే క్రైస్తవులపైనా సానుభూతి చేపెదరు. ”

(గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జిహాద్ , రుహాని ఖజాయిన్ సంపుటి 17, పుటలు 22).

నిష్పక్షపాతం, సామాజిక శాంతి మరియు ఏకాభిప్రాయ స్థాపనకు ఈ యుగ అవతారుడు మరియు న్యాయ నిర్ణేత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందు చూపుగల ఈ ప్రతిపాదనలపై అమలు చేసే భాగ్యము మరియు అవకాశం ఎవరికి లభించకపోవుట చాలా విచారకరం. అందుకే నేడు నూరు సంవత్సరాల తరువాత కూడ ఉగ్రవాద ఘటనలు నిత్యకృత్యాలైనాయి. రోజురోజుకు ప్రపంచమంత అశాంతి మరియు కలతల సుడి గుండాలలో చిక్కుకు పోతుంది.

**సర్వ లోకాల ప్రభువు:**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శాంతి స్థాపనకై ప్రపంచం ముందు దైవం సర్వ లోకాలకు ప్రభువు అని తెల్పినాడు. ఎలాగైతే మన ప్రభువు తనను విశ్వసించే వారితోనూ మరియు విశ్వసించని వారితోను ఒకేలా ఏ విధముగా వ్యవహరించునో, అదే విధముగా మన నడవడిక కూడ ఉండాలి. వారు ఏ మతానికి చెందిన వారైనను, వారు ఏ దేశానికి చెందిన వారైనను ప్రతి మనషిని , మనిషిగా భావించి, అల్లాహ్ సృష్టిగా తలచి వారితో ప్రేమానురాగాలతో వ్యవహరించాలి.

దీనిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు: సమస్త ప్రాణులతో సానుభూతితో వ్యవహరించవలెను అనునదే నా నియమము. ఒక వ్యక్తి తన పొరుగు వాడైన హిందువు ఇంటికి నిప్పంటుకోగా చూసి దానిని ఆర్పుటకు వారికి సహాయం చేయనిచో అలాంటి వ్యక్తి నా సమాజపు వ్యక్తి కాదని నేను నిశ్చయముగా తెల్పుచున్నాను. నా సహచరులలో ఒకరు ఒక క్రైస్తవున్ని ఎవరో హత్య చేస్తుండగా చూసి అతన్ని కాపాడుటకు ప్రయత్నించనిచో అలాంటి వాడు మాలోని వాడు కాదని నేను సక్రమముగా తెల్పుచున్నాను. నాకు ఏ జాతితో శత్రుత్వం లేదని నేను ప్రమాణ పూర్వకముగా నిజమును తెల్పుచున్నాను. సాధ్యమైనంత వరకు వారి విశ్వాసాల్లో సంస్కరణను

కోరుకుంటున్నాను. నన్ను ఎవరైన దూషించినచో నేను ఇక్కడి న్యాయ స్థానాలలో కాకుండా అల్లాహ్ అస్థానంలోనే మొరపెట్టుకుంటాను. మరియు సాధ్యమైనంత వరకు మానవ జాతిపట్ల సానుభూతిని చూపెదను. ”

(సిరాజే మునీర్, రూహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 28).

సర్వ ధర్మాల సాధ్ధకులను మరియు అవతారులను గౌరవించాలి:

ప్రపంచ శాంతి స్థాపన కోసం అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక సిద్ధాంతమును తెల్పిరి. అదేమనగా! ప్రతి జాతిలో అల్లాహ్ అవతారులు అవతరించారని, వారందరిని గౌరవించి వారికి మర్యాద నివ్వాలని వారు సూచించిరి. ఈ విధముగా వారు జాతుల ఐఖ్యతకు ఒక గట్టి పునాది వేసిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి: “ ఓ ప్రియులారా! ప్రాచీన అనుభవం, పదే పదే పరిశీలించిన తరువాత తెలిసిన వాస్తవమేమనగా, వివిధ జాతుల ప్రవక్తలను మరియు సందేశహరులను అవమానించినట్లు వారిని గూర్చి ప్రస్తావించుట, వారిని దూషించుట ఒక విషం లాంటింది. దీని ఫలితముగా కేవలం శరీరమే గాకుండా ఆత్మ కూడ నాశనమవుతూ ఇహ, పర లోకాలు రెండు కూడ నాశనం చేసుకున్న వారగుదురు. ఒక దేశ వాసులు పరస్పరం ఒకరి అవతారులను మరొకరు అవమాన పరుస్తూ, వారి స్థాయిని కించ పరుస్తుంటే ఆ దేశం శాంతి యుతంగా మనుగడ సాగించలేదు. ఒకజాతి లేదా ఇరు జాతుల వారు పరస్పరం ఒకరు మరొకరి ప్రవక్తలను, అవతారులను దూషిస్తుంటే ఆయా జాతుల మధ్య ఐఖ్యత ఏర్పడదు. ”

(శాంతి సందేశం, రూహాని ఖజాయిన్, సంపుటి 23, పుట 452).

పై అంశాలే గాకా నేడు వివిధ దేశాల, ఐఖ్య రాజ్య సమితీల వాతవరణంను కూడ చెడగొట్టే అనేక కారణాలు గలవు. వాటిలో ఒకటి ప్రాచీన మత పరమైన ఘటనలు, దౌర్జన్య గాథలు. అవి నిజమైనవా? లేక కల్పితమైనవా? అని ఆలోచించకుండా వాటిని పదే పదే పుస్తకాలలో, వార్త పత్రికలలో ప్రచురించడం వలన జాతుల మధ్య విద్వేశాలు పెరుగుచున్నాయి. ఇలా పాత గాయాలను మళ్ళీ కదిలించడం వలన అవి మనస్పర్థలను, అనైతిక విష వాతవరణాన్ని పెంచుతున్నాయి. పూర్వపు దౌర్జన్యాలు గడిచిపోయాయి. ఆ దౌర్జన్య పరులు కూడ తనువు చాలించారు. కాలం మారింది, పరిస్థితులు మారిపోయాయి. నేటి తరానికి మరియు ప్రజలకు ఆ దౌర్జన్యాలతో ఎలాంటి సంబంధము లేదు.

ఇందుకు సంబంధించి అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని ప్రపంచానికి పవిత్ర ఖుర్ఆన్ బోధనల వెలుగులో పరస్పర ఐఖ్యత, సంధి, మరియు శాంతి, భద్రతల గురించి తెల్పుచూ ఇట్లనిరి: “ నేను ఎంతో విచారణతో ఈ విషయాన్ని కూడ వ్రాస్తున్నాను. ముస్లిం చక్రవర్తుల కాలంలో సిక్కు మరియు ముస్లిం ప్రభుత్వాల మధ్య కొన్ని వివాదాలు, యుద్ధాలు జరిగిన మాట వాస్తవమే. కాని ఇవన్నియు ప్రాపంచిక ప్రయోజనాలకు చెందిన అంశాలు. మరియు రాజరిక స్వార్థ కోరికల వలన జరిగిన సంఘటనలు. ప్రాపంచిక వ్యామోహం ఇలాంటి వివాధాలను మరింతగా పెంచింది. అయితే ఇటువంటి వారిపై విచారించవలసిన పని లేదు. ఇలాంటి వారు అన్ని ధర్మాలలో ఉన్నారని, వారు రాజులు, చక్రవర్తుల స్థాయిలో ఉంటూ అన్నను తమ్ముడు, తండ్రిని కొడుకు హత్యలు చేసినట్లు చరిత్ర చెబుతుంది. వీరికి ధర్మముతో, ఇహ పర లోకాలతో ఎలాంటి సబంధం లేదు. స్వార్థ పరులైన రాజులు, చక్రవర్తులు తమ స్వీయ ప్రయోజనాలను పొందడం కోసం చేసిన తప్పులను ప్రచారం చేస్తూ నేడు కొందరు విద్వేశాలను సృష్టించుటకు చేస్తున్న ప్రయత్నంలో పవిత్ర మనస్థత్వం గల వారు భాగస్వాములు కావడం సమంజసమేనా?. ఆ జాతి గడిచిపోయింది. వారి కర్మలు వారికే, మన కర్మలు మనకు చెందుతాయి. మనం మన పొలంలో వారి ముళ్ళను నాటకూడదు. కేవలం మన ముందు తరాల వారు అలా చేసినారని మనం కూడ మన మనస్సును పాడు చేసుకోరాదు.”

(సత్ బచన్ , రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 252)

ఈ సువర్ణ సిద్ధాంతము ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక తరం తరువాత మరో తరానికి మారుతూ, మనషులని తాము చేయని తప్పులకు శిక్షిస్తూ మనషుల రక్తం నగర వీదుల్లో పారిస్తూ మనషియే దైయ్యం రూపంను ధరించి సృష్టించే మారుణ హొమాలు, హింస మరియు జగడాల, సంక్షోభపు పరంపరను ప్రళయ కాలం వరకు రూపుమాపినారు.

ఈ సిద్ధాంతం ప్రకారం పుర్వపు రాజుల, చక్రవర్తుల లేదా జాతుల హింస, దౌర్జన్యాలను చూపి వాతవరణాన్ని కలుషితం చేయకుండా వ్యవహరించడం అనివార్యము. వారు చేసిన దాని ఫలితాన్ని వారే పొందారు. వాటిని తిరగతోడాల్సిన అవసరం లేదు. మనం మన కర్మల మరియు వ్యక్తిత్వ సంస్కరణకు కృషి చేస్తుండాలి. ఒకవేళ మనం తమలో శాంతి, సంధి మరియు ఐఖ్యమత్యము మరియు నిష్పక్షపాతాన్ని మనలో పెంపొందించుకున్నట్లైతే దాని మంచి ఫలితాలు మనమే అనుభవిస్తాము.

పవిత్ర ఖుర్ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వంలో వెలుగులో శాంతి భద్రతలతో నిండి ఉన్న ఈ సిద్ధాంతాలు మరియు వారి బోధనలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ప్రపంచం ముందు ప్రవేశపెట్టినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ కార్యం కోసమే తన జీవితం మొత్తంను అంకితం చేసినారు. మరియు ఈ మహోన్నత లక్ష్యము కొసమే వారు తన మరణానికి ఒక్కరోజు ముందు అనగా 26 మే 1908 నాడు కూడ “శాంతి సందేశం” అనే ఉపన్యాసాన్ని వ్రాసినారు. అందులో వారు (అ) ప్రపంచ శాంతి, భద్రతల స్థాపనకు వారు చేసిన సూచనలు ఉపదేశాలు జాతులన్నింటిని ఐక్యం చేస్తూ, ఒకే తాటిపై ప్రోగు చేయుటకు ఎంతగానో దోహదపడుతాయి.

నేడు సర్వ జాతులకు ఇదే ఏకైక మార్గం ఈ బోధనల ద్వారనే నేడు ప్రపంచంలో శాంతి భద్రతల స్థాపన సాధ్యమవుతుంది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా ఇలా తెల్పిరి: “ నేడు ఆధ్యాత్మిక ప్రగతి ఏ విధముగానైతే హజ్రత్

మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఏకమవడంతోనే ముడిపడి యున్నదో అలాగే ప్రపంచ రక్షణ కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఏకమవడంలోనే ముడిపడి యున్నది. ఎందుకనగా వారే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశాన్ని పూర్తి చేస్తూ, ప్రపంచాన్ని ప్రేమానురాగాల వైపు, సంధి చేసుకోనుట వైపు ఆహ్వానిస్తూ దాని స్థిరత్వంనకు కృషి చేస్తూ, అల్లాహ్ తాలా హక్కులను కాపాడుతూ, అల్లాహ్ తాలా కాంతిలో ప్రకాశింపజేస్తూ, ప్రపంచ శాంతికి మార్గం వేయాలని సూచించిరి.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను గూర్చి **యజ ఉల్ హర్బ్** అనగా వారు (అ) యుద్ధాలను అంతం చేయునని పేర్కొనిరి. ఆ యుద్ధాల అంతం వలనే శాంతి, సంరక్షణల సందేశము వ్యాపిస్తుంది. వారి బోధనల వెలుగులోనే మరియు ప్రవక్త ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశాల వెలుగులోనే శాశ్విత ఖిలాఫత్ పరంపర దీన్ని ముందుకు కొనసాగిస్తుండాలి. ఈ వాస్తవాన్ని నేటి ముస్లిం సమాజం మరియు మన ముస్లిం సోదరులు అర్థం చేసుకొన్నచో పాశ్చత్య దేశాలలో నిత్యం ఇస్లాంకు వ్యతిరేకముగా రగిలే క్రోధము, ఆవేదనలు అంతమవును. ఐక్యమత్యమే మహా బలం. దీన్ని నెలకొల్పుటకే అల్లాహ్ తాలా ఈ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపినాడు.

(ఖుత్బా జుమా 04-09-2009, ప్రచురణ అల్ ఫజల్ 25 డిసంబర్ 2009)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించి ప్రపంచమును మహా వినాశం నుండి రక్షించె సిద్ధాంతాలను, బోధనలను ప్రపంచం ముందు ప్రవేశపెట్టి, ప్రపంచముపు శాంతి, సంరక్షణకు పునాది వేసిరి. వారి (అ) అనంతరం వారి ఖలీఫాలు కూడ ఈ లక్ష్యంతోనే ప్రపంచములో గొప్ప పరివర్తనం తీసుక వస్తుండగా, వారి ఆధ్వర్యంలో వారి జమాఅత్ మానవ మనుగడకై ప్రపంచ నలుమూలలలో కృషి చేయుచున్నారు.

హజ్రత్ మౌలానా హాకీం నూరొద్దీన్ (ర) మొదటి ఖలీఫా గారు ఇలా తెల్పిరి: " అల్లాహ్ తాలా ఏ విధముగానైతే తన ప్రాణులపై దయ, ప్రేమ, సానుభూతితో వ్యవహరిస్తున్నాడో అదే విధముగా మీరు కూడ ఆయన ప్రాణులతో నిజమైన ప్రేమ, సానుభూతితో వ్యవహరించాలి. అల్లాహ్ యొక్క " పరిపాలకుడు " అనే లక్షణంతో చెడ్డవారు , దుర్మార్గులు కూడ లాభాన్ని పొందుతూ, ఆ లక్షణమును అవర్చుకుంటున్నారు. కావున మీరు కేవలం ముసల్మానులకే పరిమితం చేయకుండా తమ దయ, జాలి మరియు కరుణలను అల్లాహ్ ప్రాణులన్నింటిపై కురిపిస్తూ, సర్వ ప్రాణులకు సాధ్యమైనంత వరకు ఉపకారం చేయండి. అల్లాహ్ సర్వ లోకాలకు ప్రభువు. మీరు కూడ సర్వ లోకాలకు దయామయులుగా మారండి. ఇదే ధర్మ నిష్ఠత". (ఖుత్బాతే నూర్ సంపుటి 1, పుట 3)

శాంతి స్థాపన గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) మరల ఇలా తెల్పిరి: " ప్రపంచ పనులన్ని శాంతిపైనే ఆధారపడి ఉన్నవి. శాంతి లేకపోతే ఏ పని జరుగదు. అందు వల్లనే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎల్లప్పుడు శాంతిని కోరుకునే వారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, మక్కా ఆరాచక సమయంలో మరియు ఎబిసియా క్రైస్తవ పాలన కాలంలో జీవనం కొనసాగించి ముస్లిమేతరుల పాలనలో జీవితాన్ని ఎలా గడిపాలో మనకు బోధించారు. ఈ జీవిత బాధ్యతలో " శాంతి" ఒకటి. ఒకవేళ ప్రశాంతత లేకపోయినచో మనము ఏ ధార్మిక, ప్రాపంచిక కార్యములను నిర్వర్తించలేము. అందుకే శాంతిని స్థాపించుటకు కృషి చేయుమని నేను మీకు తెల్పుచున్నాను. కాని శాంతిని స్థాపించుటకు అధికారం కావలెను. ఆ అధికారం ప్రభుత్వాల వద్ద ఉన్నది. నేను ఎత్తులు వేయడానికి కాకుండా మీకు సత్యంను చేరవేయాలనే సంకల్పముతో తెల్పుచున్నాను. మీరు ప్రశాంతముగా జీవించుటకు, అభివృద్ధి చెందుటకు శాంతి ప్రియమైన జమాఅత్‌గా మారండి. ఇందుకు ప్రతిఫలాన్ని ప్రజలతో ఆశించకుండా కేవలం అల్లాహ్‌తోనే ఆశించండి. శాంతియుత వాతవరణం లేకుండా ఏ ధర్మము విస్తరించదని, ప్రగతిని సాదించలేదని గుర్తుంచుకొండి. దీనితో పాటు నేను మరో విషయాన్ని తెల్పుచున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనల ద్వారా మనకు తెలియునదేమనగా ఒకవేళ మనం శాంతి స్థాపనకు కృషి చేసినచో ప్రభుత్వాలు ఎలాంటి ఉపకారములు చేసిన చేయక పోయినా అల్లాహ్ తాలా తప్పకుండా ప్రతి ఫలితమును ఇస్తాడు. ఒకవేళ మనం వ్యతిరేకించినచో దాని చెడు పర్యావసనాలను కూడ మనము చూడవలసి వస్తుంది. "

(హఖాయికుల్ ఫుర్‌ఖాన్ సంపుటి 4, పుట 453).

ప్రపంచ శాంతి స్థాపన గూర్చి హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్‌మూద్ అహ్మద్ రెండవ ఖలీఫా గారు ఈ విధముగా తెల్పిరి: "ఈ క్రింది నాలుగు అంశాలు లేకుండా శాంతి ఏర్పడదని ఇస్లాం చెబుతుంది. ఒకటి: కమిటి వద్ద సైనిక బలం ఉండాలి. రెండవది: పరస్పరం న్యాబద్ధముగా, సమానత్వంతో సంధిని కుదుర్చాలి. మూడవది: వినని వారికి వ్యతిరేకముగా అందరు కలసి కట్టుగా పోరాడాలి. నాలుగు : సంధి ఏర్పడినప్పుడు సంధి కుదుర్చు వారు, తమ స్వప్రయోజనాలను పొందుటకు ప్రయత్నించకూడదు.

ప్రపంచ న్యాయ వ్యవస్థ ఈ నాలుగు విశిష్టతలను కల్గి ఉండాలని పవిత్ర ఖుర్‌ఆన్ తెల్పినది. వీటిపై నడుచుకోనంత వరకు నిజమైన శాంతి ఏర్పడదు. అందుకే మొదటి లీగ్ ఆఫ్ నేషన్స్ కూడ ఈ కారణాల వలనే విఫలమైనది. కావున ప్రపంచం ఇస్లాం విధానాలను స్వీకరించాలి. వాటిని అమలు చేయుటకు ప్రయత్నించాలి. ఎందుకనగా ఈ పార్టీలు పై విధానంను కొనసాగించకుండ వీరు అల్పజాతుల వారు, వారు ఉన్నత జాతుల వారు, వీరిది బలమైన ప్రభుత్వం, వారిది బలహీన ప్రభుత్వం అనే భావాలు ఉన్నంత వరకు ప్రపంచ శాంతి ఒక కలగానే మిగులుతుంది. కావున మానవులలో నుండి ఈ తారతమ్యాలను దూరం చేయడం చాలా ముఖ్యం. వీరు ధనికులు, వారు పేదవారు అనే వ్యత్యాసం ఉన్నంత వరకు ప్రపంచం సురక్షితముగా, ప్రశాంతంగా ఊపిరి పీల్చుకోలేదు.

ఇస్లాం విధానాలపై లీగ్ ఆఫ్ నేషన్స్‌ను ఏర్పాటు చేసి ఇస్లాం ఆజ్ఞల ప్రకారం పని చేసినప్పుడే అది విజయవంత మవుతుంది. లీగ్ ఆఫ్ నేషన్స్ తర్వాత ప్రపంచం ఒకవేళ శాంతిని

పొందాలని భావించినచో అది ఈ క్రింది నాలుగు అంశాలను ఏకం చేసేందుకు ప్రయత్నించాలి. వీటినన్నింటిని ప్రోగు చేస్తే అది ప్రపంచములో ఒక ప్రభుత్వ ప్రతినిధి అవగల్గుతుంది. వాటిలో ఒకటి నాణము మరియు మార్పిడి. రెండవది వ్యాపార సంబంధాలు, మూడవది ప్రపంచ స్థాయి న్యాయస్థానము. నాలుగవది: ప్రయాణాలకు అనుకూలమైన మార్గాలు. అనగా ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా ఒక దేశం నుండి మరొక దేశానికి వెళ్ళుటకు ప్రయాణ సౌకర్యాలు ఉండాలి.

లీగ్ ఆఫ్ నేషన్స్ కన్న కూడ ఇవే ముఖ్యమైనవి. ఎందుకనగా లీగ్ ఆఫ్ నేషన్స్‌తో అప్పుడప్పుడు మాత్రమే అవసరముంటుంది. కాని ప్రయాణ, వ్యాపార సంబంధాలు మొ॥నవి నిత్యకృత్యాలు.

నేడు కొన్ని దేశాలు తమ దేశంలోకి ఇతర దేశాల వారిని రాకూడదని చట్టాలు చేసినవి. ఉదాహరణకు: రష్యా మరియు ఇతర దేశాలు. ఇవి తమ దేశాలలో అన్య దేశస్థులు ఎవరు రాకూడదని నిబంధనలను విధించాయి. నేను మా ముబల్లిఘ్‌లను అక్కడి పంపెందుకు చాలా ప్రయత్నించము కాని వారికి అనుమతిని ఇవ్వలేదు. కావున తమ అభిప్రాయాలను పంచుకునే స్వేచ్ఛ లభించనంత వరకు ఐక్యమత్యం సాధ్యం కాదు. ఎందుకనగా ప్రభుత్వాల మధ్య ఏకాభిప్రాయం కుదరాలంటే ప్రజల్లో ఐక్యమత్యం ఉండాలి. వారు తమ అభిప్రాయాలను పంచుకోనిదే ఐక్యత సాధ్యం కాదు. అందువలన అభిప్రాయాల బదిలి అనేది ప్రభుత్వాల ఐక్యతకు మొదటి అడుగు అవుతుంది. కావున ఈ నాలుగు అంశాలను జోడించినప్పుడే శాంతి స్థాపన సాధ్యమవుతుంది.

ఈ విషయాల ప్రస్తావన తరువాత నేను ఇప్పుడు దేశ అంతర్గత తగాదలను దూరం చేయుటకు ఇస్లాం నిర్దేశించిన నిబంధనలను తెల్పుచున్నాను.

మొదటి నిబంధన :- జాతి, మత తారతమ్యాలను అంతం చేయాలి. అనగా ఓమానవులారా! నిశ్చయముగా మేము మిమ్ములను ఒక స్త్రీ, పురుషునితోనే పుట్టించాము. మరియు మీరు ఒకరినొకరు గుర్తుంచుకోవాడానికి మిమ్ములను జాతులలో మరియు పలు తెగలలో విభజించాము. మీలో అధిక దైవభీతి గలవారే అల్లాహ్ సన్నిధిలో అధిక గౌరవం గలవారని గుర్తుంచుకొండి. ఈ జాతులు, తెగలు మరియు వంశాలు కేవలం మీరు గుర్తించబడుటకేనని తెలుసుకొనుము. పేర్లు పెట్టబడేది ఇలా గుర్తించబడడానికేనని మరవకుము. ఇతని పేరు అబ్దుల్లా అయినందున ఇతడు చిన్నవాడని, అతని పేరు రహ్మాన్ అయినందున అతడు పెద్దవాడని మీరు భావించెదరా?. ఈ పేర్లు కేవలం గుర్తించడం కోసమే ఉపయోగిస్తారు. కాని కొందరు తమ అవివేకము వలన తాము ఇతరుల కన్న గొప్పవారమని భావిస్తుంటారు. ఉదా॥ సాధారణముగా ముసల్మానులలో సయ్యద్‌లు మరియు హిందువులలో బ్రహ్మణులు తాము గొప్ప వారమని భావిస్తుంటారు. ఇలా జాతులు, తెగల విభజన ఎలాంటి గొప్ప విషయం కాదు. అందరి పేర్లు ఒకవేళ అబ్దుర్రహ్మాన్ మరియు అబ్దుల్లాహ్ అని నామకరణం చేసినచో లేదా అందరి పేర్లు మున్నిలాల్, రామ్‌లాల్ అని పెట్టినచో వారిని గుర్తించడం ఎలా సాధ్యమగును ?. వారిని గుర్తించడంలో ఎన్నో సమస్యలు వచ్చును. అందుకే ఈ విధముగా పేర్లు పెట్టడం జరిగింది. ఫలితముగా తెగలు, జాతులు మొ॥నవి గుర్తుపట్టడంలో మనకు సౌకర్యముగా, సౌలభ్యముగా ఉండును. అంతేగాని ఇస్లాం ఏ వ్యక్తికి మరోక వ్యక్తిపై తెగల పరంగా, జాతుల పరంగా, ప్రాంతాల పరంగా ఎలాంటి ఆధిక్యతను కల్పించలేదు.

ఒక సందర్భమున హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి: అరబ్బులకు ఏ అరబ్బేతురలపై ఎలాంటి ఆధిక్యత లేదు. అదే విధముగా అరబ్బేతరులకు కూడ ఏ అరబ్బును పై ఎలాంటిఆధిక్యత లేదు , అందరు అల్లాహ్ దాసులే.

రెండవ విషయం ఏమిటనగా: స్నేహం సేహ్నమేతర తేడాలను దూరం చేయాలి. సాధరణముగా ప్రాపంచిక ప్రజలు తమ స్నేహితులకు సహాయం చేయడాన్ని చూస్తుంటాను మరియు ఎవరితోనైతే తమకు విభేధాలున్నచో వారిని తక్కువ చేస్తూ మాట్లాడుటకు ప్రయత్నిస్తుంటారు. ఈ విధానం శాంతికి విఘాతం కల్గిస్తుంది. అల్లాహ్ తాలా ఇలా తెల్పుతున్నాడు. నేను మిమ్ములను స్నేహం చేయవద్దని అనడం లేదు, మీరు మీ స్నేహితులకు తప్పక సహాయము చేయండి. కాని ధర్మ బద్ధముగా మరియు దైవభీతి హద్దుల్లో ఉంటూ వారికి అన్ని విధాల సహాయం చేయండి. కాని స్నేహితుడు కాబట్టి దుష్కార్యాల్లోను, అన్యాయంలోను వారికి సహాయం చేయకండి. ఒకసారి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సహాబాలను ఇలా సెలవిచ్చిరి. **ఉన్‌సుర్‌క అఖాక జాలిమన్ అవ్ మజ్‌లూమన్** అనగా మీరు మీ సోదరునికి సహాయం చేయండి. వారు పీడుతులైనను, పీడించేవారు అయినను. సహాబాలు ఇలా విన్నవించుకొనిరి. ఓ అల్లాహ్ ప్రవక్త!. పీడుతులకు సహాయం చేయడమైతే అర్థమైనది. కాని పీడించే వారికి ఏ విధముగా సహాయం చేయాలి?. అందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని దౌర్జన్యం చేయకుండా అడ్డుకొనుము. ఇదే మీరు వారికి చేసే సహాయం అని సెలవిచ్చిరి. అనగా! ఎల్లప్పుడు మీ సోదరునికి సహాయం చేయటం మీ విధి. వారు పీడుతులైతే వారిని ఆ దౌర్జన్యం నుండి కాపాడండి. లేదా వారే దౌర్జన్యం చేసేవారైనచో వారిని దౌర్జన్యం చేయకుండా ఆపండి. అనగా ఇస్లాం ధర్మం సమ్మతమైన సహాయం చేయమని బోధిస్తుంది. కాని అక్రమ సహాయాన్ని తీవ్రముగా అడ్డుకుంటుంది. అంతేగాకా స్నేహం ముసుగులో నిషిద్ధ విషయాలన్నింటిని అంగీకరించవద్దని ఆజ్ఞాపిస్తుంది.

మూడవ విషయం ఏమనగా: ధనికులు, బీధలు అనే వ్యత్యాసాన్ని దూరం చేసే ప్రయత్నం చేయాలి. అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. “ అల్లాహ్ తాలా ప్రవక్తకు ఇచ్చినటు వంటి యుద్ధ సంపథ అది అల్లాహ్ మరియు అతని ప్రవక్తకు వారి సమీప బంధువులకు, అనాథలకు, అభాగ్యులకు, ప్రయాణికులకు చెందుతుంది. ఈ సంపథ కేవలం ధనికుల మధ్యనే కేంద్రీకృతం కాకూడదనే ఉద్దేశంతోనే మేము ఈ చట్టమును చేసినాము. అనగా ధనికుల నుండి సంపథను లాగేసుకొని అందరికి పంచిపెట్టుచూ సమానత్వం పాటించమని ఇస్లాం ధర్మము చెప్పడం లేదు. అది వ్యక్తి గత స్వేచ్ఛను కూడ ఇస్తుంది. అంతేగాకా ప్రభుత్వాలను ప్రభుత్వ ధనమును నిరుపేదల ప్రయోజనాలను దృష్టియందుంచుకొని వారి

అభివృద్ధికి ఖర్చు అయ్యేలా ప్రయత్నించాలని సూచిస్తుంది.

నాలుగవ విషయం: జాతి, మత భావాలను దూరం చేయాలి. ప్రపంచములో అనేక మంది కేవలం తమ జాతికే ఫలాన ప్రత్యేకత ఉన్నది, గనుక అన్ని విషయాలలో తమ జాతికే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని భావించడాన్ని మనము చూస్తునే ఉన్నాము. తమ జాతి న్యాయంపై ఉన్నది, లేనిది కూడ వారు పట్టించుకోరు. జాతి ప్రజలు ఎలాంటి సందర్భాలలోనైన తమ వెంటే ఉంటారని వారు అనుకుంటారు. కావున ధర్మ, అధర్మ పనులు ఎన్నైన చేయవచ్చు అని భావిస్తుంటారు. కాని ఈ విషయంలో అల్లాహ్ ఇట్లు తెలిపెను. ఓ విశ్వాసులారా! మీరు ముఖ్యాంశాలలో, సలహాలు, సూచనలు తీసుకోవలసి వచ్చినప్పుడు మీరు ఎట్టి పరిస్థితులలో మీ ప్రవక్తకు అవిధేయత చూపకుము, హద్దులు మీరకుము. ఇటువంటి విషయాలలో మేము జాతి భావనకు ఎల్లప్పుడు దూరముగా ఉంటాము అనే విషయాన్ని దృష్టియందుచుకోవాలి. ఇలా గుంపులు కట్టడాన్ని ఇస్లాం నిషేదిస్తుంది. అంతేగాకా పాపముల నుండి, నిర్భంధము నుండి, ప్రవక్తల పట్ల అవిధేయతను చూపు విషయాల నుండి దూరంగా ఉండాలని బోధిస్తుంది. అయితే ఇస్లాం మంచిని, దైవ నిష్ఠాపరతతో కూడిన కమిటీలను ఏర్పాటు చేయాలని సూచిస్తుంది. మీ హృదయాలలో అల్లాహ్ భీతిని పెంపొందించుకొండి మరియు ఆయన నిర్దేశించిన హద్దులను మీరకండి, ఎందుకనగా మీ పార్టీలు ఈ ప్రపంచం వరకే పరిమితం. కాని మీ మోక్షం పరలోకంతోనే ముడిపడి యున్నది. కావున ఆ పరలోక జీవితం నాశనమయ్యే పనులు చేయకండి అని కూడ బోధిస్తుంది. కావున ఇస్లాం తెల్పిన ఈ నాలుగు సిద్ధాంతాలపై ప్రపంచము నడుచుకున్నట్లయితే ప్రస్థుత అశాంతి, ఆందోళన నుండి విముక్తి పొందగల్గుతుంది. "

(అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, పుట 432-437).

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ సాలిస్ మూడవ ఖలీఫా గారు నవంబర్ 1965 నుండి జూన్ 1982 వరకు ఖలీఫాగా ఉండిరి. వారి కాలం నాటికి ప్రపంచంలో రెండు ప్రపంచ యుద్ధాలు ముగిసి మూడవ ప్రపంచ యుద్ధానికి ప్రపంచం సిద్ధము కావడంను వారు గమనించారు. అట్టి , జాతి, తెగల విద్వేశపు కాలంలో అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం జమాఅత్ మూడవ ఖలీఫా గారు ప్రపంచ శాంతి, సామరస్యం ప్రేమాభిమానాలతో కూడిన పవిత్ర ఖుర్ఆన్ బోధనలతో కూడిన సందేశాన్ని ప్రపంచానికి అందించారు. ఒక సందర్భములో వారు ఇలా తెల్పిరి:

" నేను నాజీవితంలో పవిత్ర ఖుర్ఆన్‌ను అత్యంత జాగ్రతగా పఠించాను. ఆ బోధనలలో ప్రపంచ విషయాలలో ముస్లింల మధ్య ముస్లిమేతరుల మధ్య వ్యత్యాసాన్ని చూపమని ఎక్కడ ఏ ఒక్క సూక్తి కూడ బోధించలేదు. ఇస్లాం ధర్మ శాసనం మానవ జాతిపై దయ చూపుతుంది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులు ప్రజల హృదయాలను ప్రేమాభిమానాలతో, జాలి, దయ గుణాలతో గెలుచుకున్నారు. మనము ప్రజల హృదయాలను గెలుచుకోవలసి వచ్చినచో మనము కూడ వారి అడుగు జాడలోనే నడవాల్సి ఉంటుంది. " అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు" అను నినాదం పవిత్ర ఖుర్ఆన్ బోధనల సారాంశము. హృదయాలను గెలుచుకోవడానికి ఈ పద్ధతి కాకుండ మరే పద్ధతి లేదు. "

(ఇంగ్లాండ్ వార్షిక బహిరంగ ప్రసంగం, అక్టోబర్ 1980)

అంతేగాకా హుజూర్ అన్వర్ గారు లండన్ మరియు యూరప్‌లోనే గాకా ప్రపంచ దేశాలన్నింటికి శాంతి సందేశమును మరియు మూడవ ప్రపంచ యుద్ధము భయానక విధ్వాంసంను గూర్చి హెచ్చరిస్తూ వారిట్లనిరి: " యూరప్ పర్యటనలో నేను లండన్ వందర్ వర్డ్ ప్రాంగణంలో ఒక ఆంగ్ల ఉపన్యాసము నిచ్చాను. ఈ విషయం అందిరికి తెలిసినదే. అందులో ఇంగ్లాండ్ మరియు యూరప్ వాసులనే గాకా ప్రపంచ దేశాలన్నింటిని ఉద్దేశించి వారు తమ ప్రభువు, సృష్టి కర్త వైపు మరలనిచో మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం క్రింద ఏకం కానిచో ప్రళయాన్ని తలపించే ఒక మహా విధ్వాంసం వారి కొరకు సిద్ధముగా ఉన్నదని నేను హెచ్చరిస్తున్నాను."

(ఖుత్బాతే నాసిర్: సంపుటి 1, పుట 930)

హజ్రత్ మూడవ ఖలీఫా గారు ప్రపంచ శాంతి, భద్రతలు మరియు ప్రపంచ యుద్ధం నుండి హెచ్చరిస్తూ ప్రసంగించిన ఉపన్యాసంలో ఈ విధముగా తెలిపారు: "అహ్మదియ్య జమాఅత్ ఇమాంగా నాకు ఒక ఆధ్యాత్మిక స్థాయితో కూడిన గౌరవం దక్కింది. ఈ స్థానంపై ఉండడం వలన నాపై కొన్ని బాధ్యతలు ఏర్పడినాయి. వాటిని నేను నా తుది శ్వాస వరకు విస్మరించలేను. నాపై గల ఆ భాధ్యతలు సర్వ ప్రాణకోటి వరకు విస్తరించాయి. ఈ ప్రేమాభిమానాల వలనే నేను ప్రతి ఒక్కరిని ప్రేమిస్తున్నాను".

(ఖుత్బాతే నాసిర్ సంపుటి 1, పుట 930-935)

గౌరవ పాఠకులారా! మానవాళి నేడు ఒక భయంకర వినాశనం అంచున నిలబడి ఉన్నది. ఇదే విషయమై నేను మీకు మరియు మీ సోదరులందరికి ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇవ్వదల్చుకున్నాను. అవకాశ ఔచిత్యాన్ని దృష్టియందుంచుకొని క్లుప్తంగా వివరించుటకు ప్రయత్నిస్తాను. " నా ఈ సందేశం శాంతి, సామరస్యములతో కూడిన మరియు మానవాళికి నమ్మకాన్ని ఇచ్చునటు వంటి సందేశం. నీ సంక్షిప్త సందేశమును మీరందరు శ్రద్ధగా ఆలకిస్తారని, వాటిని నిష్పాక్ష పాతమైన, వివేక వంతమైన దోరణిలో ఆలోచిస్తారని నేను ఆశిస్తున్నాను. "

(ఖుత్బాతే నాసిర్ సంపుటి 1, పుట 930-935)

ఈ సంక్షిప్త పరిచయం తరువాత హుజూర్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణను గూర్చిన భవిష్యవాణులను గూర్చి మరియు హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారి జీవిత చరిత్ర, వారి వ్యక్తిత్వం, వారి ప్రకటనల

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

గురించి తెల్పుచూ ఇలా ప్రసంగించిరి.:

"హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు రెండు ప్రపంచ యుద్ధాలను గూర్చి చేసిన భవిష్యవాణులు పూర్తి అయినట్లుగానే వారు (అ) ఒక వినాశకర మూడవ ప్రపంచ యుద్ధంను గూర్చి కూడ భవిష్యవాణి చేసిరి. హుజూర్ రహ్మహుల్లాహ్ ఈ విధముగా తెలియజేసిరి: " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మూడవ ప్రపంచ యుద్ధంను గూర్చి భవిష్యవాణి చేసిరి. అది గత రెండు ప్రపంచ యుద్ధాల కన్న అతి భయంకరముగా ఉండును. వ్యతిరేక శక్తులు రెండు ఒక్కసారి బలంగా ఢీకొనును. ప్రతి వ్యక్తి భీతిల్లును. ఆకాశం నుండి మృత్యువు కభళించును. భయానక జ్వాలలు భూమిపై చెల్లా చెదురుగా పడిపోవును. రెండు శక్తులు ఒకటి రష్యా దాని కూటమిలు, మరొకటి అమెరికా దాని కూటమిలు ఇరువురు నాశనమైపోవుదురు. వారి శక్తి నశిస్తుంది. వారి సంస్కృతి, నాగరికత కనుమరుగు అవును. ప్రాణాలతో ఉన్న వారు భయాందోళనలతో దిగ్భ్రాంతికి గురి అవుదురు.

రష్యా ప్రజలు ఈ విధ్వానం నుండి త్వరగా బయటపడతారు. ఈ భవిష్యవాణి చాలా స్పష్టముగా చేయబడింది. వేగంగా దేశ జనభా పేరుగుతుంది. మరియు వారు తమ సృష్టి కర్త వైపు మరలుతారు. ఇస్లాం వారిలో వేగంగా వ్యాపిస్తుంది. ఏ జాతి భూమి మీద అల్లాహ్ పేరును, ఆకాశం నుండి ఆయన ఉనికిని అంతం చేస్తామని ప్రగ్భాలు పలుకునో ఆ జాతియే తన మార్గభ్రష్టత్వమును తెలుసుకొని ఇస్లాం సేవకులుగా మారి అల్లాహ్ తాలా ఏకత్వంపై దృఢంగా స్థిరపడుతుంది.

(ఖుత్బాతే నాసిర్ సంపుటి 1, పుట 930-935).

దీని అనంతరం హుజూర్ రహ్మహుల్లాహ్ తాలా ఇలా తెల్పినారు: " ఈ వినాశకరమైన మూడో ప్రపంచ యుద్ధ భవిష్యవాణి తప్పవచ్చును. అయితే మానవులందరు తన ప్రభువును విశ్వసించి, పాశ్చాత్తాపడాలి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలీస్ రహ్మహుల్లాహ్ ఇట్లు తెల్పినాడు. " ఇది గుర్తుంచుకొనుము, ఇస్లాం విజయము దాని అభివృద్ధి చిహ్నాలు కనబడుతున్నాయి. అయితే ఇప్పుడు మసకగా ఉన్నా వాటిని ఇప్పుడు కూడ గమనించవచ్చును. ఇస్లాం సూర్యుడు పూర్తి వైభవంతో ఉదయించి ప్రపంచాన్ని ప్రకాశవంతం చేయును. కాని ఇది జరగటానికి ముందు ప్రపంచము ఒక అంతర్జాతీయ వినశనాన్ని చూస్తుంది. అది ఒక రక్త పాతమై మానవజాతిని కుదిపేస్తుంది. కాని ఇదొక షరతుతో కూడిన భవిష్యవాణి అని మీరు మరవరాదు. ఇలాంటి భవిష్యవాణులు ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపం వలన తొలిగిపోవును. లేదా పూర్తిగా దూరం కావచ్చును. మానవుడు తన సృష్టి కర్తను గుర్తించి పాశ్చాత్తావం చెందుతూ తన కర్మలను సంస్కరించుకున్నచో నేడు కూడ అల్లాహ్ తాలా ఆగ్రహంతో రక్షింపబడుతాడు. అంతేగాక ధనము, శక్తి సామార్థ్యం మరియు వైభవమనే అసత్య దేవుళ్ళ ఆరాధనను విడిచి తమ నిజమైన దైవంతో అనుబంధాన్ని ఏర్పర్చుకొని దుష్కార్యముల నుండి, దురాచారముల నుండి దూరం ఉండాలి.

అల్లాహ్ హక్కులను, అతని దాసుల హక్కులను చెల్లిస్తుండాలి. మానవజాతి మేలు కోరేవారు కావాలి. కాని నేడు బలం, సంపద మరియు జాతి వైభవ మత్తులో మునిగి ఉన్నవారు, తమ మత్తును వీడి ఆధ్యాత్మిక ఆనందం, రుచిని పొందాలనుకుంటున్నారా? లేదా? వాటిపైనే ఆధారపడి ఉన్నారా? ప్రపంచీకులు తమ గర్వమును, నిర్లక్ష్యమును వీడనిచో ఈ భవిష్యవాణి తప్పకుండా పూర్తి అవుతుంది. అప్పుడు ప్రపంచ ఏ శక్తి ఏ కల్పిత దైవం కూడ ప్రపంచంను ప్రస్తుత భయంకర ఆపదల నుండి రక్షంచలేదు. కావున తమపై తమ తరాల వారిపై దయజూపి, అపార దయామయిడు, కృపాశీలుడైన దైవం పిలుపు వినండి. అల్లాహ్ తాలా మీపై దయజూపి సత్యాన్ని స్వీకరించే మరియు దానితో లాభాన్ని పొందే భాగ్యాన్ని కల్గించుగాకా!. "

(ఖుత్బాతే నాసిర్ , సంపుటి 1, పుట 930-935)

అహ్మదియ్య జమాఅత్ నాలుగవ ఖలీఫా హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ రహ్మహుల్లాహ్ అహ్మదియ్య జమాఅత్‌ను ప్రపంచ శాంతి స్థాపన మరియు మానవ జాతిని మూడవ ప్రపంచ యుద్ధం నుండి రక్షించమని ఉపదేశిస్తూ ఇట్లు తెల్పినారు: " అహ్మదియ్య జమాఅత్ కర్తవ్యం ఏమిటనగా, వారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను ప్రపంచ రాజకీయ నాయకులకు తెలుపండి. అహ్మదీయులు ఏదేశంలో ఉన్నా కూడ వారు ఈ కార్యక్రమమునకు శ్రీకారం చుట్టాలి. మీ స్వార్థం, అన్యాయం వలనే ఈ ఆపదలు వస్తున్నాయని వారికి తెలుపుము. మీరు ప్రపంచ జాతుల మధ్య ఎలాంటి నూతన ఒప్పందాలు చేసుకున్నా, ఏ విధానాలను అవలంభించిన మరియు ఎంతగా ప్రేరేపించిన ఇస్లాం న్యాయ సూత్రాలను అనుసరించి సర్వలోకాలకు కరుణా మయునిగా పంపబడిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలోనే నడువవలెను. కేవలం వారి (స) బోధనలు మాత్రమే మానవజాతికి సురక్షిత నిస్తాయి. ఇవి తప్ప మిగిలినవన్నీ అసత్యం , మోసము, రాజకీయ స్వార్థం, రాజకీయ అవకాశవాదం అని మాత్రమే అనబడును. అహ్మదియ్య జమాఅత్ మాత్రమే నేడు ప్రపంచ శాంతి స్థాపనకై ఒక నిరంతర కార్యక్రమమును చేపట్టినది. అందువలన మీరందరు ఈర్ష్యా, అసూయలకు, విద్వేశాలకు వ్యతిరేకముగా ప్రపంచముతో పోరాడాలని సూచిస్తున్నాను. రాజకియానికి న్యాయాన్ని పరిచయం చేయడం ప్రారంభించండి."

(ఖుత్బా జుమా: 16 నవంబర్ 1990, మస్జిద్ ఫజల్ లండన్).

మన ఐదవ ఖలీఫా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ప్రపంచ శాంతి స్థాపన, మూడవ ప్రపంచ యుద్ధ భయాందోళనల నుండి ప్రపంచాన్ని రక్షించుటకు అల్లాహ్‌తో దుఆలు చేస్తూ నిమగ్నమైయున్నారు.

ఒకవైపు ప్రపంచానికి వారు తమ ఉపన్యాసాలు, ప్రసంగాల ద్వారా మానవజాతిని మింగివేయాడానికి సిద్ధముగా ఉన్న ఒక భయంకరమైన వినాశనం గూర్చి తెలియజేస్తున్నారు. మరోవైపు ఏ విధముగానైన మూడో ప్రపంచ యుద్ధము నుండి ప్రపంచాన్ని కాపాడటానికి ప్రపంచ దేశాలలో పర్యటణలు కొనసాగిస్తూ ప్రపంచ మారు మూల దేశాలలో, ప్రాంతాలలో ఇస్లాం శాంతియుత బోధనలని చేరవేయుచున్నారు.

హుజూర్ అన్వర్ పదే పదే ఈ విషయాన్ని గుర్తుచేస్తున్నారు. ప్రపంచం ఇటు వైపు శ్రద్ధ కనబర్చనిచో మూడవ ప్రపంచ యుద్ధం ప్రారంభమయ్యే అవకాశం ఉన్నది. ఎందుకనగా ప్రస్తుత రణంలో ప్రపంచమంత ఒక బాంబుల కుప్పపై నిల్చున్నది. గౌరవనీయులైన హుజూర్ గారు ప్రపంచమంతట పర్యటించి అమూల్యమైన ప్రసంగాలు చేసినారు. అందులోని కొన్ని ముఖ్య విషయాలను ఇక్కడ ప్రస్తావించెదను.

1) హుజూర్ అన్వర్ 22అక్టోబర్ 2008లో బ్రిటీష్ పార్లమెంట్ హౌజ్ ఆఫ్ కామన్స్‌లో ప్రసంగించారు.

2) హుజూర్ అన్వర్ 2012లో జర్మని హెడ్ క్వాటర్స్‌లో ప్రసంగించారు.

3) 2012లో హుజూర్ అన్వర్ అమెరికాలోని వాషింగ్‌టన్ క్యాపిటల్ హిల్‌లో ఒక ప్రసంగం చేశారు.

4) హుజూర్ అన్వర్ లండన్‌లో 9వ శాంతి సదస్సు లో ఒక ప్రసంగం చేసినారు.

5) హుజూర్ అన్వర్ 2012లో బెల్జియంలోని యురోపియన్ పార్లమెంట్ సభ్యులు మరియు మేధావుల సమక్షంలో ఒక ప్రసంగం చేశారు. ఇందులో 30 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

6) హుజూర్ అన్వర్ హమ్ బర్గ్ జర్మనిలోని బైతుర్రషీద్ మస్జిద్‌లో కూడ ఒక ప్రసంగం చేసినారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా విశ్వశాంతి స్థాపన లక్ష్యంతో క్రింది నాయకులకు మరియు ధార్మిక మార్గదర్శకులకు ఉత్తరములు కూడ వ్రాసిరి.

మూడో ప్రపంచ యుద్ధం నుండి మానవజాతిని కాపడుటకు శాంతి సదస్సు

శాంతి స్థాపన ప్రయత్నాలలో భాగంగానే ప్రతి సంవత్సరం అహ్మదియ్య జమాఅత్ బ్రిటన్ ఆధ్వర్యంలో బైతుల్ ఫుతుహ్ లండన్ తాహిర్ హాలులో శాంతి సదస్సును ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సదస్సులో అహ్మదియ్య జమాఅత్ ఆహ్వానం మేరకు వివిధ రంగాలకు చెందిన స్త్రీ, పురుషులు మరియు అనేక మంది పార్లమెంట్ సభ్యులు నగర మేయర్లు, మంత్రులు మరియు వివిధ దేశాల రాయబారులు, సమాజంలో పలు వర్గాలకు చెందిన అతిథులు పాల్గొంటారు. శాంతి స్థాపనకు సంబంధించి అహ్మదియ్య జమాఅత్ ప్రయత్నాలను ప్రశంసిస్తుంటారు. ఈ సదస్సులో హుజూర్ అన్వర్ ప్రసంగం కేంద్ర బిందువుగా ఉంటుంది. వారు ఇస్లాం బోధనల అనుసారం మరియు ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా విశ్వశాంతి స్థాపనకై ఉపయోగపడే సూచనలు వారి ప్రసంగంలో చేస్తుంటారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విధేయుడిగా, వారి (అ) ప్రాతినిధ్యం వహిస్తూ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ధర్మం పేరుతో చెలరేగుచున్న హింసను దూరం చేసే మహాత్కార్యానికి శ్రీకారం చుట్టారు. అల్లాహ్ తాలా సహాయ, సహకారాలతో విజవంతముగా ఖుర్‌ఆన్, హదీస్ బోధనలు మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణ వెలుగులో ప్రపంచమంతటికి ఇస్లాం శాంతి సందేశాన్ని అందించే నిజమైన జిహాద్‌లో నిమగ్నమై ఉన్నారు.

బ్రిటన్‌లో గల విశ్వవిద్యాలయంలో గాని, అమెరికా క్యాపిటల్ హిల్ మరియు బెల్జియంలో ఉన్న యురోపియన్ పార్లమెంట్‌లో గాని లేదా కోబిల్స్ జర్మనీ మిల్ట్రీ హెడ్ క్వార్టర్‌లో గాని ఆఫ్రికా దేశాలలో గాని, ఆస్ట్రేలియా ఖండాలలో గాని మరియు సింగాపూర్, న్యూజిలాండ్ లేదా ఫీజి, జపాన్ వంటి ప్రపంచ దేశాలకు వారు స్వయముగా వెళ్ళి అక్కడి పాలకులకు , మేధావులకు మరియు వివిధ ధర్మాల మార్గదర్శకుల ముందు, వివిధ దేశాల రేడియో, టీ.వి మరియు పత్రికల ప్రతినిధులతో ఇంటర్వ్యూల్లో గొప్ప ధైర్య, సాహసాలతోను, వివేకవంతమైన,, మంచి ఉపదేశాల ద్వారా ముస్లిం మరియు ముస్లిమేతరలలో జిహాద్‌పై గల తప్పుడు విశ్వాసాలను దూరం చేస్తూ, పవిత్ర ఖుర్‌ఆన్ స్వచ్ఛమైన, శాంతి భద్రతలను నెలకొల్పు బోధనలను ప్రపంచం ముందు


**బదర్ వార పత్రికను స్వయముగా చదువండి, మీ మిత్రులతో కూడ చదివించండి.**

సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2004 సం॥ ప్రత్యేక సంచికను ప్రచురించు సమయంలో తమ సందేశమును పంపుచూ ఇలా తెల్పిరి:-

"బదర్ నిర్వాహకులు, పాఠకులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, ఈ బదర్ వార పత్రికను జమాఅత్ సభ్యుల ఆధ్యాత్మిక సంస్కరణ మరియు ప్రగతి కోసం జారి చేయబడినది. మన పూర్వీకులు క్లిష్టపరిస్థితులలో కూడ తమవంతు గా ప్రయత్నం చేస్తూ ఈ వార పత్రికను కొనసాగిస్తూ వచ్చారు. వారి స్వచ్ఛమైన సంకల్ప సిద్ధి, దుఆల వలనే నేడు ఈ పత్రిక మన వరకు చేరుకుంది. కావున అహ్మదీయులు అధిక సంఖ్యలో ఈ పత్రికను చదువుటకు ప్రయత్నించవలెను. దీని నుండి ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా భారతదేశ అహ్మదీయులందరికి ప్రత్యేకించి, ప్రపంచ అహ్మదీయులందరికి సాధరముగా ఈ పత్రికను చదువు భాగ్యము ప్రసాదిస్తూ, దీని శుభములను పొందుటకు అర్హులను చేయుగాకా! (ఆమీన్). "

హుజూర్ అన్వర్ గారి ఈ ఆదేశము మెరకు భారత దేశ అహ్మదీయ సభ్యులందరితో చేయు విన్నపం ఏమనగా, ప్రతి అహ్మదీయుడు ఈ వార పత్రికను తప్పక చదువుటకు ప్రయత్నించాలి. ఇందులో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హుజూర్ అన్వర్ జుమా ప్రసంగములు ప్రచురించబడుతాయి. అంతేగాకా ఈ వార పత్రిక హింది, బెంగాళి, తెలుగు, మలయాలం, తమిళం వంటి భాషలలో కూడ ప్రచురించబడుతుంది. కావున ఈ పత్రికను మీరు స్వయముగా చదువుచు, మీ మిత్రులతో కూడ చదువించగలరని మా ప్రార్థన. ఇట్లు

Tel: +91-1872-224757 Mobile. : +91 94170-20616 e-mail:managerbadrqnd@gmail.com

**MANAGER**

NAWAB AHMAD

ప్రస్తావిస్తున్నప్పుడు శాంతి స్వభావులు, శాంతి కాముకులు ఇస్లాం ధర్మం ఖచ్చితంగా శాంతి యుత ధర్మమేనని, అది ఉగ్రవాదాన్ని ఖండిస్తుందని, ఈ ధర్మపు బోధనలను అనుసరించినప్పుడే ప్రపంచంలో జాతి, మత వర్గ మరియు ప్రాంతీయ భేదాభావాలు, ఈర్ష్యా, ద్వేశాలను రూపుమాపినప్పుడే నిజమైన శాశ్వత శాంతి స్థాపన సాధ్యమవుతుందని అంగీకరిస్తున్నారు.

ఈ అంశంపై హుజూర్ అన్వర్ ఉపన్యాసాలు మరియు ప్రపంచ శక్తివంతమైన దేశాల మరియు ఇతర దేశాల అధ్యక్షులకు, ఆయా దేశాలలో గల ధార్మిక పండితులకు వ్రాసిన ఉత్తరాల సంకలనంను ఒక పుస్తక రూపంలో ముద్రించడం జరిగింది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఖిలాఫత్ బాధ్యతలను చేపట్టిన మొదటి రోజు నుండే ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధను కనబర్చుతు వచ్చారు. ఉపన్యాసాలు, ప్రసంగాల ద్వారా అనేక మార్లు తమ వారి ముందు, ఇతరుల ముందు ఇస్లాం బోధనలను, జిహాద్ వాస్తవాన్ని వివరించారు. మరియు జమాఅత్ సభ్యులకు కూడ ఇస్లాం శాంతి సందేశాన్ని ప్రపంచములో వ్యాపింపజేయుటకు ప్రయత్నించాలని సూచించిరి. కావున హుజూర్ అన్వర్ గారి నాయకత్వంలో అంతర్జాతీయ అహ్మదియ్య జమాఅత్ మనస్ఫూర్తిగా మరియు కేవలం మానవజాతి పట్ల గల సానుభూతి వలన విశ్వశాంతి స్థాపనకై నిర్విరామంగా కృషి చేయుచున్నది.

అహ్మదీయులమైన మన కర్తవ్యం ఏమనగా మనం మన ఖలీఫా గారి అనుసరణలో ఈ మహత్కార్యములో పూర్తి భాగసామ్యులము కావలెను. మరియు భూమి మీద గల అన్ని రకాల దౌర్జన్యాలను, అనవసరముగా చిందిస్తున్న రక్తపాతంను అంతం చేసి భూమిని న్యాయం , ధర్మం శాంతి మరియు సంధితో నింపి మనం ఇస్లాం శాంతియుత, సురక్షిత బోధనలను ఆచరించుటయే గాకా ఇతరులను కూడ ఆచరించుటకు అహ్వానించాలి.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరవున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027











అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి
123వ జల్సా సాలాన ఖాదియాన్
" శుభాకాంక్షాలు "
దుఆలు కోరు వారు:
ముహమ్మద్ మహబూబ్ అలి, జిల్లా అధ్యక్షులు,
తూర్పుగోదావరి, (ఆంధ్ర ప్రదేశ్).

అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి
123వ జల్సా సాలాన ఖాదియాన్
" శుభాకాంక్షాలు "
దుఆలు కోరు వారు: అజీజ్ ఖాన్ పటాన్, ,
జమాఅత్ అహ్మదియ్య విశాఖ పట్నం,(ఆంధ్ర ప్రదేశ్).

# ప్రపంచ శాంతి స్థాపన కొరకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లా తాలా బినస్రిహిల్ అజీజ్ గారి అంతర్జాతీయ్య స్థాయి కృషి.

వ్యాసకర్త: అబ్దుల్ అలీం ఆఫ్తాబ్, నూరుల్ ఇస్లాం శాఖ, ఖాదియాన్.
(అనువాదం: ముహమ్మద్ జావేద్ అహ్మద్, ముఅల్లిమ్ సిల్‌సిలా & ఇన్స్‌పెక్టర్ బదర్. )

నేడు ప్రపంచము ఒక ఉత్కంఠ భరిత స్థితిని ఎదుర్కొంటున్నది. నలువైపుల అనిశ్చితి ఆందోళన సంక్షోభము ఉప్పెనల ప్రవహిస్తుంది. కొన్ని దేశాలలో ప్రజల పరస్పర గొడవల కారణముగా యుద్ధాలు జరుగుతున్నాయి. కొన్ని దేశాలలో ప్రజలు ప్రభుత్వాలతో విసిగిపోయి లేదా అజ్ఞానంతో ప్రజలపై దౌర్జన్యం చేస్తున్నారు. ఉగ్రవాద మూకలు తమ ప్రత్యేక ప్రయోజనాల కొరకై అల్లరులు, సంక్షోభాలతో అగ్గి రగుల్చుతున్నారు. అమాయకులైన స్త్రీలను , పిల్లలను , వృద్ధులను విచక్షణ రహితముగా పొట్టన పెట్టుకుంటున్నారు. కొన్ని దేశాలలో రాజకీయ పార్టీలు కలసి దేశాభివృద్ధికి కృషి చేయుటకు బదులు తమ స్వీ ప్రయోజనాలను పొందుటకై పరస్పరం గొడవలు పడుతున్నాయి. మరో కొన్ని దేశాలు, ప్రభుత్వాలు ఇతర దేశాల ప్రకృతి వనరులను అసూయ దృష్టితో చూస్తున్నాయి. ప్రపంచములోని పెద్ద శక్తులు తమ అధికారాన్ని, ఉనికిని నిలుపుకొనుటకై నిరంతరం శ్రమిస్తున్నాయి. తమ ఉద్దేశాన్ని కార్య రూపం దాల్చుటకై ఏ విధమైన అనైతిక, అక్రమ, చర్యలకు పాల్పడడానికి కూడ వెనకాడడం లేవు.

ప్రపంచ ఆర్థిక సంక్షోభము వలన ప్రతి వారము గతంలో కన్న పెద్ద పెద్ద ప్రమాదాలు ఎదరవుచున్నాయి. ఈ పరిస్థితులు రెండవ ప్రపంచ యుద్ధము కంటే ముందటి పరిస్థితులను పోలి ఉన్నవి. ఈ పరిస్థితులు, సంఘటనలు ప్రపంచమును అతి వేగంగా భయంకరమైన మూడవ ప్రపంచ యుద్ధము వైపునకు తీసుక పోవుచున్నవని స్పష్ట మవుతున్నది. పరిస్థితులు వేగంగా చేతులు దాటి పోవుచున్నవని గట్టిగా భావించవచ్చును. చిత్త శుద్ధితో మార్గదర్శనం చేయగల వ్యక్తి అతని మాటలు మనసును, హృదయమును ఒకే విధముగా ప్రభావితం చేస్తూ, శాంతి యుత మార్గము ఉన్నదని వారికి నమ్మకం కల్గించే నమ్మకమైన మార్గదర్శకుని కొరకు ప్రజలు నిరీక్షిస్తున్నారు. అణుయుద్ధ పరిణామములు ఊహకందని విధముగా వినశాకరముగా ఉండును.

అంతిమ కాలపు వాగ్దాత మసీహ్ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారి ఐదవ ఉత్తరాధికారి గారు ఇలాంటి దయనీయ పరిస్థితులలో ఒక శాంతి దూతగా మానవత్వము, సానుభూతితో పీడుతులను రక్షించుట కొరకై ఒంటరిగా వచ్చి తమ నిర్మలమైన ముఖ కాంతితో ఎవరినైనా ఇట్టే మెదటి చూపుతో ఆకర్షించుకొని తమ అభిమానిగా మార్చుకుంటూ వారి మృదు స్వరంతో ప్రజల హృదయము, తెలివిపై మంత్రము వలే ప్రభావితము చేస్తూ ప్రభావ వంతమైన వారి చిరునవ్వుకు ప్రతి ఒక్కరు త్యాగానికి సిద్ద పడుతున్నారు, వారిని అనుసరించినందుకు గాను వినాశనపు అంధకారము నుండి వెలుగును పొందడం జరుగుతుంది. తమరు ప్రపంచశాంతి కొరకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దివ్య బోధనల మరియు అంతిమకాలపు వాగ్దాత మసీహ్ హజ్రత్ మిర్జాగులాం అహ్మద్ ఖాదియాని గారి మార్గదర్శకత్వముతో ముందడుగు వేస్తున్నారు. నేటి కాలంలో ఈ లాంటి ఉదాహరణ ఎక్కడ కనిపించదు.

తమరు ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ గా ఎంపిక అయిన తరువాత ప్రపంచములో శాంతి కొరకు ఇస్లాం సందేశమును చేరవేయుటకు ప్రింట్ మీడియా మరియు డిజిటల్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఒక ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. తమరి మార్గదర్శకములో జమాఅత్ అహ్మదియ్యా ముస్లిం చానళ్ళ విశేష కృషి ఫలితముగా ఇస్లాం నిమైన శాంతి బోధనల ప్రచారము జరుగుతుంది. అహ్మదీయ ముస్లింలు , ముస్లిం, ముస్లిమేతర దేశాలలో శాంతి సందేశమును లక్షలలో , కోట్లల్లో కరపత్రికలను పంచడంలో నిమగ్నమై ఉన్నారు. పరమత శాంతి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. పవిత్ర ఖుర్‌ఆన్ ప్రదర్శనల ద్వారా ఖుర్‌ఆన్ సందేశమును ప్రపంచవ్యాప్తముగా విస్తరించెందుకు మీడియా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నది. ఫలితముగా ఇస్లాం శాంతి, దేశభక్తి , మానవ సేవకు ప్రతీక అని నిర్ధారణ అవుతుంది.

తమరు ప్రపంచ శాంతి స్థాపన ప్రయత్నంలో ప్రపంచములోని ప్రతి వర్గాన్ని ఒక సాధారణ మనిషి నుండి ప్రపంచములో ఉన్నత మైన పాలసి నిర్మాతలు సెనిటర్స్, రాజకీయ నాయకులు, ధార్మిక సేవకులు, పలువురుని ఎంపిక చేసుకున్నారు. వాటిలో కొన్నింటిని గూర్చి సంక్షిప్తముగా మీ ముందు తెలిపెదను.

పార్లమెంట్‌లలో ప్రసంగాలు:-

The British Parliment House Of Common.
Military Headquarters Kobllenz Germany.
Capital Hill Washington D.C USA.
Europion Parliment Brussela, Belgium.
Canadian Parliment.

ఇంకను అనేక ప్రాంతాలలో పర్యటించి ప్రపంచ శాంతి కోసం ప్రసంగములు చేసిరి. వాటిలో నుండి కొన్నింటిని నేను నమూనగా పేర్కొనుచున్నాను.

సయ్యద్నా హుజూర్ అన్వర్ 2008లో The British Parliment House Of Common. నందు "ప్రపంచ సంక్షోభము గురించి ఇస్లామీయ అభిప్రాయము" అను శీర్షికపై ఇలా ప్రసంగించిరి.

"మత పరమైన భావాలు, ధార్మిక ఆచారములను గౌరవించుట నిజమైన న్యాయమనబడును. ఈ పద్ధతిని అవలంభించి ప్రజలకు మనశ్శాంతిని కల్గించవచ్చును. ఒక వ్యక్తి మనశ్శాంతి చెదిరి పోయినప్పుడు సమాజంలోని శాంతి కూడ దూరమవునని మనము గుర్తుంచుకోవలెను. .........కాని ధార్మిక కార్యక్రమములు ఇతరులకు నష్టము కల్గించినప్పుడు దేశ

చట్టమునకు విరుద్ధముగా ఉన్నప్పుడు వారికి వ్యతిరేకకముగా చర్యలు చేపట్టే అధికారము ఆ దేశఅధికారులకు ఉండును. ధర్మములో కృరమైన పనులు చేయబడుచున్నచో అది ఒక దైవ సందేశహరుడు అందించిన బోధనలలో భాగం కానేకాదు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరంగా శాంతి స్థాపనకు ఇదొక ప్రాథమిక సూత్రము.

ఒక సమాజం , పక్షము లేదా ప్రభుత్వము మీ ధార్మిక కర్తవ్యములను చెల్లించుటకు అంతరాయము కల్గించినచో తరువాత ఆ పరిస్థితులు మీకు అనుకూలముగా మారవచ్చును. అటువంటి వారి గురించి తమ మనస్సులో ద్వేషము, కపటము ఉంచుకోరాదని ఇస్లాం మనకు సూచించును. ప్రతికార ఆలోచన మీకెన్నడు కలుగకూడదు. నీతి, నిజాయితిని స్థాపించుటయే మీ కర్తవ్యము.

పవిత్ర ఖుర్ఆన్ ఇట్లనెను:

ఓ విశ్వాసులారా! అల్లాహ్ ఆశయం కొరకు ధృఢముగా నిలువుడు. న్యాయము కొరకు సాక్షులైనయుండుడు. ఒక జాతిపట్ల మీకున్న శత్రుత్వము దానికి మీరు అన్యాయము చేయకుందురు గాకా! న్యాయము చేయుడు. అది ధర్మమునకు అత్యంత సమీపము. అల్లాహ్ కు భయపడుడు. నిశ్చయముగా మీరు చేయునందతయు అల్లాహ్‌కు విధితమే. (అల్ మాఇదా:9)

తమరు ఇంకను ఇలా తెలిపెను:

ప్రపంచములో శాంతి స్థాపించుటకు పవిత్ర ఖుర్ఆన్ కొన్ని సువర్ణ సూత్రములు మనకందించెను. అసూయతో శత్రుత్వము పెరుగుననుటలో ఎలాంటి సందేహం లేదు. ఈ అసూయ ఒక్కొక్క సారి విశాలత సంకల్పములతో ఏర్పడును. ఒక్కొక్కసారి సహజ వనరులను కొల్లగొట్టుటకు ఏర్పడును. ఒక్కొక్క సారి ఈ అసూయ తమ అధికారమును ఇతరులపై నిరూపించుకొనుటకు ఏర్పడును. దురాశమే హింసకు దారి తీయును. ప్రజల హక్కులను హరించి తమ ఆధిక్యత నిరూపించుటకు కృరమైన పలుకులచే ఇలా జరుగవచ్చును. పీడితుల రోదనల వలన బయటి నుండి సహాయం వచ్చును. దీనికి కారణం ఏమైనప్పటికి, క్రూరుడు, పీడితుడు ఇరువురికి సహకరించవలెనని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మాకు సూచించిరి. పీడితుడికి సహకరించుటకు మాకు అర్థమయ్యేను. కాని క్రూరునికి ఎలా సహకరించవచ్చునని అనుచరులు వేడుకొనిరి. అతని చేతులను క్రూరము నుండి నిరోధించి అని వారనిరి. ఎందుకనగా అతడు హింసలో ముందుకెళ్ళిక కొద్ది అతడు దైవ శిక్షకు అర్హుడగును కనుక అతనిపై దయ తలచి అతనిని రక్షించుటకు ప్రయత్నించుము.

(సహి బుఖారి, కితాబుల్ ఇక్రా బాబ్ యమీను అర్రజులుస్సాహిబా)

సమాజంలో క్రింది స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయిలో ఉపయోగపడే సూత్రము ఇది. దీనిని గురించి పవిత్ర ఖుర్ఆన్ ఇట్లు బోధించెను.

"విశ్వాసులలోని రెండు వర్గములు పోట్లాడినచో వారిరువురి మధ్య సంధి కుదుర్చుడు, వాటిలొని ఒకటి రెండవ దానికి విరుద్ధముగా ఎదురు దిరిగినచో అన్యాయము చేయుచున్న దానితో అది అల్లాహ్ తీర్పు వైపు వచ్చునంత వరకు కొట్లాడుడు. కనుక అది అల్లాహ్ వైపు తిరిగి వచ్చినచో ఈ రెండింటి మధ్య న్యాయముతో సంధి కుదుర్చుడు, న్యాయము చేయుడు. నిశ్చయముగా అల్లాహ్ న్యాయము చేయువారిని ప్రేమించును." (హుజురాత్ :10)

తమరు ఇంకను తెలిపెను:- ఒక రకముగా ఈ బోధనలు ముస్లింలను గూర్చి గలవు. కాని ఈ సూత్రములను పాటించి ప్రపంచ శాంతికి పునాది వేయవచ్చును. ఎప్పుడైతే రెండు జాతుల మధ్య పరస్పర విభేధాలు యుద్ధాల రూపం దాల్చినప్పుడు ఇతర జాతికి చెందిన వారు ఇరువార్గాలతో చర్చలు జరిపి రాజకీయ సంబంధాలను మెరుగు పర్చుటకు సందికి కృషి చేయాలి. ఒకవేళ ఒక వర్గానికి చెందిన వారు సంది నిబంధనలను అంగీకరించడానికి నిరాకరించి, యుద్ధ వినాశనానికి సిద్ధపడినచో మిగితా పక్షాలు అన్ని కలసి వారిని నిలువరించాలి. ఎదురు దాడి చేసిన పక్షం యుద్ధంలో ఓడిపోయి చర్చలకు సిద్ధపడినచో ఇరువురికి మధ్య చిరకాలం శాంతి నెలకొనే విధముగా సందికి ప్రయత్నించాలి. ఇతర సమాజాన్ని అన్యాయముగా కఠినమైన షరతులతో కాళ్ళు చేతులు బందించే విధమైన నిర్ణయాలు తీసుకోకూడదు. అలాంటి షరతుల ఫలితముగా సమాజంలో అసమానత, నిరసనలు ఉత్పన్నమై దినదినాన పెరుగుతూ అల్లరులకు దారి తీయును. ఇలాంటి పరిస్థితులలో ఇరుపక్షాల మధ్య సంధి కుదుర్చు అధికారి ఉన్నత రీతిలో పూర్తిగా న్యాయబద్ధముగా ఇరువురికి సమ న్యాయం చేయాలి. ఇట్టి పరిస్థితిలో మూడవ వ్యక్తి తమ కోపానికి మరియు ప్రతికార చర్యలకు పూనుకోకూడదు. ఏ విధముగాను ఎవ్వరికి కూడ అన్యాయం చేయకుండా ఇరువురికి న్యాయ పరమైన హక్కులను అందించాలి.

**కేపిటల్ హిల్ వాషింగ్టన్ డి.సి అమెరికాలో ప్రసంగము.**

జూన్ 27, 2012న వాషింగ్టన్ డి.సి లోగల **కెపిటల్ హిల్** లో ఒక చారిత్రాత్మక వేడుక జరిగింది. జమాఅత్ ఐదవ ఉత్తరాధికారి వేడుకలో ఎంతో మంది ప్రముఖ కాంగ్రెస్ సభ్యులు, సెనిటర్స్, రాయబారులు, శ్వేత సౌదములు మరియు రాష్ట్ర కార్యాలయ సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థల నాయకులు మత పెద్దలు ,ప్రొఫెసర్స్, పాలసి అడ్వైజర్లు, భ్యూరోకాట్లు, దౌత్య కార్యలయ అధికారులు, మేధావులు మరియు పెంటాగాన్ ప్రతినిధులు మరియు మీడియా పాత్రికేయులను ఉద్దేశించి " **న్యాయ మార్గము దేశముల మధ్య న్యాయ పరమైన సంబంధములు** " అనే అంశము పై ప్రసంగించినారు.

ఇంకను తమరు తెలిపెను. నిజం ఏమినటగా శాంతి మరియు న్యాయము అనే రెండు విడదీయలేనివి ఒకటి లేకుండా మరొకదానిని మీరు పొందలేరు. తప్పకుండా ఈ సూత్రాన్ని తెలివైన వారు మరియు మేధావులు అర్థం చేసకుంటారు. ప్రపంచములో అశాంతిని సృష్టించేందుకు కంకణము కట్టుకున్న వారిని కొందరిని ప్రక్కన పెట్టినచో న్యాయము మరియు సమత ఉన్న చోట అన్యాయము లేదా అశాంతి రాజ్యమేలడానికి ఏ సమాజము, ఏ దేశము లేదా మొత్తం ప్రపంచములోనే ఎవ్వరు కోరుకోరు. ఏమైనప్పటికి ప్రపంచములోని అనేక భాగాలలో అన్యాయము మరియు అశాంతి నెలకొని ఉండటాన్ని మనము చూస్తున్నాము.

తమరు ఇంకను తెలిపెను: మొదటి ప్రపంచ యుద్ధము ముగిసిన తరువాత భవిష్యత్తులో అన్ని దేశాల మధ్య మంచి మరియు శాంతియుత సంబంధాలు ఉండాలని కొన్ని దేశాల నాయకులు ఆశించారు. అందువలన ప్రపంచ శాంతి సాధనకు చేసే ప్రయత్నంలో దేశాల సముహము ఏర్పడినది. ప్రపంచ శాంతిని సాధించి భవిష్యత్తులో యుద్ధాలు సంభవించకుండా నివారించడమే దీని ప్రాథమిక లక్ష్యము. దురదృష్టవ శాత్తు ఈ సమూహపు నియమాలు మరియు అది చేసిన తీర్మాణాలలో కొన్ని లోపాలు మరియు బలహీనతలు ఉండడంతో అవి అన్ని దేశాల యొక్క ప్రజలందరి హక్కులను సరి సమానంగా, సరైన విధముగా కాపాడలేకపోయాయి . దాని పర్యావసనంగా ఉన్న అసమానతలు ఫలితాలుగా దీర్ఘకాలిక శాంతి నెలకొన లేకపోయివది. ఆ అమూల్యమైన ప్రయాత్నాలు విఫలమై ప్రత్యేక్ష్యముగా అది రెండవ ప్రపంచ యుద్దానికి దారి తీసింది.

ఆ తరవాత జరిగిన అసమాంతర విధ్వంసము మరియు వినాశనము వలన ప్రపంచ వ్యాప్తముగా దాదాపు 75, కోట్ల 50 లక్షల మంది తమ తమ ప్రాణాలు కోల్పోయారని అందులో ఎక్కువ మంది అమాయక పౌరులనే విషయం మనందరికి తెలుసు. ఆ యుద్ధం ప్రపంచము యొక్క కళ్ళు తెరిపించడానికి అవసరమైన దాని కంటే ఎక్కువ చేసింది. ప్రపంచములో శాంతి నెలకొల్పబడెలా చేయడానికై ప్రపంచ ప్రజలందరి న్యాయాధారిత హక్కులను రక్షింపబడటానికి అవసరమైన తెలివైన విదానాలను రూపొందించడానికి అది అవకాశమును కల్పించింది. ఆ సమయంలో ప్రపంచము యొక్క ప్రభుత్వాలు ప్రపంచ శాంతి స్థాపన కొరకు కొంత వరకు ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికి నేడు శక్తివంతమైన మరియు బలహీనమైన దేశాల మధ్య ఒక విభజన రేఖ ఉన్నదని మనం గమనిస్తున్నాము. ఉదాహరణకు ఐక్యరాజ్యసమితిలో కొన్ని నిర్ణీత దేశాల మధ్య ఒక వ్యత్యాసాన్ని మనం చూస్తున్నాము. అందువలన భద్రతా మండలిలో కొందరు శాశ్వత సభ్యులు మరి కొందరు తాత్కాలిక సభ్యులు ఉన్నారు. ఈ విభజన అంతర్గతమైన ఆసక్తిని మరియు విసుగునూ కల్గిస్తున్నట్లుగా నిరూపిస్తుంది. అందువలనే కొన్ని దేశాలు అసమానతకు వ్యతిరేకముగా నిరసన వ్యక్తం చేస్తున్నట్లుగా మనం క్రమం తప్పని నివేదికలను వింటున్నాము.

హుజూర్ ఇంకను తెలిపెను. అన్ని విషయాలలోను సంపూర్ణ న్యాయము సమానత్వమును ఇస్లాం బోధిస్తుంది. అందువలనే పవిత్ర ఖుర్ఆన్ యొక్క సూరయే మాఇయిదా సూక్తి 3 యందు చాలా కీలకమైన మార్గదర్శక సూత్రాన్ని గమనిస్తాము. న్యాయము యొక్క అవసరాలను పూర్తిగా తీర్చేందుకై ద్వేషమును మరియు శత్రుత్వంతో హద్దులు మీరి నడుచుకునే వారిని కూడ సమంజసమైన మరియు సమానత్వమైన రీతిలో చూసుకోవాలని ఈ సూక్తి పేర్కొంటుంది. ఎటువంటి న్యాయ ప్రామాణికతను ఇస్లాం కోరుకుంటుందనే ప్రశ్న సహజంగానే వస్తుంది. సూరయే నిసా సూక్తి 136లో అల్లాహ్ తాలా ఇలా తెలిపెను.

"ఓ విశ్వాసులారా! మీకు మీ తల్లిదండ్రులకు, మీ బంధుమిత్రులకు గాని విరుద్దముగానైనా పరిపూర్ణముగా న్యాయమును పాటింపుడు అల్లాహ్‌కు సాక్షులుగా ఉండుడు, వారు కలవారైనను, లేనివారైనను, వారిరువురి ఉత్తమ హితోషి అల్లాహ్ . తుచ్ఛ కోరికలను మీరు అనుసరించుచున్నంత వరకు మీరు న్యాయ సమ్మతముగా ప్రవర్తించలేరు. మీరు ఆ లక్ష్యమును దాచి సత్యప్రకటణకు అవరోదము కలిగించినచో మీరు చేయుచున్నదంతయు అల్లాహ్ నిశ్చయముగా బాగుగా తెలుసుకొనగలడు."

(ప్రసంగం: హుజూర్ అన్వర్, అంశం: ప్రపంచ క్లిష్ట పరిస్థితులు మరియు శాంతి మార్గములు)

**హాలెండ్ పార్లమెంట్‌లో ప్రసంగము:-**

హుజూర్ ఇలా తెలిపెను: పవిత్ర ఖుర్ఆన్‌లో అన్నహల్ అధ్యాయపు 127వ సూక్తిలో ఈ విధముగా ఇస్లాం ప్రభుత్వాలకు ఆజ్ఞ ఇవ్వడం జరిగింది.

"మీరు శిక్షించినచో మీకు అన్యాయము జరిగినంతే శిక్షించుము, మీరు సహనం వహించినచో నిశ్చయముగా సహనము వహించువారి కొరకు ఇది ఉత్తమము." మరల అన్‌పాల్ ఆధ్యాయపు 62వ సూక్తిలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను.

"వారు సంధి కొరకు ముందుకు వచ్చినచో నీవు కూడ దాని కొరకు ముందంజ వేయుము. అల్లాహ్‌నే నమ్ముము. నిశ్చయముగా అతడేసర్వ శ్రవణ సమర్థుడు. సర్వజ్ఞుడు. "

పవిత్ర ఖుర్ఆన్‌లోని ఈ బోధనలు అంతర్జాతీయంగా శాంతి సౌభ్రాతృత్వ స్థాపనకు అమూల్యమైనవి. నేడు ప్రపంచములో అనేకమైన ఉదాహరణలు గలవు. ఎక్కడైతే కొన్ని దేశాలు కేవలం అపోహలతో ఇతర దేశాలలో అనుకోకుండా సంభవించిచే హింసలకు వ్యతిరేకంగా ఖండిస్తారో వారు It is better to destroy them, before they destroy us అనగా 'శత్రువు నీపై దాడి చేయకముందే నీవు ముందుగా అతనిపై దాడిచేయుము." అను ఈ పద్దతిని అనుసరించిన వారు అవుతారు.

ప్రపంచ శాంతి స్థాపన కొరకు ఏ ఒక్క చిన్న అవకాశాన్ని, సందర్భాన్ని వృధా చేయకూడదని ఇస్లాం బోధిస్తుంది.

పవిత్ర ఖుర్ఆన్‌లోని సూరాయె మాయిదాహ్ సూక్తి 9 లో అల్లాహ్‌తాలా తెలిపెను.

" ఒక జాతి పట్ల మీకున్న శత్రు భావము వలన ఆ జాతికి మీరు అన్యాయము చేయకుందురు గాకా! ఎలాంటి కష్టమైన పరిస్థితులలోనైన న్యాయమును ధర్మమును వీడకూడదని ఇస్లాం బోధిస్తుంది."

యుద్ధ సమయంలోనైన న్యాయాన్ని, ధర్మాన్ని స్థాపించుట తప్పని సరి. యుద్దంలో విజేతలైన వారు ఓడిన వారిపై అనవసరముగా దాడులు చేయకుండా న్యాయముగా వ్యవహరించాలి. ఇలాంటి ఉన్నతమైన వ్యవహారము ప్రపంచములో మనకు ఎక్కడ కనిపించుట లేదు. కాని నేడు విజేతలైన వారు ఓడిన దేశాలపై రకరకాల నిబంధనలతో ఆ దేశ ప్రగతికి కొంత వరకే పరిమితం చేసి ఆ దేశ స్వాతంత్రతను తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారు. ఇలాంటి ఆచరణల వలన విశ్వవ్యాప్త సంబంధాలపై తీవ్ర ప్రభావితం చూపుతాయి. సమాజంలోని అన్ని రంగాలలో శాంతి, న్యాయము ఉన్నప్పుడే శాంతియుత

సమాజం ఏర్పడును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ " శాంతి సదస్సుల ఏర్పాటును " ప్రపంచ శాంతి స్థాపన ప్రయత్నంలో భాగంగా 2004లో సంవత్సరములో ప్రారంభించినారు. సదుస్సులు కేవలం భారతదేశం, ఇంగ్లాండ్‌లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తముగా జమాఅత్ సభ్యులు ఉన్న ప్రతి చోట నిర్వహించడం జరుగుతుంది.

ఈ సమ్మేళనంలో శాంతి మరియు ఏకాభిప్రాయ భావములతో కూడిన అన్ని సమాజంలకు చెందిన సభ్యులు పాల్గొంటారు. అందులో నుండి కొన్ని ఉదాహరణలు మీ ముందు ఉంచుతాను.

1) సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 24 మార్చి 2014 తేదిన తొమ్మిదవ వార్షిక శాంతి సమ్మేళనంలో బైతుల్ ఫుతుహ్ మస్జిద్‌లో "**అణుయుద్ధ విధ్వంసకర ఫలితములు సంపూర్ణ న్యాయ ఆవశ్యకత**" అను అంశంపై ప్రసంగించాను.

" కొన్ని సంవత్సరాల క్రితం ఈ హాలులోనే జరిగిన మన శాంతి సదస్సులోనే ప్రపంచ శాంతిని నెలకొల్పడానికి ఉన్న మార్గాలు మరియు విధానాల గురించి నేను ఉపన్యసించిన విషయాన్ని మీకు గుర్తుచేస్తున్నాను. ఐక్యరాజ్యసమితి ఏ విధముగా పని చేయవలసి ఉన్నదనే విషయం గురించి కూడ నేను మాట్లాడాను. దాని తరువాత ఈ ఉపన్యాసాన్ని ఐక్యరాజ్య సమితిలోనే చేసి ఉంటే మరింత భాగుండేదని మన ప్రియమైన, గౌరవనీయ మిత్రుడు లార్డ్ ఎరిక్ అవేబురి గారు వ్యాఖ్యానించడం జరిగింది. ఏది ఏమైన తమరు గొప్పదైన వ్యాఖ్యచేసి వారు తమ ఘనమైన సద్గుణాన్ని ప్రదర్శించుకున్నారు. అయినప్పటికి కేవలం ఒక ఉపన్యాసం లేదా ప్రసంగమును ఇవ్వడం లేదా వినడం మాత్రమే సరిపోదు. అంత మాత్రము చేత అది శాంతి స్థాపనకు దారి తీస్తుందని చెప్పలేమని నేను తెల్పుచున్నాను. వాస్తవానికి ఈ ప్రాధమిక లక్ష్యాన్ని నెరవేర్చడానికి కావలసిన ముఖ్యమైన అవసరం, అన్ని విషయాలలోను సంపూర్ణ న్యాయము మరియు సమంజసమైన విధానాలు. పవిత్ర ఖుర్‌ఆన్ ఆధ్యాయము 4 వచనము 136లో దీని గురించి మనకు మార్గ దర్శనం కొరకై ఒక బంగారు సూత్రము మరియు పాఠము ఇవ్వబడి ఉన్నది.

" న్యాయము ఒక్క అవసరాలను తీర్చడానికై నీవు నీ పట్లగాని లేదా నీ తల్లిదండ్రులు లేదా నీ సన్నిహిత బంధువులు లేదా మిత్రులకు వ్యతిరేకముగా సాక్ష్యాన్ని ఇవ్వవలసి వచ్చినా కూడ నీవు అదే చెయ్యాలి. "

ఒక సాధారణ మంచి కోసం వ్యక్తిగత ప్రయోజనాలను ప్రక్కన పెట్టటడం అనేది నిజమైన న్యాయము. ఒక సంఘటిత స్థాయిలో కనుక సూత్రము గురించి మనము ఆలోచించినట్లయితే ధనము మరియు పలుకుబడిపై ఆధారపడిన అసమంజసమైన ప్రేరక విధానాలను రూపు మాపల్సి యుందని అప్పుడు మనం గ్రహిస్తాము. అంతేగాకుండా ప్రతి దేశము యొక్క ప్రతి నిధులు మరియు రాయభారులు, సమంజసమైన మరియు సమానత్వ సూత్రాలకు మద్దతునివ్వాలనే ఆకాంక్షతో నిజాయితిగా ముందుకు రావలసి ఉన్నది. శాంతి నెలకొల్పాలంటే అన్ని రకాల వివక్షతలు మరియు పక్షపాత దోరణులను పారద్రోలడమే మన ముందు ఉన్న ఏకైక మార్గము. ఐక్యరాజ్యసమితి సాధారణ సమావేశం లేదా భద్రత మండలిని గనుక మనము చూసినచో తరుచుగా అక్కడి ప్రకటణలు లేదా ఉపన్యాసాలు గొప్ప ప్రశంసలను మరియు గుర్తింపును పొందుతుంటాయి. అటువంటి అంజలి ఘటణలు అర్థరహితమైనవి. ఎందుకంటే నిజమైన నిర్ణయాలు అంతకు ముందే ఎప్పుడో జరిగిపోయి ఉంటాయి. కాబట్టి, అగ్ర శక్తుల లాబీయింగ్ లేదా ఒత్తిడిల ఆధారముగా చేయబడే నిర్ణయాలను న్యాయం కోసం ఏదో ప్రజాస్వామికంగా నామమాత్రపు తీరుతో వ్యతిరేకించినప్పటికి అవి బూటకమైనవి, అర్థం లేనివి. మరియు బయటి ప్రపంచపు దృష్టిని మళ్ళించి వారిని ఆకట్టుకోవడానికి మాత్రమే పనికి వస్తాయి.

అగ్ర రాజ్య శక్తులు న్యాయముగా ప్రవర్తించక పోయినట్లయితే చిన్న దేశాల ఆందోళనలను దూరం చేయనట్లయితే గొప్ప మరియు తెలివైన విధానాలను పాటించనట్లయితే అప్పుడు పరిస్థితులు అదుపు తప్పి మన ఊహలకు మరియు గ్రాహక శక్తికి అందనంతగా అరాచకము మరియు విధ్వంసం పెట్రేగి పోతుంది. శాంతిని కోరుకునే ప్రపంచం యొక్క అధిక భాగం సైతం ఈ విధ్వంసానికి ఆహుతి అయిపోతుంది. కాబట్టి అన్నిఅగ్ర రాజ్యాల అధినేతలు ఈ కఠోర వాస్తవాన్ని అర్థం చేసుకోవడానికి ముందుకు రావాలని అంతేగాకుండా వారి లక్ష్యాలు మరియు ఉద్దేశాలను సాధించడానికి బలప్రయోగం చేస్తూ విరోధాన్ని పెంచే విధానాలను పాటించకుండా న్యాయాన్ని పెంపొందించి నుదీర్ఘపరిచే పద్ధతులను ప్రోత్సహించెందుకు కృషి చేయాలని నా ప్రగాఢ వాంచ మరియు ఆకాంక్ష.

2) అదే విధముగా సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 14 మార్చి, 2015 తేదిన 12వ శాంతి సమ్మేళనం బైతుల్ ఫుతుహ్ మస్జిద్‌లో " **ప్రపంచ శాంతికి సువర్ణమైన పద్ధతి** " అను అంశంపై ప్రసంగించినారు.

" ఎక్కడైనను ఇస్లాం పేరుతో విధ్వేషము, అన్యాయాన్ని సృష్టించినచో దానిని ముక్త కఠంగా ఖండించ వలసిన అవసరం ఉన్నది. అలాంటి దాడులు, అన్యాయముతో ఇస్లాం నిజమైన శాంతి పూరకమైన బోధనలతో ఎలాంటి సంబంధము లేదు. "

ఇంకను హుజూర్ తెలిపెను. " ప్రస్థుత పరిస్థితులలో విధాన నిర్ణేతలు ప్రభుత్వాల తరుపున ఉగ్రవాదాన్ని నిర్మూలన కోరకై ప్రయత్నిస్తున్నారని నేను నమ్మడం లేదని మీకు నేను ఇంతకు ముందే తెలిపి యున్నాను.

నా దృష్టిలో పెద్ద శక్తులు ప్రాంతీయ ప్రభుత్వాలకు సహాయపడుతూ, ఆశ్రయాన్ని కల్పిస్తూ ఒకరికొకరు నమ్మకంతో పరస్పర సహకారంతో పరిష్కార మార్గాన్ని అవలంభించినచో కఠినత్వము, విధ్వేష పూరితమైన ఆలోచనలను వ్యాపింపజేయకుండా నిర్మూలించవచ్చును.

ప్రభుత్వాల ప్రాంతీయ తిరుగుబాటు దారులకు మిలటరి,

ఆర్మీ శిక్షణ, ఆయుధాలను ఇవ్వడం వంటి ఫాలసీల వలన ఆ దేశంలో మరిన్ని అల్లర్లకు, అశాంతికి దారితీయును. అయినప్పటికి అలాంటి అనవసరపు ప్రయత్నాల వలన భయంకరమైన ఫలితాలను మా కళ్ళతో చూసి ఉన్నాము.

కొంత కాలం క్రితం కొన్ని పెద్ద శక్తులు సిరియా ప్రభుత్వ వ్యతిరేకులకు మిలటరి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆ తరువాత వారు మిలటరి శిక్షణ, నూతన అయుధాలను పొందిన తరువాత ఉగ్రవాద శాఖలలో కలిసారని సమాచారం. అయినప్పటికి నేటికి వేల సంఖ్యలో సిరియా ప్రభుత్వం, ప్రభుత్వ వ్యతిరేకులకు టర్కి, కతర్, సౌది అరబ్‌లో మిలటరి శిక్షణను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఇలా చేయడం వలన ఇది ఇంకను విస్తృతముగా వ్యాపించునని నేను నమ్ముతున్నాను. పెద్ద శక్తులు పరస్పర సహకారముతో ఉగ్రవాదాన్ని నిర్మూలించుటకై, ప్రాంతీయ ప్రభుత్వాలకు సహకారాన్ని, వారు తమ దేశ ప్రజలతో న్యాయముతో, ధర్మముతో, ప్రజల హక్కులను హరించకుండా ఉందురని షరతులతో వారికి తమ సహకారాన్ని అందించాలి.

సారంశమేమనగా, అసమానతలను నిర్మూలించుట కొరకే ఇప్పటి వరకు ఏ నిర్ణయమును తీసుకున్నను, సత్ఫలితాలను ఇవ్వలేదనే విషయం లిబియ విషయాన్ని తీసుకుంటే తెలుస్తుంది.

గత కొన్ని సంవత్సరాల క్రితం కొన్ని శక్తులు జనరల్ ఖజ్జాఫి ప్రభుత్వాన్ని నాశనం చేయుట కొరకు ప్రాంతీయ తిరుగుబాటు దారులకు సహకరించినప్పటికిసెలాంటి లాభం, మార్పు కలుగలేదు. ఫలితముగా దేశం మొత్తం నాశనమై ఉగ్రవాదుల కొరకు బ్రిడెన్ గ్రౌండ్ స్థలంగా మారింది. "

**అహ్మదియ్యా ముస్లిం శాంతి బహుమతి పురస్కారం :**

సయ్యిద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ప్రపంచ శాంతి కొరకు చేస్తున్న కృషిలో భాగంగా ఒక్కడుగు ముందుకు వేస్తూ 2009 వ సంవత్సరము నుండి శాంతి సదస్సు లండన్ సందర్భంలో ప్రపంచ శాంతి స్థాపన కొరకై కృషి చేసే వ్యక్తులకు, శాఖలకు చెందిన వారిని ఎన్నుకొని "**అహ్మదియ్యా ముస్లిం శాంతి పురస్కారము**"ను ఇవ్వడాన్ని ప్రారంభించడం జరిగింది. గౌరవ పురస్కారముతో పాటు 10 వేల పౌండ్లను నగదు రూపకంలో బహుమానంగా ఇవ్వడం జరుగుతుంది.

ఈ పరంపర సయ్యిద్నా హుజూర్ అన్వర్ తరుపున మొదటి "అహ్మదియ్యా శాంతి పురస్కారము" ను మానవ హక్కుల స్థాపన కొరకై చేస్తున్న కృషికి గుర్తుగా గౌ॥ **లార్డ్ ఎరిక్ ఎవే బురి గారికి** 2009లో పురస్కారమును ఇవ్వడం జరిగినది.

హుజూర్ అన్వర్ అయ్యద హుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ భారతదేశంలోని మహారాష్ట్రకు చెందిన అనాథల తల్లిగా గుర్తింపు పొందిన గౌ॥ సిందుతాయి నక్‌కల్ గారికి 2015వ సంవత్సరములో జరిగిన శాంతి సదస్సు సందర్భములో అనాథ పిల్లలు, అభాగ్యులకు, నిరుపేదలకు వారు చేస్తున్న సేవలను గౌరవిస్తూ శాంతి పురస్కారాన్ని అందించడం జరిగింది.

**ప్రపంచ నాయకులకు లేఖలు:-**

ఇదే విధముగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ప్రపంచములో శాంతి స్థాపన కొరకు ప్రశంసనీయ, ఉన్నతమైన రీతితో కూడ ప్రయత్నంలో భాగంగా ప్రపంచములోని మత పెద్దలకు, రాజకీయ పాలకులకు లేఖలు వ్రాసినారు. అందులో తమరు ప్రపంచములో మానవుడు ఎదుర్కొంటున్న పరిస్థితులు , మానవత్వాన్ని మంట గలుపుతున్న ప్రమాదాలను గురించి ప్రధానముగా తెల్పినారు. ఇంకను ఇస్లాం బోధనల ద్వారా మానవత్వములను, ఈ ప్రపంచాన్ని రక్షించుటకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను ఏ విధముగా నిర్వర్తించాలని ప్రధానముగా తెల్పినారు. ఆ లేఖలలో కొన్నింటిని నమూనగా మీ ముందు ఉంచుతున్నాను.

**1) ఇస్రాయిల్ ప్రధాన మంత్రి పేరున ఉత్తరములో వారిట్లు వ్రాసిరి: -**

" ప్రపంచమును యుద్ధ కుంపటిలోకి నెట్టేబదులు ప్రపంచ వినాశనం నుండి మానవత్వమును రక్షించుటకు శక్తి మేర ప్రయత్నించగలరని తమరి తో నేను మనవి చేయుచున్నాను. పరస్పర కలహాలను , శక్తి నుపయోగించి పరిరక్షించుకొనే బదులు కలసి సంభాషించుకొని చర్చల మార్గమును అవలంభించ గలరు. తద్వారా మనము భావి తరాలకు అంగవైకల్యము కానుకగా ఇచ్చే బదులు వారికి ఉజ్వల భవిష్యత్తును ఇవ్వగలము"

**2) ఇస్లామీయ ఘనతంత్ర ఈరాన్ అధ్యక్షునుకి వారిట్లు వ్రాసిరి:-**

" నేడు నలువైపుల అశాంతి, అభద్రత రాజ్య మేలుచున్నది. అనగా ప్రపంచములోని కొన్ని ప్రాంతములలో పరిమిత స్థాయిలో యుద్ధములు మొదలు కాగా మరి కొన్ని ప్రాంతాలలో ప్రపంచ శక్తులు శాంతి స్థాపన మాటున జోక్యమునకు పాల్పడుచున్నవి. నేడు ప్రపంచములోని ప్రతి దేశము ఇతర దేశముతో శత్రుత్వమునకు పాల్పడుచున్నది. లేదా మరో దేశంతో కలసి పాల్పడుచున్నది. కాని ప్రాథమిక న్యాయ సూత్రములను పాటించుటకు ఎలాంటి శ్రద్ధ వహించడం లేదు. ప్రపంచ పరిస్థితులను గమణించినచో మరో ప్రపంచ యుద్ధమునకు పునాది వేయబడెనని విచారముతో చెప్పవలసి వచ్చుచున్నది. "

**3) అమెరిక అధ్యక్షులైన ఓబామా కిట్లు వ్రాసిరి:-**

" రెండవ ప్రపంచ యుద్ధమునకు ప్రాధమిక కారణములలో ఒకటి లీగ్ ఆఫ్ నేషన్స్ విఫలము, 1932వ సంవత్సరములో తలెత్తిన ఆర్థిక సంక్షోభము ప్రధానమని మనకందరికి విధితమే. నేటి ఆర్థిక సమస్యలు 1932వ సంవత్సరంలోని సంక్షోభమును పోల్చి యున్నవని ప్రపంచ స్థాయి ఆర్థిక నిపుణులు బాహటంగా వ్యాఖ్యానించుచున్నారు. రాజకీయ, ఆర్థిక సమస్యలు అనేక చిన్న దేశములను మరొకసారి యుద్ధమునకు ఉసిగొల్పెను. కొన్ని దేశములు అంతర్గత అశాంతి, అస్థిరతను ఎదుర్కొంటున్నవి. ఈ విషయములన్నిటి తుది ఫలితము ఒక ప్రపంచ యుద్ధమునకు దారి తీయవచ్చును.

చిన్న దేశముల వివాధములను రాజకీయ కోణం, ప్రాతినిధ్యంతో పరిష్కరించని యెడల ప్రపంచములో క్రొత్త పక్షములు, వర్గములు ఏర్పడవచ్చును. ఈ విషయమును

నిస్సందేహముగా మూడవ ప్రపంచ యుద్ధమునకు సూచిక అగును. ఇటువంటి పరిస్థితులలో ప్రపంచ ప్రగతిపై దృష్టి సారించే బదులు ప్రపంచమును ఈ మహా వినాశనం నుండి రక్షించుటకు ఎక్కువ ప్రయత్నించవలసిన అవసరం ఉన్నది. సమస్త మానవులను పుట్టించిన దేవున్ని గుర్తించవలసిన తక్షణ అవసరం ఉన్నది. మానవ మనుగడకు ఇదే నమ్మకమైన దారి. లేనిచో ప్రపంచము క్రమేణా వినాశం వైపు పయణించుచున్నది. ”

**4) ఇంగ్లాండ్ ప్రధాన మంత్రి కిట్లు వ్రాసిరి: -**

“ మనము అన్ని విధాల సర్వ శక్తులను వినియోగించుచూ ప్రయత్నించి ప్రపంచము నుండి ద్వేషమును రూపు మాప వలెనని నా మనవి. ఇందులో సఫలమైనచో మన ఈ సఫలము భావితరాల ఉజ్వల భవిష్యత్తునకు ఆధారమగును. విఫలమైనచో మన భావితారలు మన కర్మల ఫలితముగా అణు యుద్ధము వలన ప్రతి చోట వినాశనకర ఫలితములను ఎదుర్కొనును. అణుయుద్ధ ఫలితముగా వ్యాపించు వరస వినాశనాన్ని కానుకగా మన రాబోవు తరాలకు మనము ఇచ్చిన వారమైతాము. ప్రపంచమును ప్రపంచ వినాశనంలో నెట్టి వేసిన తమ పెద్దలను ఆ తరాలు ఎన్నటికి క్షమించవు.

అభివృద్ధి చెందిన దేశముతో పాటు అభివృద్ధి చెందుతున్న దేశములను కూడ ప్రభావితం చేయగల ప్రపంచ సత్తా కల్గిన దేశం ఇంగ్లాండ్ అని నేను మరోసారి మీకు సూచించదలచితిని. మీరు తలచినచో న్యాయ, నిజాయితి సూత్రాలను పాటించుచూ ప్రపంచానికి మార్గదర్శనము చేయగలరు. కనుక ప్రపంచములో శాంతి స్థాపించుటకు ఇంగ్లాండ్ మరియు ఇతర దేశములు కీలక పాత్ర పోషించవలెను. ఈ సందేశమును అర్థము చేసుకొనుటకు అల్లాహ్ తాలా తమరితో పాటు ఇతర నాయకులను అనుగ్రహించుగాకా! ”

**కర పత్రముల పంపిణి:-**

సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రపంచ శాంతి స్థాపన ప్రయత్నములో భాగంగా ప్రపంచములోని అన్ని వర్గాల (జాతుల) ను లక్ష్యము చేసినారు. ప్రతి ముఖ్యమైన, సాధారణమైన వారికి ఈ శాంతి కార్యాన్ని దేశ సాధారణ ప్రజలను ఉద్దేశించడానికి శాంతి యుత నిజమైన ఇస్లాం బోధనల వెలుగులో శాంతి శీర్షికతో కూడిన కరపత్రములను పంచిపెట్టమని జమాఅత్ సభ్యులందరిని ఆదేశించడం జరిగినది. తమరి మార్గ దర్శనము వెలుగులో జమాఅత్ అహ్మదియ్య సభ్యులు లక్షల సంఖ్యలో ప్రపంచములోని అణువణువున కోట్ల సంఖ్యలో శాంతి వ్యాసములతో కూడిన కరపత్రములను ముద్రించి విస్తరింప జేయుచున్నారు. శాంతి పూర్వకమైన ఈ కార్యములలో ప్రజలను కూడ మమేకం చేయుచున్నారు.

ఈ సంవత్సరం వార్షిక సమాచారం ప్రకారం 2017వ సంవత్సరములో ప్రపంచ వ్యాప్తముగా 70 లక్షలకు పైగా, ఒక్క భారతదేశములోనే 6 లక్షలకు పై చీలుకు కరపత్రములను పంచడం జరిగింది. ఈ విధముగా కేవలం ఒక్క సంవత్సరములోనే లక్షల సంఖ్యలో జనుల వద్దకు కరపత్రముల ద్వార శాంతి సందేశమును చేరవేయడం జరిగింది. ప్రతి సంవత్సరము ఈ సంఖ్య పెరుగుచూ పోతున్నది. (అల్ హందులిల్లాహ్).

సయ్యద్నా హుజూర్ అన్వర్ గారు నవంబర్ 23, 2015వ తేదిన హిల్టన్ హోటల్ ఒడాయిబా, టోక్యాలో , జపాన్‌లో గౌరవ అతిథులనుద్దేశించి ప్రసంగించిరి.

“తమ పలుకుబడిని ఉపయోగించుచూ ప్రపంచములో శాంతి స్థాపనకు కృషి చేయాలని నేను మనవి చేయుచున్నాను. ప్రపంచములో ఎక్కడైన అశాంతి, ఆందోళన ఏర్పడినచో న్యాయము కొరకు , శాంతి స్థాపన కొరకు ప్రయత్నించుట మనందరి కర్తవ్యము. తద్వార నేటికి 70 సంవత్సరముల క్రితం జరిగిన భయంకర యుద్ధము నుండి మనము సురక్షితముగా ఉండగలము. దాని వినాశన కర ప్రభావములు కొన్ని దశాబ్దాల వరకు వ్యాపించబడడమే గాకా నేటికి అనుభవించుచున్నాము. పరిమిత పరిధిలో ఒక ప్రపంచ యుద్ధము మొదలైనది. కనుక మనము మన బాధ్యతలను తగిన సమయంలో నిర్వర్తించవలెను లేనిచో దీని ప్రభావములు వ్యాపించి ప్రపంచమంతటిని ఆవహించుకొనును. ఫలితముగా మన భావితరాలను నాశనం చేసే రక్తసిక్త , వినాశనకర ఆయుధములు మరొసారి ఉపయోగించబడును.

కనుక మనమందరము కలసి మన బాధ్యతలను నిర్వర్తించుటకు ముందడుగు వేద్దాము. వ్యతిరేక వర్గములను ఏర్పాటు చేసుకునే బదులు మనమందరం ఏకమై పరస్పరం సహకరించుకోవలెను. మనకు మరో దారి లేదు ఎందుకనగా మూడవ ప్రపంచ యుద్ధం అధికారముగా ప్రారంభమైనచో ఫలితముగా సంభవించే వినాశనం, విధ్వంస పరంపర ఊహకందుట కష్టమే. ఇటువంటి పరిస్థితులలో గత యుద్ధములను దీనితో పోల్చినచో అవి ఎంతో చిన్నవిగా కనిపించును. ఆలస్యము కాకముందే ప్రపంచము ఈ క్లిష్టమైన పరిస్థితిని అర్థం చేసుకోవాలని మానవుడు అల్లాహ్ తాలా ఆస్థానంలో మోకరిల్లి అతని హక్కులను చెల్లించుచూ ప్రజల హక్కులు కూడ చెల్లించవలెనని నా ప్రార్థన.

మతము పేరున అశాంతి వాతవరణమును వ్యాపింపజేయుచున్న వారికి, ఆర్థిక లాభములు పొందుటకు భౌగోళిక, రాజకీయ యుద్ధములు చేయుచున్న వారికి కూడ అల్లాహ్ తాలా సద్బుద్ధి ప్రసాదించు గాకా!. వారి ఉద్దేశములు ఎంత వరకు అవివేక, వినాశనకరమైనవో వారికి అర్థమవు గాకా!. ప్రపంచములోని ప్రతి ప్రాంతములో అల్లాహ్ తాలా శాశ్వత శాంతిని ఏర్పాటు చేయుగాకా! (ఆమీన్).

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI